



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 179 - మంగళవారం - 24 ఫిబ్రవరి 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 13 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్







క్రికెట్ మ్యాచ్ చూస్తానంటే.. జగన్‌కూ...

## టికెట్ తీసుకుంటా: లోకేశ్

**వైకాపా హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్**
**రూ.1000 కోట్లు లబ్ధి పొందాయి**
**"హెరిటేజ్ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి లబ్ధి పొందలేదు**
**కిలో నెయ్యి రూ.360కి ఎక్కడ దొరికినా అది కల్తీయే..**
**మార్కెట్‌లో రూ.1000పైన ఉంటే.. రూ.360కి ఇచ్చేది కల్తీ కాక మరేంటి?**

**అమరావతి:** వైకాపా హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్ రూ.1000 కోట్లు లబ్ధి పొందాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్‌గా మాట్లాడారు. "హెరిటేజ్ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి లబ్ధి పొందలేదు. కిలో నెయ్యి రూ.360కి ఎక్కడ దొరికినా అది కల్తీయే. మార్కెట్‌లో రూ.1000పైన ఉంటే.. రూ.360కి ఇచ్చేది కల్తీ కాక మరేంటి? ఇందాపూర్ డెయిరీ.. హెరిటేజ్‌కు కో కంపెనీ అనడం విడ్డూరంగా ఉంది. కో కంపెనీ అనేది ఉండదనే విషయం బొత్సకు తెలియదా? ఆధారాలు లేకున్నా.. హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు చేశారు. మ్యాచ్ చూడడానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ అంటున్నారు. టీ20 ప్రపంచకప్‌లో ఇండియా ఫైనల్‌కు చేరితే తప్పనిసరిగా వెళ్తా. మ్యాచ్ చూసేందుకు వస్తానంటే పులివెందుల ఎమ్మెల్యేకూ టికెట్ తీసుకుంటా" అని


..2వ పేజీలో

రాజమహేంద్రవరం ఘటన.. మృతుల కుటుంబాలకు..

# రూ.10 లక్షలు..

**ఈ ఘటన చాలా బాధాకరం**
**లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారు..**
**ఎనిమిది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు..**
**వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది..**
**వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు..**
**అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది**
**సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశాం**
**భావితరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి...**
**సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం**
**ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది**
**వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు**
**సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం**
**ఆటోకార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశాం**
**బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం**
**భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాం..**
**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

..2వ పేజీలో



**అమరావతి:** రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలా చెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని.. ఎనిమిది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు.

**భావితరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి...** సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమ బడ్జెట్ కేటాయింపులపై ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా కూడా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. " సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం. ఆటోకార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశాం. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నాం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం కేటాయింపులు ఎక్కువ చేశాం. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తాం. స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకు మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నాం. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించాం" అని అన్నారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు వివరించారు. "10లక్షల బంగారు కుటుంబాలని లక్షమంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేద వర్గాలను కూడా



తిరుమల శ్రీవారి దర్శనంపై ప్రభుత్వం

## కీలక నిర్ణయం..!!

- ఇకపై కఠిన నిబంధనలు.. కీలక ఆదేశాలు వచ్చేశాయ్
- నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని టీటీడీకి ఆదేశాలు జారీ
- ఎవరైనా అన్యమతస్తులు శ్రీవారిని దర్శించుకోవాలంటే తప్పనిసరిగా డిక్లరేషన్
- స్వచ్ఛందంగా కొంతమంది డిక్లరేషన్ ఇచ్చేందుకు ముందుకొస్తున్నాయి
- కొంతమంది డిక్లరేషన్ ఇవ్వకుండానే దర్శించుకుంటున్నారు
- ఈ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది

**తిరుమలలో కఠిన నిబంధనలు అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మేరకు స్వర్ణ దేవాలయం తరహాలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం చట్టాన్ని పరిశీలించాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. అలాగే దర్శనాల విషయంలో డిక్లరేషన్‌పై కీలక నిర్ణయం తీసుకున్నారు.**

..2వ పేజీలో

తిరుమల శ్రీవారి పవిత్రతను కాపాడేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దర్శనానికి సంబంధించిన నిబంధనలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డిక్లరేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని టీటీడీకి ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ఎవరైనా అన్యమతస్తులు శ్రీవారిని దర్శించుకోవాలంటే తప్పనిసరిగా డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని పేర్కొంది. ఇప్పటివరకు ఈ నిబంధన ఉన్నా అంతగా అమలు కావడం లేదు. స్వచ్ఛందంగా కొంతమంది డిక్లరేషన్ ఇచ్చేందుకు ముందుకొస్తున్నాయి. కొంతమంది డిక్లరేషన్ ఇవ్వకుండానే దర్శించుకుంటున్నారు. ఇక నుంచి ఈ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తిరుమల ఆలయం పవిత్రతను రక్షించేందుకు ఈ మేరకు సోమవారం ఏపీ ప్రభుత్వం

బాధితులకు మెరుగైన వైద్యం...

# అందించాలి

- ప్రస్తుతం బాధితులకు అందుతున్న సాయాన్ని సీఎంకు వారు వివరించారు
- రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేశారు
- పాలు వినియోగించిన కుటుంబాల్లోని 73 మంది నుంచి రక్తనమూనాలను సేకరించాం
- ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు
- క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశాం
- పాల నమూనాలపై ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లాలి
- సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి:** రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికుల అస్వస్థత, మరణాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్యశాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో వర్చువల్‌గా ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న సాయాన్ని సీఎంకు వారు వివరించారు. మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు ఆదేశించారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేశారని అధికారులు వివరించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 73 మంది నుంచి రక్తనమూనాలను సేకరించామని.. మిగిలిన వారివి కూడా సేకరిస్తున్నామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని సీఎంకు అధికారులు వివరించారు. పాల నమూనాలపై ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లాలన్నారు.



లడ్డూ కల్తీపై వాస్తవాలను

## అసెంబ్లీలో పెడతాం..!!

- దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతా..
- అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరని వైకాపా ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎద్దేవా
- సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత..
- దేవుడిని కూడా వైకాపా నేతలు రోడ్డు మీదకు తీసుకురావవడం బాధాకరం
- దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయం : మంత్రి లోకేశ్


**అమరావతి:** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీలో మంగళవారం ప్రవేశపెడతామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. దేవదేవుడికి జరిగిన మహాపచారం అసెంబ్లీ వేదికగానే బయటపెడతామన్నారు. అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరని వైకాపా ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. సభకు రావటం సభ్యులుగా వారి బాధ్యత అని గుర్తుచేశారు. దేవుడిని కూడా వైకాపా నేతలు రోడ్డు మీదకు తీసుకురావవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి ఫొటోలతో చట్టసభల్లో ర్యాలీలు ఆక్షేపణీయమన్నారు.

**మండలి ఛైర్మన్‌ను కలిసిన కూటమి ఎమ్మెల్సీలు...** శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజును కూటమి ఎమ్మెల్సీలు ఆయన ఛాంబర్‌లో కలిశారు. చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలతో సభకు వచ్చిన ఎమ్మెల్సీలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విలువైన సమయం వృథా చేయకుండా చూడాలని.. సభ సజావుగా నడిపించాలని కోరారు.



కల్తీ నెయ్యి వ్యవహారం.. సుబ్రహ్మణ్యస్వామి

## పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం



దిల్లీ: మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక

..2వ పేజీలో

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# తిరుమల శ్రీవారి దర్శనంపై ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

**(మొదటిపేజి తరువాయి)** స్వర్ణ దేవాలయం తరహాలో చట్టం... ప్రస్తుతం ఏపీ అసెంబ్లీలో సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తిరుమల లడ్డూ కల్తీ అంశం అసెంబ్లీని కుదిపేస్తుంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య సభలో వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో పలువురు మంత్రులు సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తిరుమలలో ఎలాంటి అపచారాలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా స్వర్ణ దేవాలయం చట్టాన్ని అధ్యయనం చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణ దేవాలయం తరహాలోనే తిరుమలలోనూ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ చట్టం అమలు



చేయడం వల్ల తప్పు చేసి నవారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశముంటుంది.

**తిరుమలలోనూ కొత్త చట్టం...** స్వర్ణ దేవాలయం చట్టంపై అ ధ్యయనం చేసిన తర్వాత అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టనుంది. అనంతరం బిల్లును ఆమోదించాక కొత్త చట్టం అమల్లోకి రానుంది. ఇటీవల తిరుమల చుట్టూ అనేక వివా దాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కొత్త చట్టంలో కఠిన నిబంధనలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. గత ఏడాది కాలంగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి అంశం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తుంది. ఇప్పటికే సిట్ విచారణ చేపట్టి కల్తీ జరిగినట్లు నిర్ధారించింది. వైసీపీ మాత్రం ఎలాంటి కల్తీ జరగలేదని వాదిస్తోంది. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశం చుట్టూ రాజకీయ వేడి నెలకొంది.

### రాజమహేంద్రవరం ఘటన.. మృతుల కుటుంబాలకు

## రూ.10 లక్షలు..

**(మొదటిపేజి తరువాయి)**

ఆదుకునేలా పీ4 ప్రణాళికలు రూపొందించాం. పూట గడవని పేదవారిని పైకి తీసుకురావడంపై అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశించారు. ఈ లక్ష్యాలు సాధించాలంటే పేదరికం ఉండకూడదు. కొన్ని బీసీ వర్గాల నుంచి ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణ తీసుకొచ్చి దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానిది. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించింది" అని చంద్రబాబు తెలిపారు.

### క్రికెట్ మ్యాచ్ చూస్తానంటే.. జగన్‌కూ

## టికెట్ తీసుకుంటా: లోకేశ్

**(మొదటిపేజి తరువాయి)** నారా లోకేశ్ అన్నారు. బడ్జెట్‌లో చర్చ కావాలని మండలిలో వైకాపా సభ్యులు అనడం హాస్యాస్పదంగా ఉందని, చర్చ కోరుకున్న వాళ్లు 4 రోజులు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు.

### కల్తీ నెయ్యి వ్యవహారం.. సుబ్రహ్మణ్యస్వామి

## పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం

**(మొదటిపేజి తరువాయి)** కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్/కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. నేడు సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది.

## గతంలో 2,500 మందితో భద్రత..

**ఇప్పుడు కేవలం 500 మందే: అనిత**

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అసెంబ్లీ భద్రత విషయంలో టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నామని హోం మంత్రి అనిత అన్నారు.




సోమవారం విలేకరులతో ఆమె ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. గతంలో అసెంబ్లీ సమావేశాలు జరిగితే భారీగా భద్రత కల్పించేవారని, వివిధ జిల్లాల నుంచి 2,500 మంది ఫోర్స్‌ను రప్పించేవారని తెలిపారు. కానీ, కూటమి ప్రభుత్వ హయాంలో టెక్నాలజీని ఉపయోగించి మ్యాన్‌పవర్‌ను తగ్గించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు 500 మందిని మాత్రమే భద్రత కోసం వినియోగిస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## బంగారం, వెండి దిగుమతులపై ఆందోళన లేదు

**: నిర్మలా సీతారామన్**

**ముంబయి:** దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



(RBI) ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో సోమవారం ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌లను అక్కడి సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్ సహా అన్ని దేశాలపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మార్పుల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రభావం ఉండబోతోందని మీడియా ప్రశ్నించగా.. వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సమీక్షిస్తోందని నిర్మలా సీతారామన్ అన్నారు. దీనిపై అప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటు నిర్ణయం అవుతుందన్నారు.

**ఐడీఎఫ్‌సీ ఫస్ట్‌లో మోసంపై ఆర్‌బీఐ...** హరియాణాలోని చండీగఢ్ ఐడీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో జరిగిన రూ.590 కోట్ల మోసం ఘటనపై ఆర్‌బీఐ స్పందించింది. ఈ అంశాన్ని తాము పరిశీలిస్తున్నామని, ఇందులో వ్యవస్థీకృత మోసం ఏమీ గుర్తించలేదని గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. హరియాణా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖాతాల్లో తమ ఉద్యోగులు, ఇతరులు చేసిన రూ.590 కోట్ల మోసాన్ని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆదివారం బయటపెట్టిన సంగతి తెలిసిందే.

## విద్యుత్ వినియోగదారులకు సూపర్ న్యూస్..

**వాట్సప్ సేవలు అందుబాటులోకి.. ఒక్క మెస్సేజ్‌తో అన్నీ సేవలు**

విద్యుత్ వినియోగదారులకు ఊరట. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేదా సమస్య ఎదురైనప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియదు. ఫోన్ నెంబర్లు కూడా అందుబాటులో ఉండవు. ఒకవేళ ఫోన్ నెంబర్లు ఉండి ఫిర్యాదు చేసినా లిఫ్ట్ చేయకపోవడం లేదా బిజీ రావడం జరుగుతుంది. ఒకవేళ ఆన్సర్ చేసినా సరిగ్గా సమాధానం ఇవ్వరు. ఈ సమస్యను పరిష్కరించేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకుంది. వాట్సప్ ద్వారా విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చాట్ బాట్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్ బాట్ ద్వారా వినియోగదారులు విద్యుత్ పంపిణీ, సరఫరా, బిల్లులకు సంబంధించి అన్ని సేవలు పొందవచ్చు. తాజాగా ఈ సేవలను టీజీఎస్‌పీడీసీఎల్ ప్రారంభించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**వాట్సప్ నెంబర్ ఇదే..** విద్యుత్ సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ వాట్సప్ సేవలను తాజాగా ప్రారంభించింది. ఈ నెంబర్‌కు జస్ట్ హాయ్ అని మెస్సేస్ చేస్తే చాలు.. ఫిర్యాదు చేయడంతో పాటు దానిని ట్రాక్ చేయడం, బిల్లుకు సంబంధించిన సమాచారం, విద్యుత్ సరఫరా స్థితి గురించి విచారణ లాంటి అన్నీ సేవలు పొందవచ్చు. ఈ మేరకు 8712441912 నంబర్‌ను అధికారులు తీసుకొచ్చారు. ఈ సేవలపై ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ప్రకటన చేశారు. డిజిటల్ గవర్నెన్స్, వినియోగదారుల సౌలభ్యం కోసం ఇది ప్రధాన ముందడుగుగా అభివర్ణించారు. ఈ సాంకేతికత విద్యుత్ సేవలను మరింత సమర్థవంతంగా అందుబాటులోకి తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో ఈ ఛాట్ బాట్ తీసుకొచ్చారు.

# ఏపీలో పింఛన్ తీసుకునేవారికి గుడ్‌న్యూస్..

**ఏపీలో ప్రతీ నెలా పింఛన్ అందుకుంటున్నవారికి శుభవార్త. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి నెల పించన్ ఈ నెలలోనే అందించనుంది. ఈ మేరకు వార్డు, గ్రామ సచివాలయ అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.**

ఏపీలోని పించన్‌దారులకు భారీ గుడ్‌న్యూస్ అందింది. ఈ సారి పించన్ సొమ్ము ఒకరోజు ముందుగానే చేతికి అందనుంది. ఈ మేరకు ఒకరోజు ముందుగానే పింఛన్ సొమ్ము లబ్దిదారులకు అందించాలని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఒకరోజు ముందుగానే చేతికి అందనుండటంతో పింఛన్‌దారులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మార్చి నెల పింఛన్ ఒకరోజు ముందుగానే అందించాలని స్వర్ణ వార్డు, గ్రామ సచివాలయ సిబ్బందికి తాజాగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ సారి మార్చి 1వ తేదీన ఆదివారం వస్తోంది. ఆ రోజు ప్రభుత్వ ఆఫీసులకు సాధారణ సెలవు రోజు కావడంతో ఫిబ్రవరి 28వ తేదీనే పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ రోజున ఇంటి వద్దకే వెళ్లి నేరుగా లబ్దిదారులకు పింఛన్ పంపిణీ చేయనున్నారు.

**ఉదయం నుంచే పింఛన్ పంపిణీ...** ఫిబ్రవరి 28వ తేదీన ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది లబ్దిదారులు పింఛన్ అందించనున్నారు. సాయంత్రం వరకు అందించనున్నారు.



ఒకవేళ ఫిబ్రవరి 28వ తేదీన తీసుకోనివారికి మార్చి 2వ తేదీన అందించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన కూడా ఆదివారం రావడంతో జనవరి 31న లబ్దిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. ఈ సారి కూడా మార్చి 1న సండే రావడంతో ఫిబ్రవరి నెలలోనే పింఛన్ పంపిణీకి సిద్ధమయ్యారు. ప్రతీ నెలా ఒకటో తేదీన ప్రభుత్వం పింఛన్ సొమ్ము అందిస్తోంది. ఆ రోజు ఆదివారం వస్తే ముందు రోజే ఇస్తూ వస్తోంది. దీని వల్ల లబ్దిదారులు పింఛన్ ఎప్పుడు వస్తుందా.. లేదా అని ఎదురుచూడాల్సిన అవసరం ఉండదు.


**ఇంటి వద్దనే పంపిణీ..** ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం ద్వారా వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ప్రతీ నెలా పింఛన్ అందిస్తోంది. వృద్దులు, వితంతువులకు రూ.4 వేలు ఇస్తోండగా.. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తోంది. ఇక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.10 వేల పింఛన్ అందిస్తోంది. సచివాలయం సిబ్బంది నేరుగా లబ్దిదారుల ఇంటికే వెళ్లి బయోమెట్రిక్ వివరాల ఆధారంగా సొమ్ము అందిస్తున్నారు. అయితే పించన్ పంపిణీ చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రతీ నెలా ఒక జిల్లాలో పర్యటిస్తున్నారు. లబ్దిదారులకు నేరుగా తన చేదుల మీదుగా పింఛన్ అందించి వారితో మాట్లాడుతున్నారు. వారి బాగోగులు, ఆర్థిక పరిస్థితులు తెలుసుకుంటున్నారు. ఈసారి చంద్రబాబు పర్యటన ఎక్కడ ఉంటుందనేది ఇంకా షెడ్యూల్ ఖరారు కాలేదు. త్వరలోనే ఈ షెడ్యూల్ ఖరారు అయ్యే అవకాశముందని తెలుస్తోంది.

### ఆ భూములపై ఏపీ సర్కార్...

# కీలక నిర్ణయం..!

**ఇక తలనొప్పులు తొలగినట్లే..**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 22ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. నిషేధిత జాబితాలోని భూములను స్వయంచాలక గుర్తింపు విధానం ద్వారా తొలగించి, భూ యజమానులకు ఊరట కల్పించనుంది. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన సమస్యలన్నింటికీ ఈ విధానం ద్వారా పరిష్కారం లభించనుంది.**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 22ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృతనిశ్చయంతో ఉంది. రెవెన్యూ శాఖకు అందే ఫిర్యాదుల్లో అత్యంత క్లిష్టమైన సమస్యల్లో ఇది ఒకటి. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రతి నెలా రెండో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ జరుగుతున్నట్లే, 22ఏ భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. నెల రోజుల పాటు మాసోత్సవాలు నిర్వహించి, ఈనాం భూములతో పాటు వివిధ రకాల 22ఏ భూముల సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమ లక్ష్యం. సమస్య శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ యంత్రాంగం మొత్తాన్ని మోహరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సీసీఎల్ఏ స్థాయిలోనే ఆటో ఐడెంటిఫికేషన్ ద్వారా గుర్తించి, కలెక్టర్లకు పంపి చర్యలు తీసుకునేలా కేంద్రీకృత విధానం అమలు చేయనుంది. దీనికి సంబంధించిన విధివిధానాలు త్వరలో విడుదల కానున్నాయి. నేడు జరిగే మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. 22ఏ జాబితాలో మాజీ సైనికులు, ప్రస్తుతం పనిచేస్తున్నవారు, స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చిన భూములు, రాజకీయ బాధితులు, 1954 కంటే ముందు జరిగిన అసైన్‌మెంట్ భూములు, షరతు గల పట్టాలు, చుక్కల భూములు, సర్వీస్ ఈనాములు, కొందరు రైతుల ప్రైవేటు పట్టాభూములు, అలాగే కొంత విస్తీర్ణమే 22ఏ కింద ఉన్నా మొత్తం సర్వే నంబర్‌ను పెట్టేసినటువంటి సమస్యలు ఉన్నాయి. ఇప్పటికే జనవరి 1న జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఐదు రకాల భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించేందుకు ఆదేశాలు ఇచ్చారు. అవి: స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితులకు ఇచ్చినవి. మాజీ సైనికోద్యోగులు, ప్రస్తుత సైనికోద్యోగులకు ఇచ్చినవి. 1954 జూన్ 18కి ముందు ఎసైన్ చేసినవి. ప్రైవేటు పట్టాదారులకు చెందినవి. ఒకే సర్వే నంబర్‌లో ప్రభుత్వ, దేవాదాయ, ప్రైవేటు వ్యక్తుల భూమి ఉంటే ప్రైవేటు వ్యక్తుల భూమికి విముక్తి కల్పించడం. జిల్లా కలెక్టర్ల నుంచి తాజా 22ఏ జాబితాలు అందిన తర్వాత అందుకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతువారీ పట్టాలు కలిగిన ఈనాం భూముల్ని కూడా 22ఏ జాబితాలో పెట్టారు. వీరికి పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నా, దశాబ్దాలుగా బ్యాంకుల్లో తనఖా పెట్టి పంట రుణాలు తీసుకున్నప్పటికీ, రీసర్వే సమయంలో వీటిని 22ఏ కిందకు చేర్చారు. వెబ్‌ల్యాండ్ 1.0 ఆధారంగా నమోదు చేసి ఉంటే ఈ ఇబ్బందులు ఉండేవి కావు. కానీ అప్పట్లో రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోలేదు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా అధిక సంఖ్యలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ సర్వీసు ఈనాం భూములే 1,37,000 ఎకరాలు చిక్కుల్లో ఉన్నాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చిన భూములు కూడా 22ఏ జాబితాలోనే ఉన్నాయి. 10 ఏళ్లు దాటిన వాటిని ఫ్రీ హోల్డ్ చేయొచ్చనే నిబంధనలున్నా అమలు కావడం లేదు. ఇలాంటి సమస్య ఒక్కో మండలంలో 2,000కు పైగా ఉంది. రాష్ట్రంలో 13.59 లక్షల ఎకరాల భూముల్ని ఫ్రీ హోల్డ్ చేశారు. వీటిలో నిబంధనల ప్రకారం చేసినవి 7.85 లక్షల ఎకరాలే కాగా, 5.74 లక్షల ఎకరాలకు సంబంధించి అడ్డగోలుగా వ్యవహరించారు. 22ఏ భూముల జాబితా నుంచి తొలగించాలని భూ యజమానులు దరఖాస్తు చేసుకున్నా, జిల్లా కలెక్టర్లు, ఆర్డీవోల స్పందన కరువవుతోంది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ప్రతి సమస్యకు పరిష్కారం ఎలా చూపాలో తెలియజేస్తూ మార్గదర్శకాలు జారీ చేస్తున్నా అమలు చేయడం లేదు. దీంతో అర్హత కలిగిన భూముల్ని 22ఏ నుంచి తొలగించేందుకు ఆటో ఐడెంటిఫికేషన్ విధానం అమలు చేయాలని రెవెన్యూ శాఖ యోచిస్తోంది. పట్టా ఈనాం భూమి పొరపాటున 22ఏ జాబితాలో ఉంటే, అలాంటి వాటిని ఆటో ఐడెంటి ఫికేషన్ ద్వారా గుర్తించి నేరుగా కలెక్టర్ లాగిన్‌కు పంపిస్తారు. 15 రోజుల్లోగా వాటిని తొలగించాలి. ఒకవేళ 22ఏ లోనే ఉంచాలంటే తగిన కారణాన్ని తెలియజేస్తూ సంబం ధిత పత్రాలు అప్‌లోడ్ చేయాలి. లేకుంటే వాటిని 22ఏ నుంచి తొలగిస్తారు. ఒకసారి 22ఏ నుంచి తొలగిస్తే మళ్లీ చేర్చడానికి వీలుండదు. కలెక్టర్ వాటిని తొలగించిన వెంటనే వెబ్‌ల్యాండ్ 2.0, రిజిస్ట్రేషన్ శాఖల్లో దానంతట అదే అప్‌డేట్ అవుతుంది. దేవాదాయ, వక్ఫ్ భూముల దరఖాస్తులు రెవెన్యూ అధికారుల వద్ద ఆగకుండా నేరుగా దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్, వక్ఫ్ ఇన్‌స్పెక్టర్‌కు వెళ్తాయి. వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో వీరికి ప్రత్యేక లాగిన్ కల్పిస్తారు. దీని ద్వారా వారు భూ రికార్డుల్ని పరిశీలించి, క్షేత్రస్థాయి నివేదిక ఆధా రంగా దేవాదాయ కమిషనర్, వక్ఫ్ బోర్డు సీఈవో నిర్ణయం తీసుకుంటారు. వారి ఆమో దం వెంటనే రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్‌కు చేరుతుంది, ఆ భూమిపై ఉన్న నిషేధం తొలగు తుంది. పురపాలికల్లో విలీనమైన గ్రామాలకు సంబంధించి పట్టణ ఆస్తుల రిజిస్టర్ ప్రామా ణికంగా తీసుకుంటారు. పొరపాటున 22ఏ కింద నమోదైన వాటిని కమిషనర్ సిఫార్సు మేరకు కలెక్టర్ ద్వారా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి పంపి తొలగిస్తారు. గ్రామ కంఠం భూములైతే స్వామిత్వ పథకంలో భాగంగా వ్యవసాయ భూముల్ని వేరు చేస్తారు, వాటికి వెబ్‌ల్యాండ్ 2.0లో ప్రత్యేక చైల్డ్ ఎల్‌పీఎంలుగా గుర్తిస్తారు. ఈ సమగ్ర చర్యల ద్వారా 22ఏ భూముల సమస్యకు శాశ్వత, పారదర్శక పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## నిరుద్యోగులకు అదిరిపోయే గుడ్‌న్యూస్..

HYDకి మరో గ్లోబల్ సంస్థ.. త్వరలోనే భారీగా ఉద్యోగాలు!

**ఐటీతో పాటు పలు కీలక రంగాల్లో హైదరాబాద్‌ను గ్లోబల్ వాల్యూ క్రియేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఏర్పాటు చేసిన 'ది హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ఆయన ప్రారంభించారు.**



అంతర్జాతీయ బీమా సంస్థ హార్ట్ ఫోర్డ్ సుమారు 1.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. దాదాపు 1200 మంది ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ సెంటర్ హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తీసుకురానుందని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను 'రెడీ టూ వర్క్ ఫోర్స్'గా తీర్చిదిద్దడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నూతన ఆవిష్కరణలకు ఊతమిచ్చే గ్లోబల్ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధి దిశగా కృషి కొనసాగుతోందని తెలిపారు. హార్ట్ ఫోర్డ్ వంటి రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన సంస్థ హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ విస్తరణలో భాగంగా ఎంచుకోవడం నగర ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ కేంద్రం ద్వారా ఏఐ, రిస్క్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో కీలక అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. నగరంలో ఇప్పటికే 400కు పైగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు సేవలు అందిస్తున్నాయని మంత్రి తెలిపారు. మారియట్, మెక్‌డొనాల్డ్స్, యూబీఎస్, వాన్‌గార్డ్, ఎలీ లిల్లీ, హెచ్‌సీఏ హెల్త్‌కేర్, సిటిజన్స్ బ్యాంక్ వంటి సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ఈరోజు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదైంది. గతంలో ఉన్న 6.41 కోట్ల ఓటర్లతో పోలిస్తే, ఈ ప్రక్షాళనలో ఏకంగా 74 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం గమనార్హం. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, నివాసం మారుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా వెరిఫై చేసిన తర్వాతే ఈ భారీ తొలగింపులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. లింగ నిష్పత్తి పరంగా చూస్తే ఈసారి కూడా తమిళనాడులో మహిళా ఓటర్లే ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తం 5,67,07,380 మంది ఓటర్లలో 2.89 కోట్ల మంది మహిళలు ఉండగా, 2.77 కోట్ల మంది పురుషులు, 7,617 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు వచ్చిన లక్షలాది అప్లికేషన్లను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్లను కూడా జాబితాలో చేర్చారు. ఈ వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది.

## తేజస్ 'క్రాష్' కాలేదు..

### చిన్న సాంకేతిక సమస్యే: హెచ్ఏఎల్ స్పష్టత

**తేజస్ జెట్ క్రాష్ అయిందన్న వార్తలను ఖండించిన హెచ్ఏఎల్**
**అది ప్రమాదం కాదని, భూమిపై జరిగిన చిన్న సాంకేతిక సమస్య అని వెల్లడి**
**ప్రపంచంలోనే తేజస్‌కు అత్యుత్తమ భద్రతా రికార్డు ఉందని ప్రకటన**
**ఈ ఘటనపై ఐఏఎఫ్‌తో కలిసి లోతైన విచారణ జరుపుతున్నట్లు స్పష్టీకరణ**

భారత వైమానిక దళానికి చెందిన తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్ 'క్రాష్' అయిందంటూ వచ్చిన మీడియా నివేదికలను హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఖండించింది. అది ప్రమాదం కాదని, కేవలం ఒక చిన్న సాంకేతిక సమస్య మాత్రమేనని సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు హెచ్ఏఎల్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "తేజస్ ఘటనపై వచ్చిన మీడియా కథనాలను గమనించాం. ఇందులో వాస్తవాలను స్పష్టం చేయాలనుకుంటున్నాం. తేజస్ విమానం క్రాష్ అయినట్లు ఎటువంటి నివేదిక లేదు. అది కేవలం ఒక చిన్న సాంకేతిక సమస్య మాత్రమే" అని హెచ్ఏఎల్ తన ప్రకటనలో పేర్కొంది. సమకాలీన యుద్ధ విమానాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డులు తేజస్ సొంతమని బలంగా సమర్థించుకుంది. ఈ సమస్యపై నిబంధనల ప్రకారం లోతైన విశ్లేషణ చేస్తున్నామని, భారత వైమానిక దళంతో కలిసి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపింది. ఫిబ్రవరి 7న ఒక ఫ్రంట్‌లైన్ ఎయిర్‌బేస్‌లో తేజస్ జెట్ బ్రేక్ ఫెయిల్యూర్ కారణంగా రన్‌వేను దాటిందని, విమానం ఎయిర్‌ఫ్రేమ్‌కు పెద్ద నష్టం వాటిల్లిందని, పైలట్ సురక్షితంగా బయటపడ్డాడని కొన్ని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ నివేదికలను హెచ్ఏఎల్ తప్పుడు సమాచారంగా తోసిపుచ్చింది. ఈ ఘటన తర్వాత, భారత వైమానిక దళం (ఐఏఎఫ్) తమ వద్ద ఉన్న సుమారు 30-35 తేజస్ విమానాలన్నింటినీ తనిఖీల కోసం తాత్కాలికంగా నిలిపివేసినట్లు (గ్రౌండెడ్) సమాచారం. ప్రస్తుతం ఈ ఘటనపై భారత వైమానిక దళం 'కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ'కి ఆదేశించింది.

## ఎర్రకోటకు ఖలిస్థానీ ఉగ్రవాదుల బెదిరింపులు



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం హఠాత్తుగా హై అలర్ట్ ప్రకటించారు. చారిత్రక కట్టడం ఎర్రకోటతో పాటు ఢిల్లీ రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయానికి (అసెంబ్లీ) బాంబు బెదిరింపులు రావడంతో కలకలం చెలరేగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ ద్వారా పంపిన హెచ్చరికలతో భద్రతా దళాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ఈ బెదిరింపు ఈమెయిల్ ఒక ఖలిస్థానీ ఉగ్రవాద గ్రూపు పేరుతో వచ్చినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. రాజధానిలోని అత్యంత కీలకమైన ఎర్రకోట, సచివాలయం ప్రాంతాలను బాంబులతో పేల్చివేస్తామన్న సందేశం అందగానే ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగి, గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ సచివాలయం వద్ద పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గమనిస్తున్నారు. ఒకవైపు గాలింపు చర్యలు కొనసాగుతుండగానే, మరోవైపు ఈ-మెయిల్ మూలాలను కనిపెట్టేందుకు దర్యాప్తు సంస్థలు సాంకేతిక ఆధారాలను విశ్లేషిస్తున్నాయి. ఖలిస్థానీ సానుభూతిపరుల పేరిట వచ్చిన ఈ బెదిరింపుల వెనుక అసలు కుట్రదారులు ఎవరనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఢిల్లీవ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారు.

## అమెరికా దాడుల భయం..
## ఇరాన్‌లో పరిస్థితి ఉద్రిక్తం..

### తక్షణమే ఆదేశాన్ని వీడండి .. భారత పౌరులకు ఎంబసీ అడ్వయిజరీ

**న్యూ ఢిల్లీ :** ఏ క్షణమైనా ఇరాన్ పై అమెరికా దాడులు చేయవచ్చునన్న అంచనాలు, విద్యార్థుల ఆందోళనలతో ఆ దేశంలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని భారత పౌరులకు అక్కడి మన తాజాగా అడ్వయిజరీ జారీచేసింది. తక్షణమే ఆ దేశాన్ని వీడాలని సూచించింది.'ఇరాన్‌లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా జనవరి 5న భారత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు కొనసాగింపుగా మళ్లీ అడ్వయిరీ జారీ చేస్తున్నాం. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయులు (విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు, పర్యాటకులు) కమర్షియల్ విమానాలతో సహా అందుబాటులో ఉన్న ప్రయాణ మార్గాల ద్వారా ఇరాన్‌ను తక్షణమే విడిచిపెట్టి వెళ్లండి. భారత పౌరులు, భారత సంతతి వ్యక్తులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించండి. ఆందోళనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండండి. ఇరాన్‌లోని భారత ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ ఉండండి' అని ఇరాన్‌లోని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో పేర్కొన్నది.అలాగే తాజా పరిణామాల సమాచారం కోసం స్థానిక మీడియాను గమనిస్తూ ఉండాలని సూచించింది. భారతీయులంతా పాస్‌పోర్ట్‌లు, ఐడీ కార్డులతో సహా తమ ప్రయాణ, ఇమిగ్రేషన్ పత్రాలను ఎల్లప్పుడూ తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పింది. ఈ విషయంలో ఎలాంటి సాయం కోసమైనా భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇప్పటివరకు ఎంబసీ వద్ద మీ పేర్లు నమోదు చేసుకోకపోతే వెంటనే రిజిస్టర్ చేయించుకోవాలి' అని భారత ఎంబసీ తన అడ్వయిజరీలో తెలిపింది.ఇరాన్-అమెరికా దేశాల మధ్య అణు చర్చలు ఇప్పటికీ కొలిక్కిరాలేదు. ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై దాడికి వెనుకాడబోమని అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇప్పటికే అమెరికా పలు విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు, ఫైటర్ జెట్‌లను పశ్చిమాసియాలో మోహరించింది. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌లో మరోసారి ఆందోళనలు చెలరేగాయి. పలు యూనివర్సిటీలకు చెందిన విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఈ పరిణామాలతో ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా, ఇరాన్‌లో తొలిదశ అల్లర్లలోనే 7,105 మంది ప్రాణాలు కోల్పోయారని అమెరికాకు చెందిన ఒక మానవ హక్కుల సంఘం తెలిపింది.

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి

మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.

"మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిసా-యి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

**టీఎంసీపై విమర్శలు**

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు.

"బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల



మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సిటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."

**అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!**

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మ-రోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు.

అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరున-వ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు.

"మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ య-ువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# దేశంలో తొలి 'కౌంటర్ టెర్రరిజం పాలసీ'
# 'ప్రహార్'తో ఇక ఉగ్రవాదులకు చుక్కలే!

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర హోం శాఖ సిద్ధమైంది. 'ప్రహార్' పేరుతో దేశంలో తొలి ఉగ్రవాద నిరోధక విధానాన్ని (కౌంటర్ టెర్రరిజం పాలసీ) తీసుకొచ్చింది. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే రీతిలో ఈ పాలసీని రూపొందించారు. సీమాంతర ఉగ్రవాదం, సైబర్ దాడులు, డ్రోన్ల దుర్వినియోగం, సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఈ పాలసీని తీసుకొచ్చారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ సోమవారం తన వెబ్‌సైట్‌లో ప్రహార్ డాక్యుమెంట్‌ను అప్లోడ్ చేసింది.

"సీమాంతర ఉగ్రవాదంతో పాటు నేరస్థులైన హ్యాకర్లు, ఇతర దేశాలు సైబర్ దాడుల ద్వారా భారత్‌ను టార్గెట్ చేస్తున్నాయి. భారతదేశం నీరు, భూమి, గాలి ద్వారా ఉగ్రవాద ముప్పులను ఎదుర్కొంటోంది. విద్యుత్, రైల్వేలు, విమానయానం, ఓడరేవులు, రక్షణ, అంతరిక్షం, అణుశక్తితో సహా దేశ ఆర్థిక వ్యవస్థలోని కీలకమైన రంగాలను విదేశీ శక్తులు, ముష్కరుల నుంచి రక్షించే సామర్థ్యాలను అభివృద్ధి చేశాం." అని హోం శాఖ 'ప్రహార్' డాక్యుమెంట్‌లో పేర్కొంది.

**హోంశాఖ డాక్యుమెంట్‌లో కీలక విషయాలు**

"ఉగ్రవాదాన్ని ఓ మతానికి, ప్రాంతానికి, నాగరికతకు భారత్ ఆపాదించబోదు. భారతదేశం అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఖండిస్తుంది. నిరంతరం ఉగ్రవాద బాధితులకు అండగా నిలుస్తుంది. ప్రపంచంలో హింసకు ఎటువంటి చోటు లేదని నమ్ముతుంది. ఈ క్రమంలో జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తుంది. సరిహద్దు అవతల నుంచి చేసే స్పాన్సర్డ్ టెర్రరిజం భారత్‌పై చాలా కాలంగా ప్రభావం చూపుతోంది. జిహాదీ టెర్రర్ గ్రూపులు, వారికి సంబంధించిన సంస్థలు దేశంలో దాడులకు ప్రణాళికలు వేసి అమలు చేస్తూనే ఉన్నాయి." అని హోం శాఖ డాక్యుమెంట్‌లో వెల్లడించింది.

**'విదేశాల నుంచి ముష్కరులు కుట్రలు'**

ఆల్‌ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా (ఐఎస్ఐఎస్) వంటి టెర్రర్ గ్రూప్స్ గురించి కూడా ఈ పాలసీలో కేంద్ర హోం శాఖ ప్రస్తావించింది. ఈ టెర్రర్ గ్రూపులు స్లీపర్ సెల్స్ ద్వారా భారత్‌లో హింసను ప్రేరేపించడానికి ప్రయత్నించాయని పేర్కొంది. విదేశాల నుంచి పనిచేస్తున్న ముష్కరులు దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడానికి కుట్రలు పన్నారని స్పష్టం చేసింది. పంజాబ్, జమ్ముకశ్మీర్ లాంటి రాష్ట్రాల్లో ఉగ్ర సంస్థలు డ్రోన్లు వాడి తమ నెట్‌వర్క్‌ను పెంచే ప్రయత్నం చేస్తున్నాయని వెల్లడించింది. "డిజిటల్ టెక్నాలజీని టెర్రరిస్టులు వాడుతున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఇన్‌స్టంట్ మెసేజింగ్ అప్లికేషన్‌లు, ఎన్‌క్రిప్షన్ టూల్స్, డార్క్ వెబ్, క్రిప్టో వాలెట్‌లను ఉగ్రవాద ప్రచారం, నిధులు, కార్యాచరణ మార్గదర్శకత్వం కోసం ఉపయోగిస్తున్నారు. ముష్కరులు వాడే జదీ=చీజుణ (కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్, ఎక్స్‌ప్లోజివ్, డిజిటల్) వంటి వాటిని యాక్సెస్ చేయడం ఉగ్రవాద నిరోధక (కౌంటర్ టెర్రరిజం) ఏజెన్సీలకు ఒక సవాల్‌గా మిగిలిపోయింది. దేశం గాలి, భూమి, నీటి ద్వారా ప్రమాదాలను ఎదుర్కొంటోంది. "అని హోం శాఖ 'ప్రహార్' డాక్యుమెంట్‌లో పొందుపర్చింది.

ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విధానంలో భాగంగా కేంద్ర హోంశాఖ ఓ రోడ్‌మ్యాప్‌ను సైతం రూపొందించింది. నే-రస్థులపై కేసులను బలంగా నమోదు చేసేందుకు ఎఫ్ఐఆర్ నమోదు నుంచి దర్యాప్తు జరిగే వరకు ప్రతి దశలోనూ లీగల్ నిపుణుల సలహా తీసుకోవాలని పేర్కొంది. దేశ య-ువతను ఉగ్ర గ్రూపులు రిక్రూట్ చేసుకుంటున్నాయని, అలాంటి వ్యక్తులపై న్యాయపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. తీవ్ర హింసకు పాల్పడినా, యువతను ప్రలోభ పెట్టినా ఆ తర్వాత జరిగే పరిణామాల గురించి ఎన్జీఓలు, మతపరమైన నాయకులకు వివరించనున్నట్లు తెలిపింది. భద్రతా సమస్యలను ఓ సహకార పద్ధతిలో, సాంకేతికంగా, కమ్యూనిటీ స్థాయిలో పరిష్కరించే రీతిలో సూచనలు చేస్తూ ప్రహార్ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చారు.

**ప్రహార్ లక్ష్యాలు ఏంటంటే?**

దేశ పౌరులను రక్షించడానికి ఉగ్రవాద దాడులను నివారించడం. కేంద్ర, రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయాన్ని తేవడం. చట్టపరమైన విధానాలను పాటిస్తూ మానవ హక్కులను కాపాడడంఉగ్రవాదాన్ని ప్రోత్సహించే పరిస్థితులను అరికట్టడం (తగ్గించడం). అంతర్జాతీయంగా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ప్రపంచ భాగస్వాములతో కలిసి పనిచేయడం

# లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు

**చెన్నై, ఫిబ్రవరి 23:**

: తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

**మార్పు ఎక్కడుంది?**

వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

**చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!**

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం



అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.


**ప్రజల హక్కును ఎవరూ లాక్కోలేరు!**

"తమిళనాడు అంటే విజయ్- విజయ్ అంటే తమిళనాడు" అంటూ భావోద్వేగ వ్యాఖ్యలు చేసిన ఆయన, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. స్టాలిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని, పేదల సమస్యలు అలాగే ఉన్నాయని ఆరోపించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లి ప్రజలను స్వయంగా కలుస్తానని హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడి సమస్యను వినిపించి పరిష్కారం చూపుతానన్నారు. ప్రజల ఓటు హక్కు పవిత్రమని, ఎవరూ దాన్ని లాక్కోలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ఎన్నికల గుర్తు విజల్‌కు ఓటు వేయాలని కార్యకర్తలు, అభిమానులను కోరారు. "మా ఓటు, మా హక్కు" అంటూ నినాదాలు చేశారు.

**రాజకీయాల్లో ఆసక్తి**

ఇదిలా ఉండగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా అధికార డీఎంకే కూటమి, ప్రతిపక్ష అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం (ఏఐఏడీఎంకే) ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి మధ్య పోటీ నెలకొంది. ఎన్డీఏలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక డీఎంకే కూటమిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సహా పలు పార్టీలు భాగస్వాములుగా ఉన్నాయి. ఈ రాజకీయ సమీకరణాల మధ్య విజయ్ పార్టీ టీవీకే కొత్త శక్తిగా రంగప్రవేశం చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సినీ కెరీర్‌కు గుడ్‌బై చెప్పి పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టిన విజయ్, యువత మరియు అభిమానుల మద్దతుతో ముందుకు సాగుతున్నారు. ఆయన సభలకు భారీగా జనసందోహం తరలివస్తుండటం రాజకీయ వర్గాల్లో ఇపప్డు చర్చనీయాంశమవుతోంది. అధికార పార్టీపై నేరుగా దాడి చేస్తూ, ప్రజలతో భావోద్వేగ అనుబంధం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, విజయ్ వ్యాఖ్యలతో తమిళనాడు రాజకీయాల్లో వేడి మరింత పెరిగింది. డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తూ, ప్రత్యామ్నాయ నాయకత్వంగా తనను ప్రజలకు పరిచయం చేసుకుంటున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



సంపాదకీయం

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి!

**రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల రవాణా, వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుంది. అడపాదడపా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పట్టుబడుతున్నప్పటికీ... అది సమస్య తీవ్రతను తగ్గించలేకపోతుంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం విస్తరిస్తూ యువతను బలితీసుకుంటోంది. 2003-2013 మధ్య రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడితే, 2014-2025 మధ్య రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు స్వాధీనం కావడం సమస్య విస్తృతిని సూచిస్తోంది. దొరికినవి ఇంతైతే, వినియోగంలో ఉన్న పరిమాణం ఎంత ఉంటుందో ఊహించవచ్చు.**

తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల విచ్చలవిడి రవాణా, వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుంది. అడపాదడపా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పట్టుబడుతున్నా, అది మంచుకొండ కొన మాత్రమేనని తాజా గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. 2014 నుండి 2025 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా రూ. 1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయంటే, ఇక పట్టుబడకుండా సమాజంలోకి ప్రవహిస్తున్న మత్తు ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు, యువత ఈ ఊబిలో చిక్కుకుని తమ జీవితాలను బుగ్గి చేసుకుంటున్నారు.

## మృగాలకంటే హీనంగా మారుస్తున్న మత్తు

మత్తు మనిషిలోని విచక్షణను హరించివేస్తోంది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో బాలికపై జరిగిన హత్యాచార దుర్మార్గం, నెల్లూరులో ప్రజా కళాకారుడు పెంచలయ్య హత్య, నిజామాబాద్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య బలి.. ఇవన్నీ మత్తు మత్తులో జరిగిన దారుణాలే. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని మృగాలకంటే హీనంగా ప్రవర్తిస్తున్నాయి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న ఈ ముఠాలను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నుంచి వెలివేసినప్పుడే ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోతుంది.

**మాదకద్రవ్యాలు కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మనిషి విచక్షణను కూడా హరించేస్తాయి. మత్తులో జరిగే హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయి. కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. సమాజంలో భయం పెరుగుతోంది. నేరాల వెనుక మత్తు ప్రభావం ఉన్న అనేక ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.**

## ఉపాధి పేరిట విషవలయం

నిరుద్యోగం కూడా ఈ రవాణాకు ఒక కారణంగా మారింది. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో యువత ఈ ఉచ్చులో దిగుతున్నారు. ముఖ్యంగా నైజీరియన్లు వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్టవేసి మత్తు వ్యాపారం సాగిస్తుండటం గమనార్హం. వీరిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నిఘా వర్గాలపై ఉంది. స్కూలు స్థాయి నుంచే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, కాలేజీల్లో నిఘా పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రభుత్వాలకు సవాల్.. కార్యాచరణే పరిష్కారం:

కేవలం జైల్లో వేయడం వల్లనో, నిందితులు ఆత్మహత్యలు చేసుకోవడం వల్లనో ఈ సమస్య పరిష్కారం కాదు. మాదకద్రవ్యాల రవాణాను కూకటివేళ్లతో సహా పెకలించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 'ఆపరేషన్' చేపట్టాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక ఖచ్చితమైన కార్యాచరణను రూపొందించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన నిర్ణయాలకైనా వెనకాడకూడదు. మత్తు బానిసలను బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ. 15 వేల కోట్లు ఖర్చవుతున్న ఈ తరుణంలో, నివారణే ప్రథమ చికిత్సగా భావించి మాదకద్రవ్యాలపై సంపూర్ణ యుద్ధం ప్రకటించాలి.



కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట,
తెలుగు దినపత్రిక

# అమెరికాలో సుంకాల విధింపు నిలిపివేత

- సుప్రీం తీర్పుతో దిగొచ్చిన ట్రంప్ సర్కార్!
- మంగళవారం నుంచి వసూళ్లు బంద్
- కస్టమ్స్ శాఖ అధికారిక ప్రకటన



**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అంతర్జాతీయ సుంకాల విధింపునకు బ్రేక్ పడింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట విదేశీ వస్తువులపై విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు తలొగ్గిన ప్రభుత్వం, మంగళవారం నుంచి వాటిని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ (సీబీపీ) శాగీ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి 12.01 గంటల నుంచి ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ (ఐఈఈపీ) చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్లు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీర్పుతో పాత పద్ధతిలో సుంకాలు నిలిచిపోయినప్పటికీ, ట్రంప్ తన మొండి వైగిరిని మాత్రం వీడలేదు. గతంలో ప్రకటించిన 10 శాతం గ్లోబల్ టారిఫ్‌ను ఏకంగా 15 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఐఈఈపీఏ చట్టం స్థానంలో 'వాణిజ్య చట్టం-1974'లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ వసూళ్లకు తెరతీశారు. అయితే, దీనిని కూడా చట్టసభల అనుమతి లేకుండా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేకపోవడం గమనార్హం. మరోవైపు స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్లపై జాతీయ భద్రత పేరిట గతంలో విధించిన సుంకాలు యథాతథంగా కొనసాగుతాయని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి.

### రీఫండ్స్ సెగ: ట్రంప్‌కు ఎదురుగాలి

సుంకాల విధింపు చెల్లదని కోర్టు తేల్చడంతో, ఇప్పటివరకు వసూలు చేసిన సుమారు 133 బిలియన్ల నుండి 175 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 15 లక్షల కోట్లు) నిధులను తిరిగి చెల్లించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లినాయ్ గవర్నర్ ఇప్పటికే 9 బిలియన్ డాలర్ల రీఫండ్ కోసం ట్రంప్‌కు బిల్లులు పంపగా, కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి దిగ్గజ కార్పొరేట్ కంపెనీలు కోర్టు మెట్లు ఎక్కాయి. సుంకాల భారం విదేశీయులపై పడిందని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, దాదాపు 96 శాతం భారం అమెరికన్ కస్టమర్లే భరించాల్సి వచ్చిందని న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్ వంటి సంస్థల అంచనాలు చెబుతున్నాయి.

### కొనసాగనున్న న్యాయపోరాటం:

రీఫండ్స్ ప్రక్రియ అంత సులభం కాదని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ పేర్కొన్నారు. వేల సంఖ్యలో ఉన్న దిగుమతిదారుల అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాగీకు పెను సవాలుగా మారనుంది. ఈ న్యాయపరమైన చిక్కులు కొలిక్కి రావడానికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పట్టవచ్చని స్వయంగా అధ్యక్షుడు ట్రంపే అంగీకరించారు. మొత్తానికి సుప్రీంకోర్టు తీర్పుతో ట్రంప్ తన సుంకాల విధానంలో మార్పులు చేయాల్సి వచ్చినా, కొత్త చట్టాల ద్వారా తన 'రక్షణాత్మక వాణిజ్య' యుద్ధాన్ని కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

- అంతర్జాతీయ పరిణామాలే కారణమన్న నిర్మలా సీతరామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.. ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివారల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు' అని పేర్కొన్నారు ఆర్థికశాగీ మంత్రి నిర్మలా సీతారామన్..



# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం

**శ్రీనగర్, ఫిబ్రవరి 23:** జమ్మూకశ్మీర్‌లోని కిస్త్వార్ జిల్లాలో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైఫుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

# బంగ్లాదేశ్‌లో మరో దారుణం

### హిందూ దివ్యాంగురాలిపై సామూహిక లైంగికదాడి



**ఢాకా, ఫిబ్రవరి 23:** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. తాజాగా మరో దారుణం చోటుచేసుకుంది. చాంద్‌పుర్ జిల్లాలో హిందూ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన మహిళను బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. నిర్మానుష్య ప్రాంతంలో స్పృహ కోల్పోయి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై లైంగికదాడి కి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంది. వారు తనను తీవ్రంగా హింసించి గాయపరిచినట్లు తెలిపింది. ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు నిరసనలకు దిగారు.

# సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

### ఏకసభ్య కమిషన్ విచారణపై పిటిషన్ కొట్టివేత

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దర్యాప్తునకు మార్గమం సుగమం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించడాన్ని సవాల్ చేస్తూ ఆయన దాగిలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఓవర్ లాపింగ్ కిందకు రాదని.. పరిపాలనాపరమైన లోపాల గుర్తింపునకు ఏర్పాటు చేసిందని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసినా దానికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విచారణ కమిషన్,కమిటీని ఏర్పాటుచేయాలని ఈ నెల 3న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించడాన్ని సవాలుచేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాగిలు చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సుప్రీం కోర్టు ప్రత్యేక సిట్ ఏర్పాటుచేసినా దానికి అతీతంగా కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్/కమిటీని ఏర్పాటుచేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. సోమవారం సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను కొట్టివేసింది. తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం వ్యవహారంలో ఏక సభ్య కమిటీ ఏర్పాటుపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ అంశంపై సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. లడ్డూ వ్యవహారంపై సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇచ్చిన నివేదికపై రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి పిటిషన్ దాగిలు చేశారు. ఈ పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రాతో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ నివేదికను పరిశీలించి.. పరిపాలనా లోపాలు, టెండర్ అవకతవకలు, బాధ్యులను గుర్తించడానికే ఈ కమిటీని నియమించినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది ప్రభుత్వం. అలాగే సీబీఐ సిట్ విచారణకు ఎలాంటి ఆటంకం ఉండదని స్పష్టం చేసింది. దీంతో కమిషన్ ఏర్పాటును సుప్రీం సమర్థించింది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 24 ఫిబ్రవరి 2026


## ముఖ్యమంత్రి పర్యటన లో

# అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

**- ఏర్పాట్లు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట), ఫిబ్రవరి 23:** ఈ నెల 28 న ఎన్. టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి చీపురుపల్లి మండలం రావివలస గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, సమన్వయంతో నిర్వహించాలని అన్నారు.
సోమవారం కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఏర్పాట్ల పై సమీక్షించారు. ముఖ్యమంత్రి గతసారి పింఛన్ల పంపిణీకి దత్తి వచ్చేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని, ఈసారి ఎటువంటి పొరపాటుకీ తావివ్వకూడదని అన్నారు. ప్రధానంగా బందోబస్తు, శాంతి భద్రతల విషయాలు పోలీసు శాఖ వారు చూసుకోవాలని తెలిపారు. హెలిపాడ్ , వేదిక వద్ద ఏర్పాట్లు, అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయం తో చీపురుపల్లి ఆర్.డి.ఓ చూసుకోవాలని, అలాగే వాహనాలకు, స్టాఫ్ కు అవసరమగు డ్యూటీ పాస్ లను జారీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో రహదారులన్నీ గుంతలు లేకుండ చూడాలని , ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, శాఖాధికారులకు ఆదేశించారు. ఎన్. టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కోసం ముఖ్యమంత్రి ఇళ్ళవద్దకు వెళ్లి అందిస్తారని, అక్కడ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడతారని, అందుకు అవసరమగు ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండేలా చూడాలని డి.ఆర్.డి.ఏ పి.డి కు ఆదేశించారు. ముఖ్యమంత్రి సెక్యూరిటీ టీమ్ కు భోజనం, , నివాస ఏర్పాట్లను విజయనగరం ఆర్.డి.ఓ పర్యవేక్షించాలన్నారు. అలాగే ప్రజా వేదిక వద్ద 3 వేల మందికి సీటింగ్ ఏర్పాట్లు, పోలీస్ వారి సహకారం తో ఆర్.డి.ఓ , విజయనగరం చూడాలన్నారు. మార్గదర్శి,అర్హులైన బంగారు కుటుంబాల తో ముఖ్యమంత్రితో ముఖాముఖి ఏర్పాటు చేయాలని ముఖ్య ప్రణాళికా ధికారికి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు వేదికల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ ఎస్.ఈ కి ఆదేశించారు. మంచి కండిషన్ లో ఉన్న అంబులెన్స్ వాహనాలు, అత్యవసర వైద్యానికి వైద్యులు, మందుల తో వేదిక సమీపం లో సేఫ్ హౌస్ ను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశించారు. కాన్వాయ్ వాహనాలను ఏర్పాటు చేయాలని డి.టి.ఓ కు, ఫైర్ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఫైర్ అధికారికి,తాగు నీటి సరఫరా ఉండేలా చూడాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారికి ఆదేశించారు. ఫుడ్ ఏర్పాట్లను చేయాలని జిల్లా పౌర సరఫరా అధికారికి, పారిశుధ్యం, టాయిలెట్లు ఏర్పాటు విజయనగరం మున్సిపల్ కమిషనర్కు, డి.పి.ఓ కు ఆదేశించారు. సింగల్ ఆఫీసర్ కాంటాక్ట్ కోసం సి.పి.ఓ ను సంప్రదించాలని, అధికారులంతా సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో జె.సి సేదు మాధవన్, డి.ఆర్.ఓ మురళి, సి.పి.ఓ బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ 12 వ బ్యాచ్

# హెవీ డ్రైవింగ్ లైసెన్స్ శిక్షణ

**- అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా ఆధికారిణి వి. ప్రవీణ చే ప్రారంభం**

**అనకాపల్లి, ఫిబ్రవరి 23 (మనసు లో మాట):** అనకాపల్లి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ లో 12 వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ శిక్షణా కార్యక్రమం ను అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారిణి వి.ప్రవీణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఈ డ్రైవింగ్ శిక్షణ ద్వారా రాబోయే రోజుల్లో డ్రైవింగ్ లో మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని, అత్యుత్తమ ఆధునిక సాంకేతికత తో కూడిన డ్రైవర్లు కొరతను అధిక మించడానికి ఆర్టీసీ లో డ్రైవింగ్ స్కూల్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాగా ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకుని మరింత ఉపాధి పొందేటట్లు డ్రైవింగ్ లో అత్యుత్తమ నైపుణ్యాలు నేర్పడం జరుగుతుందని తెలిపారు.రానున్న రోజులలో డ్రైవర్లుగా శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లు మహిళా రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందడం లో అగ్రభాగాన నిలుస్తారని తెలిపారు. ఈ శిక్షణ లో మహిళలు ముందుకు రావడం శుభపరిణామమని,అందులో భాగంగా ట్రైనీ మహిళా డ్రైవర్ గా అనకాపల్లి డ్రైవింగ్ స్కూల్ లో శిక్షణ పొందుతున్న మణి అనే మహిళ ను అభినందించారు. ఇప్పుడు డ్రైవింగ్ శిక్షణ పొందబోయే మహిళలు, మగవారికి ధీటుగా ఉపాధి పొందడంలో ముందు ఉంటారని కొనియాడారు. ఇప్పటి వరకు అనకాపల్లి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ద్వారా 173 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారందరు వివిధ చోట్ల ఉపాధి పొంది ఉన్నారని,ఇప్పుడు మరల 16 మంది కి డ్రైవింగ్ లో శిక్షణ పొందడానికి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ కు రావడం శుభపరిణామమని తెలిపారు. అలాగే ఎవరైనా ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ లో శిక్షణ పొందడానికి ఆసక్తి ఉన్న యువతీ యువకులు అనకాపల్లి డిపో లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిపో మేనేజర్ హనుమశ్రీ , అసిస్టెంట్ మేనేజరు గౌరీ ,డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ రమణ, డ్రైవింగ్ స్కూల్ అసిస్టెంట్ ఏ.వి. బాపునాయుడు పాల్గొన్నారు.



# నూరు శాతం అక్షరాస్యత జిల్లా గా రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి, ఫిబ్రవరి 23 (మనసు లో మాట) :** అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా అనకాపల్లి జిల్లాను నూరుశాతం అక్షరాస్యత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అక్షర ఆంధ్ర కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమంలో బాగంగా 93,056 మంది నిరక్షరాస్యుల ను నమోదుచేశామన్నారు. వీరికి 9,351మంది వాలంటరీ టీచర్స్ సహకారంతో ప్రతి రోజు తరగతులు నిర్వహిస్తూ, చదవడం, రాయడం, లెక్కలు, డిజిటల్, ఫైనాన్సియల్ అక్షరాస్యతలో బోధన జరుగుతుంద న్నారు. ఆన్ లైన్ ద్వారా హాజరు నమోదు చేస్తున్నామన్నారు. ఈనెల 28 న పునాది బాషా సంఖ్య పరిజ్ఞానం (ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి) పై ఫ్రీ ఫైనల్ అంచనా పరీక్ష నిర్వహిస్తామన్నారు. జిల్లాలో అన్ని మండల, మునిసిపాలిటీ, పరిధిలో గ్రామ, వార్డ్ సచివాలయాలు, మరియు గ్రామాల పరిధిలో నమోదైన నిరక్షరాస్యులకు పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, పంచాయితీ కార్యాలయా లలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు, సాధన పత్రాల పుస్తకం లో గల 5 వ మోడల్ పేపర్ లో పరీక్ష నిర్వహించి, ప్రతి వాలంటీర్ టీచర్ ఫలితాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అందుకు అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏపీవోలు, ఏపీయంలు, మున్సిపల్ కమీషనర్లు, సిఎంఎం, ఏపిడి యుసిడిలను సమన్వయం చేసుకొని పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని జిల్లా వయోజన విద్యా శాఖ సహాయ సంచాలకులు డి. చిన్ని కృష్ణ ను ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ పి డి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో శివనారాయణమూర్తి, డి ఆర్డి ఎ డ్వామా పీడీ లు శచి దేవి, పూర్ణిమ దేవి, డిపిఓ సందీప్ జిల్లా, జి ఎస్ డబ్ల్యు ఎస్ సమన్వయ అధికారిణి మంజుల వాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీ ఎస్ ఆర్ నిధులు అనుసంధానం చేయండి

**- ఎమ్మెల్యే అదితి గజపతి**

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట):ఫిబ్రవరి 23:శాసనసభలో ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సోమవారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యా వ్యవస్థ ఒక గాడిన పడి విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తుందని, గత వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనవలన ధ్వంసమైన వ్యవస్థ నేడు ఊపిరి పీల్చుకుంటుందని అన్నారు.
కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి విజ్ఞప్తి చేయగా, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికీ , కష్టకాలంలో కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం చాలా గొప్ప విషయమన్నారు. ఈ విషయం భావితరాల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని, అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుచున్నామని అన్నారు.
అదేవిధంగా విద్యలో అనేక మైలురాళ్ళుగా నిలిచే కార్యక్రమాలు చేపడుతున్నారని, పుస్తకాలు , యూనిఫామ్, సిలబస్, షైనింగ్ స్టార్స్, పేరెంట్ టీచర్ మీటింగ్ వంటి వినూత్న కార్యక్రమాలతో విద్యా వ్యవస్థను ఉన్నతంగా ముందుకు నడుపుతున్నారని, ఇదే కోవలో దేశంలోనే మొదటి ఏవియేషన్ ఎడ్యుసిటీ ని విశాఖపట్నంలో +వీ= - పీూచీూూ జుంబ సిటీ గా స్థాపించగలుతున్నామని, మా తండ్రి పూసపాటి అశోక్ గజపతి రాజు పీూచీూూ చైర్మన్ గా భూమిని ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు నారా లోకేష్ ఎంతో సహకరించి ముందుకు తీసుకువెళ్లారని అన్నారు.
విజయనగరంలో 1982 లో మహారాజ ఆనందగజపతి రాజు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభమైందని, అప్పటి పీూచీూూ చైర్మన్ పివిజి రాజు ఈ కళాశాలకు 15 ఎకరాల భూమి ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం కళాశాల భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, సదరు భవనాల మరమ్మతులకు రూ.1.10 కోట్లు అంచనా విలువ అవుతుందని, అదేవిధంగా నూతన భవనాల నిర్మాణం కోసం నారా చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా అయిన తరువాత రూ. 8 కోట్లతో అంచనా విలువ వేయడం జరిగిందని, ప్రస్తుతం అది రూ.10 కోట్లు కు పెరిగిందని, వీటిని కూడా పూర్తి చేయాలని కోరడం జరిగింది.
రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాకు ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కూడా పాలిటెక్నిక్ మరియు టెక్నికల్ విద్యకు కి సహకారం అందిస్తున్నారు కాబట్టి వారి సహకారంతో ముందుకు తీసుకువెళ్లాలని కోరుచున్నామని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా జూ= ఫండ్స్ ను అనుసంధానం చేయాలని కోరడం జరిగింది.

# గుల్లేపల్లిలో 5 వ జాతీయ పురుషుల "వీల్ చైర్ క్రికెట్ పోటీలు" ప్రారంభించిన గండి బాబ్జి



**సబ్బవరం , పిబ్రవరి 23, మనసులో మాట:** సబ్బవరం మండలం గుల్లేపల్లిలో గల" ఎ వెన్యూ స్పోర్ట్స్ ఏరినా" గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన ఐదవ జాతీయ వీల్ చైర్ పురుషులక్రికెట్ పోటీలను రాష్ట్ర సీడ్స్ అండ్ గ్రోవెర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి సోమవారం ప్రారంభించారు.
ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి వీల్ చైర్ క్రికెట్ టీముల క్రీడాకారులు హాజరయ్యారు.
ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం గండి బాబ్జి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగాకూ టమి ప్రభుత్వం వచ్చాక ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఎ సి ఎ) లో ప్రముఖ పాత్ర వహిస్తున్నటువంటి విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, సానా సతీష్ కుమారు లు ఎన్నో మార్పులు తీసుకొచ్చారని అభినందించారు. అందులో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో వీల్ చైర్ క్రికెట్ పోటీలకు సంబంధించి అనేక రాయితీలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రశంసనీయమన్నారు.
అయితే ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి పారామెడికల్ క్రికెట్ పోటీల్లో వీల్ చైర్ క్రికెట్ పోటీలు చేర్చకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని రాష్ట్ర ఏసీఏ దృష్టికి తీసుకెళ్లి అందులో ప్రవేశం లభించేలా కృషి చేస్తామన్నారు. నాలుగు రాష్ట్రాల నుంచి హాజరైన వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారులు ఎంతో సమయవనం పాటించి, స్పోర్ట్స్ స్పిరిట్ తో క్రీడల్లో ప్రతిభ చూపించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఆంధ్ర క్రీడాకారులకు వీల్ చైర్లను బాబ్జీ పంపిణీ చేశారు.
కార్యక్రమానికి ముందు విశాఖ కళాకారుని సురేఖ క్లాసికల్ డాన్స్ తో స్వాగతం పలికారు.
ఈ క్రీడలను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ క్రికెటర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బొడ్డేపల్లి . రఘు మాట్లాడుతూ వైకల్యం ఉన్నప్పటికీ క్రీడల పట్ల వీల్ చైర్ క్రికెట్ టీం ఉత్సాహం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు.
ఈ పోటీల్లో మొదటి మ్యాచ్ గా ఆంధ్రబి తెలంగాణ వీల్ చైర్ క్రికెట్ జ ట్ల మధ్య పోటీ ప్రారంభమైంది.
ఈ పోటీలను ఆంధ్ర వికలాంగుల క్రికెట్ అసోసియేషన్ తరపున నిర్వహిస్తున్నామని, ఏపీ దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ తరపున పాల్గొన్న చైర్మన్ సురవరపు సుబ్బారావు తెలిపారు.
ఈ కార్యక్రమంలో దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్ సభ్యులు ఎడ్లపల్లి సూర్యనారాయణ, నోడెక్స్ సంస్థ ప్రతినిధులు, ఆ వెన్యూ ఎ రినా క్రికెట్ సీఈవో ఎం వెంకటరమణ శ్రీకాకుళం వీల్ చైర్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టిన కిరణ్, ఉపాధ్యక్షులు జిపి నాయుడును పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులు

# సమస్యలు పరిష్కారించాలి

- **ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ధర్నా**
- **ఈనెల 25, 26 తేదీ లలో నిరహర దీక్షలు**
- **మార్చి 2 న చలో విజయవాడ కార్యక్రమం**
- **జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగశేషు**




**అనకాపల్లి, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి దశల వారీగా పోరాట బాట పడుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగశేషు అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు సోమవారం ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగశేషు మాట్లాడుతూ ఈనెల 25 , 26 తేదీ లలో రిలే నిరాహార దీక్షలు, మార్చి 2 న చలో విజయవాడ కార్యక్రమం చేపడుతున్నందుకు సంబంధిత అధికారులకు సిడిపిఓ లకి ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అంద చేయడమైంది. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగ శేషు, ప్రాజెక్ట్ కార్యదర్శి ఎన్ వరలక్ష్మి, అధ్యక్షులు కృష్ణవేణి, కాసులమ్మ, తనుజ, విజయ, భవాని, వరలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి లకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలన్నారు. మే నెల వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్ లోఉన్న 18, 10 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి నేమ్స్ సెంట్రల్ గా మార్చాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, అంగన్వాడి ఉద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పెర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కోటిన్నర గంజాయి స్వాధీనం

**- బడా స్మగ్లర్ హరిబాబు అరెస్ట్ మరో ఇద్దరు పరార్**





**నాతవరం ఫిబ్రవరి23( మనసులో మాట)..** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామం సమీపంలో 168 కేజీల గంజాయి స్వాధీనం... విలువ కోటి 19 లక్షలు.... రెండు బొలెరో వాహనాలు, ఒక కారు, ఒక మోటార్ సైకిల్ , 9 సెల్ ఫోన్లు స్వాధీనం..... నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాస్ నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశం నందు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండలం వెదురుపల్లి వద్ద ముందుగా అందిన సమాచారం మేరకు నలుగురు ముద్దాయిలను నిన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేడీపేట ఎస్సై ఋషికేశ్వరరావు అందించిన సమాచారం మేరకు నాతవరం ఎస్సై తారకేశ్వర రావు ఆధ్వర్యంలో సిబ్బంది మాటువేసి చాకచక్యంగా పట్టుకున్నారు. వీరు బొలెరో వాహనంలో సీక్రెట్ గా అరలు ఏర్పాటు చేసి గంజాయి లోడ్ చేసి కూరగాయల లోడ్ తో సదరు గంజాయిని తమిళనాడు తీసుకుని వెళ్తుండగా పట్టుపడ్డారు. ముద్దాయిలు 168 కేజీల గంజాయిని 80 ప్యాకెట్లలో ప్యాక్ చేసి ఒక్కో ప్యాకెట్లు రెండు పాయింట్ల కేజీల చొప్పున గంజాయి ప్యాకింగ్ చేసి ఎవరికీ కనపడకుండా ఒక బొలెరో వాహనంలో 84 కేజీలు 40 ప్యాకెట్స్ రెండో 84 కేజీలు 40 ప్యాకెట్లు చొప్పున బులోరా వ్యాన్లో సీక్రెట్ లో పెట్టి తరలిస్తున్నారు. పైలట్ గా మోటార్ సైకిల్ పైన ఒక వ్యక్తి ముందుగా వెళుతూ ఉండగా వీరు వద్ద నుండి గంజాయిని బొలెరో వాహనాలు రెండిటిని,ఒక మోటార్ సైకిల్ , 9 సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు.... జిల్లా ఎస్పీ తుసున్ సిన్హా నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ, నాతవరం ఎస్ఐ తారకేశ్వర రావు, కేడీపేట ఎస్సై ఋషికేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, కానిస్టేబుల్ సత్యనారాయణ, మహేష్, రామకృష్ణ, సహదేవుడు, వరహాలను ప్రత్యేకంగా అభినందించారు అని తెలియజేశారు.

# అనకాపల్లిలో కాంగ్రెస్ పార్టీ అనుచిత చర్యలకు నిరసనగా ధర్నా

**-జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓరుగంటి నాగమణి**



అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 23 (మనసులో మాట): దేశ రాజధాని ఢిల్లీలో మోదీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మిట్ ను భగ్నం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన అనుచిత చర్యలకు నిరసిస్తూ మంగళవారం ఉదయం 10 గంటలకు నెహ్రూచౌక్ కూడలిలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఓరిగంటి నాగమణి వెల్లడించారు. సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. ప్రపంచమంతా చర్చిస్తున్న ఏ వన్ టెక్నాలజీ ని అందిపుచ్చుకోవడానికి అందరికంటే ముందుగా దేశంలో అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో మోడీజీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. అంతర్జాతీయ కార్యక్రమంలో ప్రపంచంలో పేరెందున కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు అన్నారు. వారి అందరి ముందు దేశ పరువు తీయడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ చర్యలను తప్పుపడుతూ ధర్నా కార్యక్రమం ఉంటుందని బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ మోర్చాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలు మేరకు నిర్వహించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు పాల్గొంటారన్నారు.



## బూరుగుపాలెంలో నిలిచిన ఉపాధి హామీ పనులు కలెక్టర్‌కు వినతిపత్రం

**మాకవరపాలెం ఫిబ్రవరి 23(మనసులో మాట)..** వైసిపి రాష్ట్ర వలంటీర్ వింగ్ జాయింట్ సెక్రటరీ భీమిరెడ్డి గోవిందరావు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మాకవరపాలెం మండలం పరిధిలోని బూరుగుపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన ఫిర్యాదు చేశారు.

గత ఏడాది జూన్ నెల నుంచి గ్రామంలో ఒక్క ఉపాధి పని కూడా ప్రారంభం కాలేదని, పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. పనులు లేక ఉపాధి శ్రామికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కుటుంబాలు రోజువారీ అవసరాలు తీర్చుకోవడానికి కష్టాలు పడుతున్నాయని గోవిందరావు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ పథకం లక్ష్యం గ్రామీణ పేదలకు నిరంతర ఉపాధి కల్పించడమేనని, కానీ బూరుగుపాలెంలో పరిస్థితి పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన విమర్శించారు. సంబంధిత అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, వెంటనే ఉపాధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ మహిళ ఉద్యోగులకు ఉచిత బస్సు సౌకర్యం తొలగించాలి


**దళిత కులాల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మామిడి నూకరాజు**



అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 23 (మనసులో మాట): కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితముగా తిరగడం కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం ఆర్థిక భారం పెరుగుతుందని దళిత సంఘాల సంక్షేమ సేవ సంఘం జిల్లా కన్వీనర్ మామిడి నూకరాజు అన్నారు. సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. లక్షలు, వేళల్లో జీతాలు తీసుకుంటున్న మహిళా ఉద్యోగులకు ఉచిత బస్ సౌకర్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. వెంటనే ఉచిత బస్సు సౌకర్యం తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎవరికైనా ఉచిత బస్సు సౌకర్యం తమ ఊరు నుండి 10 కిలోమీటర్ల దూరం వెళ్లి, మరల తమ ఊరికి రావడం వరకు మాత్రమే అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా తిరగడం వల్ల ప్రజలమీద ఆర్థిక భారం పడుతుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం విద్యార్థులు, దివ్యాంగులు,వృద్ధులకు మాత్రమే అమలు చేయాలని ఆయన కోరారు. పాస్ లు తీసుకోవాలని అనే నిబంధన విధించాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం ప్రజా ధనాన్ని దుర్వినియోగం జరిగిందా కూటమి ప్రభుత్వం చూడాలన్నారు.

## ప్రతిభ విద్యాలయం విద్యార్థి హర్షిని కి

# ఏఐ టెక్నాలజీ లో ఇంటెల్ సంస్థ గుర్తింపు




**సబ్బవరం , ఫిబ్రవరి 23, మనసులో మాట:** ఈనెల 16 న నుంచి ఢిల్లీలో గల భారత్ భవన్లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మేట్ లో సబ్బవరం ప్రతిభ విద్యాలయం విద్యార్థిని హర్షిత దొడ్డి తయారు చేసిన ప్రాజెక్ట్ ను ఇంటెల్ సంస్థ గుర్తింపు పొందింద ని ఈ పాఠశాల కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమ పాఠశాలలో ఏర్పాటుచేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్ మెంటర్ రాజశేఖర్ సారుద్యంలో నూతన సాంకేతిక విధానాలపై నిర్వహిస్తున్న ఏఐ ప్రాధాన్యత అంశంగా "ఉమెన్ డ్రస్ మేకింగ్ లో టెన్త్ విద్యార్థి హర్షిత తయారుచేసిన ప్రాజెక్టు ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమెట్ కు ఎంపిక కావడంతో ఈ నెల 16 న బిల్ గేట్స్ ముఖ్య అతిథిగా పాల్గొని సబ్మిట్ కు హాజరు కావలసిందిగా కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి ఆహ్వానం అందిన సంగతి తెలిసిందే.

ఆ సమ్మిట్ కు హాజరైన హర్షిత ఢిల్లీలో ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఇంటెల్ సంస్థ కు నచ్చి అభినందించిందని, ఆ సదస్సులో సర్టిఫికెట్ ఇవ్వటంతో పాటు, హర్షిత ప్రాజెక్టు విషయంలో దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చింది అన్నారు.

ఇక్కడి తమ పాఠశాలలో విద్యార్థులను ఇన్నోవేషన్ స్థాయిలో తయారు చేస్తున్న మెంటల్ రాజశేఖర్ ను ఆదిరెడ్డి రమణ అభినందించారు.

మెంటల్ రాజశేఖర్ మాట్లాడుతూ సాంకేతికపరమైన మార్పులకు అనుగుణంగా ఇక్కడి ప్రతిభావిద్యాలయం యాజమాన్యం విద్యార్థులకు తగిన ప్రోత్సాహం ఇవ్వటం, తాము నూతన ప్రాజెక్టుల ఎంపికకు ఎంతో తోడ్పడుతోందని శుభాకాంక్షలు తెలిపారు.

ఢిల్లీలో జరిగిన ఏఐ సమెట్ లో ఇంటెల్ సంస్థ తన ప్రాజెక్టును అభినందించిన తీరు, భవిష్యత్తులో తాను మరింత కొత్త ఆలోచనలు ప్రాజెక్టులకు దోహద పడేలాగా ఉందని విద్యార్థి హర్షిత పేర్కొన్నారు. తన తల్లిదండ్రులు ప్రోత్సాహం పాఠశాల యాజమాన్యం తోడ్పాటు ఎంతగానో తనకు ఈ ప్రాజెక్టు తయారు చేయడంలో సహాయపడ్డాయని గుర్తు చేసుకున్నారు.

అనంతరం ఇ క్కడ అటల్ టింకరింగ్ ల్యాబ్ లో కొత్తగా తయారవుతున్న ప్రాజెక్టుల గురించి కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ వీడియా కు వివరించారు.

అందులో వ్యవసాయానికి సంబంధించిన నూతన టెక్నాలజీ నిర్మాణం, అందులకు ఉపయోగపడే ముందు వస్తువులు గుర్తించే పరికరం, కంటి చూపుకు సహకరించే మరో పరికరం లాంటి ప్రాజెక్టులను విద్యార్థుల కొత్త బృందం తయారు చేసి సరికొత్త ప్రయోగాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో విద్యాలయం డైరెక్టర్ శరత్ తేజ, ఎడ్మిస్ట్రేస్ కనక మహాలక్ష్మి, పీఈటి , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళిత రైతుల ఆవేదన భూమి వివాదంపై కలెక్టర్‌ను ఆశ్రయించిన ముగ్గురు రైతులు




**మాకవరపాలెం, ఫిబ్రవరి 23 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం పరిధిలోని రాచపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన ముగ్గురు దళిత రైతులు తమ పూర్వీకుల నుంచి సాగుచేస్తున్న జరాయితీ భూమిపై అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు.

ఎర్రకన్నపాలెం గ్రామానికి చెందిన రావాడ సన్యాసిరావు, రావాడ గోవిందరావు, గుడాల అప్పారావు అనే రైతులు సర్వే నంబర్ 566-1-ూ2లో సుమారు 2.85 ఎకరాలు సుమారు రైతులు ఒక ఒక్కరికి 0. 95 సెంట్ల చొప్పున నాలుగు తరాలుగా భూమిని సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ భూమిలో గత 60 ఏళ్లుగా జీడి, మామిడి తోటలు ఉన్నాయని, 40 ఏళ్ల క్రితం ఇందిరా పథకం కింద నేలబావి మంజూరై ప్రభుత్వ నిధులతో విద్యుత్ సదుపాయం కల్పించబడిందని వివరించారు. గత 15 ఏళ్లుగా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని వ్యవసాయం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

అయితే 2025 మార్చిలో రాచపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తమకు తెలియకుండా భూమి వివరాలను ఆన్లైన్ రికార్డుల్లో మార్పు చేసుకున్నారని ఆరోపించారు. బ్యాంకు రుణ చెల్లింపుల సందర్భంలో భూమి తమ పేరులో లేదని తెలిసి షాక్‌కు గురయ్యామని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులను సంప్రదించగా తప్పిదం జరిగిందని అంగీకరించి, భూమిని కొత్త సర్వే నంబర్ 566-1ూ-1దీగా మార్చి మళ్లీ తమ పేర్లపై నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ విషయంపై ప్రత్యర్థులు నర్సీపట్నం ఆర్డీవో కోర్టులో కేసు వేయడంతో నోటీసులు అందాయని రైతులు తెలిపారు. విచారణకు హాజరుకావడానికి వెళుతుండగా తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వో అడ్డుకుని రికార్డులు తీసుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అనంతరం ఆర్డీవో సమక్షంలో విచారణకు హాజరై, భూమిపై అధికారులతో సర్వే నిర్వహించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఇక పరిశ్రమల ఏర్పాటుకు ప్రతిపాదిత సర్వే నంబర్ 737కు ఆనుకుని తమ భూమి ఉండటంతో కొందరు అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెస్తున్నారని, ఆక్రమణదారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

తరతరాలుగా సాగుచేస్తున్న జరాయితీ భూమిని రక్షించాలని, తక్షణ సర్వే నిర్వహించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను వారు వేడుకున్నారు. న్యాయం జరగకపోతే తీవ్ర నిర్ణయాలకు దిగాల్సి వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బొంతరమణ మరియు రైతులు కలిసి ఆవేదన వ్యక్తం చేశారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపే జయంగా పనిచేయాలి

**- ముఖ్య నాయకుల సమావేశంలో ప్రగడ**



**అచ్యుతాపురం ఫిబ్రవరి 23 మనసులో మాట..** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మన యువ నాయకులు , యువగళం రథసారథి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రాంబిల్లి మండలం లాలం కోడూరు పంచాయతీ లో సీతాపాలెం గ్రామంలో ఏర్పాటు కాబోతున్న బ్లూజెట్ పరిశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈనెల 28వ తేదీన విచ్చేయుచున్నారని, ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని, కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలుగుదేశం పార్టీ జిల్లా అనుబంధ కమిటీలను ఈ వారం రోజుల్లో పూర్తిచేసి, తెలుగుదేశం పార్టీ నీ ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ విధి విధానాలు వివరించాలని, తెలుగుదేశం పార్టీ మరింత బలంగా తయారు చేసేందుకు మరియు స్థానిక సంస్థలలో గెలిపియంగా పనిచేసేందుకు అధిష్టానం ఆదేశాల ప్రకారం గ్రామాల్లో పర్యటన చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ పటిష్టంగా చేసేందుకు ఏర్పాటుచే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, గొర్లి శివన్నారాయణ మూర్తి, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా కమిటీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్లు, ప్రధాన కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో హిందూ దేవాలయాల

# దాడులపై విచారణ చేయాలి

**- ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి బిజెపి శ్రేణులు డిమాండ్**




**అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో దేవాలయాలపై జరిగిన దాడులపై విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. జనతా వారధి కార్యక్రమ ఇంచార్జ్ గొర్లె రాము నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి హయాంలో హిందూ దేవాలయ పై తరచూ దాడులు జరిగాయని ఆయన ఆరోపించారు. అంతర్వేది లక్ష్మి నరసింహ స్వాముల వారి రథమును తగలబెట్టడం, ద్రాక్షారామం భీమేశ్వర స్వామి గుడి అలాగే కాకినాడ పరిసర ప్రాంతాలలో హిందూ దేవాలయాలపై వరుస దాడులు జరిగాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండగా 130 హిందూ దేవాలయాలు, ఆధ్యాత్మిక సంస్థలపై దాడులు జరిగాయని వాటిపై విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో వారు డిమాండ్ చేశారు. అలాగే జనతా వారధి కార్యక్రమంలో వృద్ధాప్య పింఛన్లు, వితంతు పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రెవిన్యూ, ఇతర విభాగాల సమస్యలతో వచ్చిన ప్రజలకు అర్జీలు రాసి, వాటిని జిల్లా కలెక్టర్ కు వేరువేరుగా వివరించి, త్వరితగతిన పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో జనతా వారధి కో-కన్వీనర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, మాడుగుల మండల అధ్యక్షులు స్వామి, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు రాజశేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వార్డు అభివృద్ధి పనులు పరిశీలన

**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 23..** నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి లో జీవీఎంసీ ఇ ఇ రాయల్ బాబుతో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ పర్యటించడం జరిగింది. ముస్లీం వీధి లో ఉన్న కల్వర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో జరుగుతున్న పనులను ఓపెన్ షెడ్లు, సామాజిక భవనాలు, మరియు పార్కులు అభివృద్ధి జరగాలిసిన పనులకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించాలని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్న విశాఖ నగరంలో 87 వ వార్డును అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఇ మహాలక్ష్మి. కమ్యూనిటీ జయ శ్రీ. వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు, రాజన్ రాజు, అశోక్ రాజు,సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 13 లక్షల రూపాయలతో చెరువు కాలువ సిసి రోడ్డు ఏర్పాటు

**భూమి పూజ నిర్వహిస్తున్న కూటమి నేతలు టెక్కలి పరశురాం, బొడ్డేడ అప్పలనాయుడు**



**మునగపాక, ఫిబ్రవరి 23, మనసులో మాట..** మునగపాక చెరువు కాలువ సంబంధించి సిసి రోడ్ సత్తెమ్మ తల్లి గుడి నుండివెలగా వెంకట అప్పారావు పాకాల వద్దకు సిసి రోడ్డు వేయుటకు 13 లక్షల రూపాయలు సుందరపు విజయ్ కుమార్ ఆశీస్సులతో పెట్టడం జరిగిందినీ, ఈ యొక్క గ్రాండ్ బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఈ పనుల్లో నిర్వహించడం జరుగుతుందని, నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కు బొడ్డేడ అప్పలనాయుడు అభినందనలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనసేన టెక్కలి పరశురాం కాండ్రేకుల సంధ్య, దాడి ముసలి నాయుడు, ఆడారి గణేష్, ఆడారి శ్రీకాంత్ మరియు చెరువుకాల రైతులు పాల్గొనడం జరిగింది.

## వైసిపి సీనియర్ నాయకులు దివంగత సిరసపల్లి రమణ కుటుంబ సభ్యులను పరామర్శించిన కరణం ధర్మశ్రీ



**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మనసులో మాట..** మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ గారు ఈరోజు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో నిర్వహించిన స్వర్గీయులు సిరసపల్లి రమణ (వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు) పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, మరణించిన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేశమశెట్టి శంకరరావు, ఎంపీపీ కోన బుజ్జి, సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మీ రాము, భీముని వెంకటేశ్వరావు, కో-ఆప్షన్ సభ్యుడు నర్మల కుమార్, జెడ్పీటీసీ లాలం రాంబాబు సిరసపల్లి సత్యనారాయణ,సిరసపల్లి రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణంలో భాగస్వామ్యమైన వారందరికీ ధన్యవాదాలు

**- రెండు గ్రామాల కమిటీలను అభినందించిన సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు**



**మునగపాక, ఫిబ్రవరి 23, మనసులో మాట..** మండలంలోని తోటాడ త్రిమూర్తుల ఆలయం సమీపంలో నూతనశీగా నిర్మించిన శ్రీ మరిడిమాంబ ఆలయం ప్రారంభోత్సవం,విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా జరగడం పట్ల సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. రెండు గ్రామాల కమిటీలు సమన్వయంతో పనిచేసి అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసారని,సమన్వయ కర్తగా తనను నియమించి వేడుకల నిర్వహణలో భాగస్వామ్యం చేసి ప్రతి ఒక్కరినీ సన్మానించే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ వేడుక జాతరను తలపించిందని ఇంత పెద్ద సంఖ్యలో అమ్మవారికి దర్శించుకునేందుకు రావటం చూడటానికి రెండు కళ్ళు చాల్లేదని అన్నారు. ఆలయ నిర్మాణంలో దాతల సహకారం మరువలేనిది పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల కమిటీలు సర్పంచ్ దంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి భక్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ), ఫిబ్రవరి 23 : జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కె.ఎల్. పురంలోని శ్రీ లక్ష్మీగణపతి జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న గదులను సందర్శించి, వారికి కల్పించిన వసతులపై అధికారులను ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎక్కడా అవకాశం లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఏవైనా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.

# తమ్మయ్యపేట గ్రామంలో తాగునీటి ఇక్కట్లు

## శ్మశానం వద్ద ఉన్న బోరే గతి... ఇప్పటికైన తాగునీటి సమస్యను తీర్చాలని జిల్లా అధికారులకు విన్నవించుకుంటున్న ప్రజలు.



**అచ్యుతాపురం ఫిబ్రవరి 23 మనసులో మాట.** అచ్యుతాపురం మండలం దొప్పర్ల పంచాయతీ సివారు తమ్మయ్యపేట గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామస్థులు తాగునీటికి ఎదుర్కొంటున్న కష్టాలు అత్యంత దుర్భరంగా ఉన్నాయి. గ్రామంలో ప్రధాన నీటి కష్టాల కారణంగా కిలోమీటరు దూరంలోని శ్మశానం సమీపంలో ఉన్న చేతి బోరు ద్వారా నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాల దహనం సమయంలో కూడా తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవడం స్థానికులకు తీవ్రమైన సమస్యగా మారింది. మహిళలు, వృద్ధులు నీటి కోసం కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వేసవి కాలంలో పరిస్థితులు మరింత కఠినమవుతాయని, కావున తక్షణమే అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు. దీనిపై దొప్పర్ల వైసీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బండారు రమణ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా గ్రామంలో నీటి సమస్య కొనసాగుతోందని. గత సర్పంచ్ ఎన్నికల సమయంలో సొంత నిధుల ద్వారా 1000 లీటర్ల ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రతీ రోజూ నీటిని అందించారని చెప్పారు. ఆ సమస్యను అప్పటి ఎమ్మెల్యే కన్నబాబురాజు దృష్టికి తీసుకెళ్లడం వల్ల ఎంపీపీ నిధుల ద్వారా రూ.2.20 లక్షలతో బోర్వెల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే గత రెండు నెలల క్రితం విద్యుత్ శాఖ అధికారులు బోర్వెల్ ప్యాసల్ బోర్డును తీసుకెళ్ళడంతో మళ్లీ గ్రామంలో నీటి సమస్య మొదలైందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాక్సైట్ తవ్వకాలపై అసెంబ్లీలో వైఖరి ప్రకటించాలి

## - ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్



**పాడేరు రూరల్ ఫిబ్రవరి 23 మనసులో మాట..** ఆదివాసీ గిరిజన సంఘం విశాఖ జిల్లా ఆధ్వర్యంలో కంచరపాలెంలోని బొట్ట నర్సింగరావు భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో బాక్సైట్ తవ్వకాల అంశంపై కీలక తీర్మానాలు ఆమోదించబడ్డాయి. జిల్లా అధ్యక్షుడు కె. చిన్నం నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర తీర్మానం ప్రవేశపెట్టగా, జిల్లా కార్యదర్శి జి.వి. రమణమూర్తి బలపరచారు. పాల్గొన్న ఆదివాసీ, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించాయి.

అరకుచింతపల్లి అటవీ ప్రాంతంలోని చింతపల్లి, సప్పర్ల, అనంతగిరి, గుర్తేడు, గూడెం, కాటంరాజ్ కొండలలో సుమారు 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయని, ఏపీఎండీసీ పేరిట లీజులు మంజూరు చేసి మైనింగ్ పునఃప్రారంభానికి సిఫారసులు జరిగాయని పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర క్రిటికల్ మినరల్స్ పాలసీ (సీఎంసీ)లో బాక్సైట్, బీచ్ సాండ్ మైనింగ్ చేర్చడం, బీచ్ సాండ్ మైనింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ కంపెనీలకు బాక్సైట్ మైనింగ్ అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు, 60 వేల ఉద్యోగాల ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని విమర్శించారు.

గతంలో జిందాల్, రక్‌అల్ఖైమాతో కుదిరిన ఒప్పందాలలో లోపాలు బయటపడ్డాయని, సీ ఏ జీ నివేదికలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమైనట్లు తెలిపారు. 2015లో జారీ చేసిన జి.ఓ. 97 ద్వారా 1,212 హెక్టార్ల అటవీ భూములకు అనుమతులు ఇచ్చినా, ఆదివాసీల ఉద్యమాల వల్ల 2019లో లీజులు రద్దు అయ్యాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ ప్రైవేటు దేవలపర్లతో 90:10 నిష్పత్తిలో మైనింగ్ చేపట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

బాక్సైట్ తవ్వకాల వల్ల అడవులు నాశనం అవడం, పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, నీటి కాలుష్యం పెరగడం, కాఫీ తోటలు, వ్యవసాయం, అటవీ ఉత్పత్తులపై ఆధారపడ్డ ఆదివాసీల జీవనోపాధి నష్టపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్2006, పీఈఎస్ఏ చట్టాల ప్రకారం గ్రామ సభల అనుమతి తప్పనిసరి అని గుర్తుచేశారు.

అలాగే ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని, రిజర్వేషన్ అమలు చేసిన తరువాతే జనరల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సలహా మండలి (టీఏసీ)లో బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ఆదివాసీ ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు.

ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం, పర్యావరణ రక్షణ కోసం అవసరమైతే ఉద్యమాలకు సిద్ధమని నాయకులు హెచ్చరించారు. బాక్సైట్ తవ్వకాలపై ఏ అనుమతులు ఇవ్వలేదని ఏపీఎండీసీ, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వివరణ ఇవ్వాల్సి వచ్చిందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా ప్రకటించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది.

# దామోదరం సజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ లో విఐఎస్ ప్రీ-మూట్





**సబ్బవరం, ఫిబ్రవరి 23, మనసులో మాట:** దామోదరం సజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ విఎస్ ప్రీ-మూట్ యొక్క 2వ ఎడిషన్ 2026 ఫిబ్రవరి 20 నుండి 22 వరకు ఆర్బిట్రేషన్ మీదదామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం లో నిర్వహించబడిన ఈ పోటీ ఆదివారం రాత్రి వరకు నిర్వహించడం జరిగింది. విల్లెం సి. విస్ ఇంటర్నేషనల్ కమర్షియల్ ఆర్బిట్రేషన్ మూట్ (విస్ మూట్) అనేది అంతర్జాతీయ వాణిజ్య చట్టం మరియు మధ్యవర్తిత్వంపై దృష్టి సారించే న్యాయ విద్యార్థుల కోసం ప్రపంచంలోనే ప్రధాన వార్షిక పోటీ. ఆస్ట్రియాలోని వియన్నాలో జరిగే ఇది అంతర్జాతీయ వ్యాపార వివాదాల మీద జరిగే పోటీలకు సన్నాహక పోటీల్లో భాగంగా విశ్-ప్రీ మూట్ ( మాదిరి కోర్ట్ ) ను రెండోసారి దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం నిర్వహించింది. దేశం లో ఈ పోటీ ని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం మాత్రమే నిర్వహిస్తుంది. ఈ పోటీ లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ లా యూనివర్సిటీ ల నుండి 20 జట్లు పాల్గొన్నారు. మూడు రోజులు జరిగిన ఈ పోటీలలో , వ్యూహాత్మక ఆలోచన మరియు అంతర్జాతీయ వాణిజ్య మధ్యవర్తిత్వంతో లోతైన విశ్లేషణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమము కు ముఖ్య అతిధిగా విచ్చేసి, ఫైనల్ రౌండ్ పోటీ కి న్యాయ మూర్తి గా వ్యవహరించిన గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ చీ. హరినాథ్ గారు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయవిశ్వవిద్యాలయం మధ్య ర్వర్తితవ్యంను సబ్జెక్టు తో విఎస్ ప్రీ మూట నిర్వహించడం ఏంతో మంచి నిర్ణయమని అంటూ, విశ్వవిద్యాలయ ఉపకులపతి సూర్య ప్రకాష్ రావు ను అభినందించారు. ఫైనల్ రౌండ్ లో పోటీపడిన రెండు టీములు కూడా చాలా పోటీ తత్వం ప్రదర్శించారని, విద్యార్థులు ఈ దశ నుంచే నేటి సమాజంలో ఏంతో ప్రాముఖ్యత కల్గిన మధ్యవర్తిత్వాన్ని మీద మాదిరి కోర్ట్ పోటీలలో పాల్గొనడం అందులో పాల్గొని అత్యున్నతమైన ప్రదర్శన ఇవ్వడం ఎంతో సంతోషపరిచిందని, అలాగే , నేటి పరిస్థితుల్లో మధ్యవర్తిత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలుపుతూ విద్యార్థులు ఈ మధ్యవర్తిత్వాన్ని సాధనం చేసి దానిలో నిపుణత సాధించి మధ్యవర్తిత్తులు ఉన్న లోటును తీర్చడానికి కృషి చేయగలరని ఆశించారు. అంతే కాకుండా ఈ సందర్భంగా ఆయన దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న వివిధ విశ్వవిద్యాలయం పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, పోటీలో గెలిచామా లేదా అన్నది ముఖ్యమైనది కాదని, పోటీలో పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సూర్యప్రకాస రావు మాట్లాడుతూ నేడున్న పరిస్థితుల్లో మధ్యవర్తిత్వాన్ని ఒక ముఖ్యమైన సబ్జెక్టుగా విశ్వవిద్యాలయం లో అభివృద్ధి చేయాలని చూస్తున్నామని అందుకు తగ్గట్టుగానే విద్యార్థులకు తగిన శిక్షణ లభించేందుకు విశ్వవిద్యాలయంలో అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే డి.ఎస్.ఎన్.యు విశ్-ప్రీ మూట కూడా మధ్యవర్తిత్వం సబ్జెక్టుగా నిర్వహిస్తున్నామని రాబోయే రోజుల్లో ఒక ప్రత్యేకమైన మధ్య వర్తిత్వ పరిశోధన కేంద్రాన్ని విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలుపుతూ విద్యార్థులు ఈ అవకాశంను సద్వినియోగపరచుకొని మధ్యవర్తిత్వంలో నిపుణుల పొందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం చివరిలో జస్టిస్ హరినాథ్ గారు ఈ మాదిరి కోర్ట్ లో విజేతలైన రామ్ మోనోహార్ లోహియా నేషనల్ లా విద్యార్థులకు, మరియు ద్వితీయ స్థానం పొందిన జిందాల్ గ్లోబల్ స్కూల్ వారికీ ట్రోఫీలను, మరియు సర్టిఫికెట్ లను అందజేశారు. దువా అసోసియేట్స్ భాగస్వామి శ్రీ గణేష్ చందు మరియు అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ ఇన్సావిజియన్ మరియు సింగపూర్ అరేబిట్రరోర్ నవీన్ అహుజ మరియు ఇతర అంతర్జాతీయ మధ్యవర్తిత్వ నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఇంచార్జ్ డాక్టర్ విశ్వచంద్రనాథ్ మాదాసు ఫ్యాకల్టీ చైర్ పర్సన్ డాక్టర్ పి జోగినాయుడు ఇతర అధ్యాపకులు మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ లబ్ధిదారుల సమస్య పై 27న చలో ఐటిడిఏ జయప్రదం చేయండి

## - ఆదివాసీ గిరిజన సంఘం



**అరకులోయ, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినపిఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులకు సత్వరబకాయి బిల్లులు చెల్లించాలని అలాగే కూటమి ప్రభుత్వం అదనంగా పెంచిన లక్ష రూపాయలు వెంటనే లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని అరకులోయ మండలం చినలబుడు పంచాయితీ గొందివలస గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27 న చలో ఐటిడిఏ పాడేరు కార్యక్రమం విజయవంతం చెయ్యాలని కరపత్రాలు విడుదల చేసినఅనంతరం కరపత్రాలు పంపిణీచేపట్టారు. ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు తుడుం క్లస్టర్ పెసా కార్యదర్శి ముసిరి మల్లన్న మాట్లాడుతూ పివిటిజి లకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం జన్మన్ హౌసింగ్ ఇల్లులు మంజూరు చేసిందని ఇల్లులు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించడం లేదనిరాష్ట్రప్రభుత్వంపీవీటీజీలకు అదనంగాలక్ష రూపాయలు పెంచినట్లు ప్రకటించి సంవత్సరం గడుస్తున్నా నేటికీ లబ్ధిదారుల ఖాతాలో జమ కాలేదని గ్రామీణ ఉపాధి హామీ ద్వారా ఇవ్వాల్సిన 29 వేలు ఇవ్వాలని పిఎం జన్మన్ పీవీటీజీగ్రామాలకు 12 రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పిఎం జన్మన్ ఇల్లులకు 10 లక్షలు యూనిట్ ధర పెంచాలని 2.0 సర్వే చేసిన ఆదివాసులకు ఇల్లులు మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించాలని ఈ నెల 27 న పిఎం జన్మన్ లబ్ధిదారులు ఆదివాసులు పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కొర్ర. సుబ్బారావు, కొర్ర .రాజు, గెమ్మెలి .బుజ్జి బాబు, ముసిరి ముసిరి.అప్పన్న పాల్గొన్నారు.



## స్వర్గీయ బిలా లక్ష్మణరావు టిడిపి కి అందించిన

# సేవలు శిరస్మరణీయం

## అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు

**మునగపాక, ఫిబ్రవరి 23, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా మునగపాక గ్రామం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బిలలక్ష్మణరావు వర్ధంతి కార్యక్రమం లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుసంతాపసభ లో మాట్లాడుతూ బిల లక్ష్మణరావు ఎలమంచిలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకు, అన్నివేళలా అండగా నిలిచి,కూటమి ప్రభుత్వం లో తెలుగుదేశం పార్టీకి వారు చేసిన సేవలను గుర్తించి వారి భార్య బీల స్రవంతి కి ఆంధ్రప్రదేశ్ లో ఎంతో గుర్తింపూ పొందిన దేవాలయం శ్రీ కాళహస్తి బోర్డు డైరెక్టర్ గా నియమించిన కొంత కాలం లోనే లక్ష్మణ్ రావు బస్ ఆక్సిడెంట్ లో చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని తాపీ బాబు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎలమంచి నియోజకవర్గం టిడిపి పరిశీలకులు బొండా జగన్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర,రాంబల్లి టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు లాలం భరత్.ఏపి మాదిగకార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు అడారి మంజు,జిల్లా టీడీపీ కార్యదర్శి ఏ పి ఎం సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కాయల మురళి,వైస్ ఎంపీపీ వేగి గోపి,పీఏసీఎస్ చైర్మన్ సీదిరెడ్డి శ్రీనివాసరావు,పైలా గోపి,పిడి ప్రసాద్, ఉలింగల గోవిందా, మునగపాక పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నూకనరసింగరావు, యువనేత బొడ్డేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరఆంధ్ర కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో హేమ సుందర్



**చీడికాడ, ఫిబ్రవరి 23, (మనసులో మాట)..** మండలంలో జైతవరం గ్రామంలో, సోమవారం సాయంత్రం ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని, ఎంపీడీవో హమ సుందర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన చదువు నేర్చుకుంటున్న మహిళలను ఎలా చదువు చెప్తున్నారు అని ప్రశ్నలు అడిగే తెలుసుకున్నారు. అనంతరం కొంతమంది మహిళలను ప్రశ్నించారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క మహిళలు చదువుకోవాలని అన్నారు. పెన్షన్ ఇచ్చేటప్పుడు పెన్షన్ ఇచ్చేవారు మీతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో అక్షరాంధ్ర వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి చండా వెంకటేష్ గ్రామంలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# సచివాలయల్లో మహిళా పోలీసుల భూమిక కీలకం

## - అల్లూరి జిల్లా డిఎస్పి ఆర్. అభిషేక్



**అరకులోయ, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** నేరాల నియంత్రణ మరియు నేరాలపై ప్రజలలో సరియైన అవగాహన కల్పించడంలో సచివాలయాలు విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసుల భూమిక కీలకమని అల్లూరి జిల్లా డిఎస్పి ఆర్ అభిషేక్ అన్నారు.అరకులోయలో గల అక్షయ ఇన్ ఫంక్షన్ హాల్లో సోమవారం అరకులోయ సర్కిల్ పరిధిలోనిఅరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి మండలాలకు చెందిన మహిళా పోలీసులతో సమావేశాన్ని నిర్వహించారు. మహిళా పోలీసుల నిర్దేశించి డిఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసులు గ్రామంలో ఎక్కువగా ఉంటూ ప్రజల సమస్యను ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ హౌస్అధికారిదృష్టికిఎప్పటికప్పుడు తీసుకురావాలని ఎస్పీ ఆదేశించారు. అంతేకాకుండా గ్రామాల్లో నాటు సారా మరియు గంజాయి సాగు మరియు వినియోగంపై జరిగే నష్టాలపై ప్రజలకు సరియైన అర్థమయ్యే రీతిలోఅవగాహనకల్పించాలన్నారు.ఈకార్యక్రమంలో అరకులోయ సిఐ ఎల్. హిమగిరి, ఎస్సై జి గోపాలరావు పాల్గొన్నారు.

# అనకాపల్లి లో ఉద్యానవన రైతుల శిక్షణ

## ముఖ్య అతిధిగా హజరైన అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘ ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు



**అనకాపల్లి, ఫిబ్రవరి 23 (మనసు లో మాట):** అనకాపల్లి సౌత్ ఆవఖండవం లో సోమవారం ఉద్యానవన ఆధికారులు, శాస్త్రవేత్త లతో రైతుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధి అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘ ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఉద్యానవన ఆదికారిణి లావణ్య మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న కూరగాయలు, ఆకుకూరలు, టమోటా వంటి పంటలు సాగులో ఉన్న సమస్యలు వాటి పరిష్కారాలు వివరించారు. అలాగే ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అమలవుతున్న పథకాలు తెలిపారు. వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ చీడపీడల నివారణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయదారుల సంఘం ప్రతినిధులు పొలిమేర గొల్ల బాబు, కర్రీ గణేష్, కొణతాల ఉమామహేశ్వరరావు, బుద్ద లక్ష్మణరావు, రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆహార భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వాలు

## అనకాపల్లి జిల్లాలో పౌర సరఫరాల కేంద్రాలకు క్షేత్ర పర్యటనలు చేయాలి - రాష్ట్ర పౌర సరఫరాలు బోర్డు డైరెక్టర్ మాలకొండయ్య

అనకాపల్లి రూరల్, ఫిబ్రవరి 23 (మనసులో మాట): రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో అధిక ప్రాధాన్య ప్రభుత్వాలు ఇస్తున్నాయని రాష్ట్ర పౌర సరఫరాల బోర్డు డైరెక్టర్ వై మాలకొండయ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వి ఎల్ ఎం మూర్తి ని కలిసి జిల్లాలో అమలవుతున్న విధానం పై చర్చించారు. పేద ప్రజలకు అందవలసిన రేషన్ సక్రమంగాఅందుతున్నాయా, సమయాలు కచ్చితంగా పాటిస్తున్నారా, ధరలో కచ్చితంగా పాటిస్తున్నారా అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత నెలలో మిగిలిన సరుకులు, గోదాములలో నిలవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ డి ఎ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా లబ్ధిదారులు అందరికీ అదేలా సరియైన చర్యలు తీసుకోవాలని,గోదాములలో అవసరమైన సరుకులు నిల్వ ఉంచుకోవాలని,అన్ని కేంద్రాల్లో అన్ని కార్డులకుఅందేటట్టుచూడాలని ఆయన సూచించారు. అలాగే పౌరశాల శాఖ మేనేజరు, తదితది అధికారులను కూడా కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రదాన కార్యదర్శి బొడ్డేడనాగేశ్వరరావు,సీనియర్ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, తమరాన దాలినాయుడు తదితరులు అధికారిని కలిసిన వారిలో ఉన్నారు.





## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

- భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి
- పి జిఆర్.ఎస్ కు-175, రెవెన్యూ క్లినిక్ కు-256 అర్జీలు
- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, ఫిబ్రవరి 23(మనసు లో మాట):** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1 , 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ లు జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామ స్థాయి లలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల న్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారు నికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖ కు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితి ని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువు లోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 175, రెవిన్యూ క్లినిక్ లో 256 అర్జీలు మొత్తం 431 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, బి జె ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ఎ పి ఐ ఐ సి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, అనిత, సిపిఓ జి. రామారావు, డ్వామా, మెప్మా, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ పథక సంచాలకులు శిష్టు రవీంద్ర, కె సరోజినీ, సూర్య లక్ష్మి, శ్రీనివాస్, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**కోటవురట్ల (మనసులో మాట) ఫిబ్రవరి 23;** కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లి గ్రామంలో సోమవారం 10 సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మండల టీడీపీ అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ పెట్ల లింగన్నాయుడు శంకుస్థాపన చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత చొరవతో రహదారుల నిర్మాణానికి రూ.52 లక్షల మంజూరైనట్లు తెలిపారు. మండలంలో మౌలిక వసతి సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వివిధ గ్రామాల్లో రహదారుల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా హోం మంత్రి పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. పారిశుధ్యం పరిశుభ్రతపై అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

# భీమిలిలో వైఎస్ఆర్ సీపీ జెండా ఎగరవేస్తాం

### - మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట) ఫిబ్రవరి23:** భీమిలి నియోజకవర్గంలో రాబోయే ఏ ఎన్నికల్లోనైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి, జెండా ఎగరవేయడం ఖాయమని లివిజయనగరం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, జిల్లా జడ్పీ ఛైర్మన్ మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ధీమా వ్యక్తం చేశారు.

సోమవారం భీమిలి మండలం అవనాం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను అధ్యక్షతన జరిగిన మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుమార్తె కుమారి సిరి సహస్ర (సిరమ్మ) కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: గ్రామ కమిటీల బలోపేతం: పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని, వెంటనే గ్రామ కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రజల కోసం నిరంతర పోరాటం: "మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తాం.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన నిలబడి ప్రజలతో కలిసి పనిచేస్తాం" అని స్పష్టం చేశారు. అందుబాటులో ఉంటాను: భీమిలి నియోజకవర్గంలో అడుగుపెట్టిన నాటి నుండి తనను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ కమిటీలు పూర్తయిన వెంటనే తానే స్వయంగా ప్రతి గ్రామానికి వచ్చి ప్రతి కార్యకర్తను కలుస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు లేదా ఏ ఎన్నికలైనా భీమిలిలో వైఎస్ఆర్ సీపీ గెలుపు ఏకపక్షమేనని ఆయన గంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో..వైఎస్ఆర్సిపి సీఈసీ నెంబర్ మజ్జి వలస పెదబాబు గారు,భీమిలి మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను ఎంపీపీ వాసు రాజు మండల వైస్ ప్రెసిడెంట్ అప్పలస్వామి సీనియర్ నాయకులు కే.పి సత్యనారాయణ వెంకటరమణ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరకులోయ లో అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష



**అరకులోయ, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** అరకు లోయలో ఐ సి డి ఎస్ కార్యాలయం వద్ద సిఐటి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రిలే నిరాహార దీక్షను నిర్దేశించి సిఐటి మండల కార్యదర్శి జర్నీబగత్రం మాట్లాడుతూ అంగన్వాడి వ్యవస్థ పటిష్టం చేయాలని 42 రోజులపాటు సమ్మె నిర్వహిస్తున్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమ్మె చేస్తున్న శిబిరానికి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా 24, 23 తేదీల్లో నిరవధిక నిరసనదీక్షలు నిర్వహిస్తు న్నామన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అంగన్వాడీల గోడు వినిపించే నాధుడే కరువయ్యారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీల వేతనాలను పెంచాలని మినీ అంగన్వాడి సెంటర్లను ప్రధాన అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్త ఆయాల కు కనీస వేతనం పెంచకుండా పని భారం తో మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నా యన్నారు. అంతేకాకుండా అంగన్వాడీలకు రావలసిన బెనిఫిట్స్ రాకపోయినప్పటికీ కూడా పని ఒత్తిడి తట్టుకొని విధులను నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అప్పటి ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీ ప్రకారంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. అలా లేని పక్షాన అంగన్వాడీల జీతాలతో పాటు సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సిఐటి ఆధ్వర్యంలో ఆందోళన రిలే నిరాహార దీక్ష నిరసనలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు దుర్యానిర్మల,కొర్ర లక్ష్మి,పి గౌరమ్మ, కే సీత, టీ గౌరమ్మ, బి భాగ్యలక్ష్మి,పి లలితకుమారి, ఎస్ నాగమ్మ, ఎస్ శారద మరియు 200 మంది అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

# అనకాపల్లి నూకాంబిక అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పణ

### అనుమతి కోసం పద్మశాలి సంక్షేమ సంఘం దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను కు ధరఖాస్తు అందజేతే



**అనకాపల్లి, ఫిబ్రవరి 23 (మనసు లో మాట):** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు అనకాపల్లి నూకాంబిక అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం, ఉత్తరాంధ్ర పద్మశాలి సంఘం, జిల్లా పద్మశాలి సంఘం సంయుక్త అధ్వర్యంలో ఆదివారం దేవస్థాన కమిటీ ఛైర్మెన్ పీలా నాగ శ్రీను, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై. శ్రీధర్ లకు ధరఖాస్తులు అందజేయడం జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే నూకాంబిక అమ్మవారి పండగను రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం, ఉత్తరాంధ్ర పద్మశాలి సంఘం, అనకాపల్లి జిల్లా పద్మశాలి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 13 న నూకాంబిక అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించుటకు అమ్మవారి దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్, ఛైర్మన్ పీలా నాగ శ్రీను లకు దరఖాస్తు అందజేశారు. కాగా పద్మశాలీయులు అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించుటకు దేవస్థాన కార్యవర్గ సభ్యులు ఆమోదించడం జరిగింది. దీంతో ఈ ఏడాది రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. ముందుగా అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించే వారి పేర్లు, గోత్ర నామాలు తదితర వివరాలు పద్మశాలి సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డి ఈశ్వరరావు కు తెలియజేస్తే, ఆ వివరాలు అన్ని దేవస్థాన పాలకవర్గ సభ్యులకు అందజేయడం జరుగుతుందని సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పద్మశాలి సంక్షేమ సంఘ ప్రతినిధులు పొన్నగంటి అప్పారావు, ఆల్ ఇండియా ఖాదీ బోర్డు మాజీ సభ్యులు, బిజెపి నాయకులు, విశాఖపట్నం జివిఎంసి కోఆప్షన్ సభ్యురాలు, మాజీ భీమిలి చైర్ పర్సన్ కొప్పల ప్రభావతి, కొప్పల రమేష్, సింహాచలం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు సూరిశెట్టి సూరిబాబు , ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు పంపాన సత్యనారాయణ , ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డి ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు తిప్పాన అప్పారావు, అనకాపల్లి శ్రీ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ గెద్దం దివ్య తేజ, డాక్టర్ యామిని కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

### - జిల్లా రెవిన్యూ అధికారి ఇ.మురళి



**ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట )ఫిబ్రవరి 23:** పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో కార్యక్రమాలలో ప్రజలు అందించిన అర్జీలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఇ . మురళి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం లలో జిల్లా రెవిన్యూ అధికారి జె. మురళి, ఆర్ డి ఒ కీర్తి, ఇతర అధికారులు ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజలు అందజేసిన రెవెన్యూ మరియు ఇతర సమస్యల అర్జీలపై సంబంధిత జిల్లా, మండల అధికారులతో నేరుగా చర్చించి సమస్యల పరిష్కారానికి దిశా నిర్దేశం చేశారు. అధికారులు అర్జీదారులతో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జే. మురళి మాట్లాడుతూ అర్జీ దారులతో నేరుగా మాట్లాడి సమస్యల పంచుకోవడానికి చర్యలు తీసుకోవాలని, సమస్య పరిష్కారం కాకపోతే అర్జీలు రీఓపెన్ కాకుండా అందుకు కారణాలను వివరంగా తెలియజేయాలని తెలిపారు. అర్జీలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చదివి వివరాలను అజ్జీదారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎలమంచిలి పోస్టల్ డివిజన్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు



**రాంబిల్లి ఫిబ్రవరి 23 (మనస్సులో మాట)..** జాతీయస్థాయిలో అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పోస్టల్ సబ్ డివిజన్ నకు గుర్తింపు లభించింది భారత తపాలా శాఖ ఉత్తమ సేవలను గుర్తించి నా 10 స్థానాలలో ఎలమంచిలి సబ్ డివిజన్ కు నాలుగో స్థానం లభించింది. గ్రామీణ తపాలా బీమా, ఆర్ డి, టి డి, ఎం ఐ ఎస్, ఎస్ఎస్ ఏ, ఎస్ బి లక్ష్యంలోఉత్తమ సేవలు అందించినందుకు అచ్యుతాపురం మండలం దుత్తుతూరు (ఎలమంచిలి సబ్ డివిజన్) బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వీఎస్ విశ్వేశ్వరరావు నాకు గుర్తింపు లభించింది ఈ సందర్భంగా ఆదివారం గుంటూరులో జరిగిన గ్రామీణ డాక్ సేవ జి డి వో సమ్మేళనంలో ఆయనను కేంద్ర కమ్యూనికేషన్ శాఖ తపాలా మంత్రులు జ్యోతిరా ఆదిత్య సిందియా,పేయసాని చంద్రశేఖ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సన్మానించారు.



# అంగన్ వాడి కార్మికుల రిలే దీక్ష.

**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 23,(మనసులో మాట):**సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో సీఐటీయ అద్వర్యలో అంగన్వాడీ కార్మికులు సోమవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సూర్య నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం అయిన అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు.కనీస వేతనం రూ 26.వేలు చెల్లించి, మినివర్కర్ల కు.మెయిన్ వర్కర్లుగా మార్చాలన్నారు.వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేసి, గ్రాడ్యుటి అమలు చేయాలినీ చెప్పారు.సూపర్ వైజర్ పోస్టులు భర్తీ చేసి మే నెలాంత వేసవి సెలవులు ఇవ్వాలన్నారు.ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి..ప్రిస్కూల్ బలోపేతనం చేసి, తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఆయన కూటమి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కె కొండమ్మ,జి పవిత్ర, టిసత్యవతి,వి రాద, లలిత,కె నీలమ్మ, అధికసంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి



**పెదబయలు ఫిబ్రవరి23 మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు ఐ సి డి ఎస్ ఆఫీస్ ముందు అంగనవాడి కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష కూర్చోటం జరిగినది. గత ప్రభుత్వ హయాంలో 9 డిమాండ్స్ తో సమ్మె 42 రోజులు చేయటం జరిగినది ఆ క్రమంలో ఇప్పుడున్న ప్రభుత్వం 9 డిమాండ్స్ కూడా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వలన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెదబయలు మండల ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బొండ గంగాధరశీ మాట్లాడుతూ అంగన్వాడికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మినీ అంగన్వాడి లకు మేం అంగన్వాడిగా మార్చాలని అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మే నెలలో సెలవులు ఇవ్వాలని అంగన్వాడీలకు ప్రమోషన్ కల్పించాలని పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రీస్కూల్ పిల్లలు బలోపితం చేయాలని ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు జంపరంగి సునీల్ కుమార్ అంగన్వాడి కార్యకర్తలు టి రాజమ్మ కొండమ్మ శాంతి పాల్గొనడం జరిగినది.

## ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా కాకరపాడు పరీక్షా కేంద్రాన్ని సీఐ సందర్శన



**కొయ్యూరు, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో కొయ్యూరు మండలం కాకరపాడు లోని ఏపీటీడబ్ల్యుఆర్ బాయ్స్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు సందర్శించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## తోట నగేష్ స్వగృహానికి విచ్చేసిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ



**పాయకరావుపేట ఫిబ్రవరి 23 మనసులో మాట..** జనసేన సీనియర్ నాయకుడు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ స్వగృహానికి ఆదివారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే(జనసేన) పంతం నానాజీ విచ్చేశారు.తోట నగేష్ కుమారుడు తోట భగీరథ వివాహం ఈనెల 19న అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆదివారం తోట నగేష్ ఇంటి వద్ద రిసెప్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ రిసెప్షన్ కు ఎమ్మెల్యే పంతం నానాజీ విచ్చేసి నూతన వధూవరులు తోట భగీరథ సౌజన్య దంపతులను ఆశీర్వదించారు.

## 24న మాడుగులలో ఉచిత కంటి వైద్య శిబిరం

**వి మాడుగుల ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** మండల కేంద్రమైన మాడుగులలో ఈనెల 24న మంగళవారం నాడు శతకం పట్టు వద్ద విశాఖ డైరీ పాల కేంద్రంలో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరంలో కంటికి ఉచితంగా వైద్యం నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి ఆపరేషన్లు కూడా చేయించడం జరుగుతుందని అలాగే చిన్నపిల్లలకు కూడా వైద్యం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు ఈ అవకాశాన్ని కంటి వ్యాధులతో బాధపడేవారు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## నర్సీపట్నంలో ఏటీఎం మోసం నిందితుడు అరెస్ట్

**నర్సీపట్నం పరిధిలో ఏటీఎం వద్ద వృద్ధుడిని మోసం చేసి నగదు దోచుకున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు**

**నర్సీపట్నం ఫిబ్రవరి 23 మనసులో మాట)..** ధర్మసాగరం గ్రామానికి చెందిన 67 ఏళ్ల సుకల నూకరాజు 17 జనవరి 2026న డిబిఆర్ షాపింగ్ మాల్ సమీపంలోని పాత ఆంధ్రా బ్యాంక ఏటీఎం వద్ద నగదు తీసుకునేందుకు వెళ్లాడు. ఏటీఎం ఉపయోగించడం రాకపోవడంతో అక్కడ ఉన్న గుర్తుతెలియని వ్యక్తి సహాయం చేస్తానని చెప్పి కార్డు తీసుకుని పిన్ తెలుసుకొని, వేరే కార్డు ఇచ్చి మోసం చేశాడు. అనంతరం అసలు కార్డుతో ₹15,000 ఉపసంహరించుకుని పరారయ్యాడ ని ఫిర్యాదు మేరకు నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 31/2026 కింద కేసు నమోదు చేయడం జరిగిందని డీస్పీ శ్రీనువాస్ తెలిపారు ...దర్యాప్తులో పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ముువ్వ వీరయ్య చౌదరిని గుర్తించారు. 23 ఫిబ్రవరి 2026న ఎస్బిఐ బ్రాంచ్ సమీపంలో మళ్లీ నేరానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నారు. విచారణలో అతనిపై పలు జిల్లాల్లో కేసులు ఉన్నట్లు, 2017 నుంచి సుమారు 20 కేసులు నమోదైనట్లు తెలిసింది. అతని వద్ద నుండి ₹10,000 నగదు, 9 ఏటీఎం కార్డులు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని న్యాయస్థానానికి తరలించారు.

పోలీసుల హెచ్చరిక

నిందితుడు ఏటీఎం కేంద్రాల వద్ద వృద్ధులు, మహిళలను లక్ష్యంగా చేసుకుని పిన్ తెలుసుకొని నకిలీ కార్డు ఇచ్చి మోసం చేస్తుంటాడని అపరిచితుల సహాయం తీసుకోవద్దు పిన్ ఎవరికీ చెప్పవద్దు అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.. ఈ సందర్భంగా సి ఐ ఘఫుర్ , ఎస్ఐ రమేష్ క్రైమ్ సిబ్బంది ను అబినందించారు...

## రోలుగుంట ఇంటర్ కేంద్రాల్లో అధికారుల తనిఖీ

**- మొదటి రోజు ప్రశాంత ప్రారంభం**



**రోలుగుంట మనసులో మాట ఫిబ్రవరి 23..**అనకాపల్లి జిల్లా రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా, క్రమశిక్షణలతో ప్రారంభమయ్యాయి. ఎమ్మార్వో నాగమ్మ , సీఐ కోటేశ్వరరావు, ఎస్సై రామకృష్ణారావు పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసి, అన్ని ఏర్పాట్లు సరిగా ఉన్నాయని నిర్ధారించుకున్నారు.విద్యార్థులు సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకుని, సమయపాలన పాటించారు. పోలీసుల గట్టి నిఘా కింద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేశారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, తగిన వెలుతురు, వంటి సౌకర్యాలు పూర్తిగా అందుబాటులో ఉన్నాయి. తనిఖీల సమయంలో విద్యార్థులు నిశ్శబ్దంగా, శ్రద్ధగా పరీక్షలు రాస్తున్నారని అధికారులు గుర్తించారు.ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు సాగనున్నాయి. రోలుగుంటలో నిర్వాహకులు, "అధికారుల మార్గదర్శకత్వంలో పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. విద్యార్థులకు అసౌకర్యం లేదు" అని తెలిపారు.

## అన్యమత ప్రచారం పై భగ్గుమన్న ఆదివాసీలు



ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 23::మాన్యం జిల్లాలలో ఇటీవలకాలం చర్చి ఫాస్టర్లు మత ప్రచారాలు పాఠశాల ల్లో చేస్తున్నారు ఈ విషయమై గిరిజ సంఘాలు అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. జువీ=ూ భామిని స్కూల్ లలో ఇద్దరు వ్యక్తులను ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా అక్రమ నియమాలు జరుపటం పై పిర్యాదు. చేస్తూ...ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన గురుకులం సీతంపేట గర్ల్స్ లో ఎలాంటి ఉన్నత అధికారుల నియమ నిబంధనలు పాటించ కుండా స్కూల్ లోనికి చర్చి పాస్టర్ ప్రయివేట్ వ్యక్తి ని స్కూల్ లోనికి తీసుకొని పోయి మత ప్రార్ధనలు చేసారని ప్రిన్సిపాల్ పైన చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జతీ లను ూూ లను ూూ (స్కూల్ అసిస్టెంట్ ) ఉపాధ్యాయలాగానే కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు అమలు గురించి. షెడ్యూల్ ఏరియా లో స్థిర నివాసం ఎప్పుడు చేసుకున్న గిరిజనేతరులకు రేషన్,పెన్షన్, సంక్షేమ పథకాలు తక్షణమే నిలుపు దల చెయ్యాలి వినతినిచ్చారు .ూణూ దీజు ూూఔ ను అమలు చేసి గిరిజన నిరుద్యోగ యువత కూ ఉద్యోగ, ఉపాధి కల్పించాలి. పెండింగ్ లో 29ూూ= కేసులు పై ఉన్న స్టే వేకెట్ చేయించి, పూర్తి స్థాయి అమలు చెయ్యాలని ఆదివాసీ జీూజ సీతంపేట, ఆదివాసీ సేన.. స్టేట్ ఉపాద్యక్షులు ఉమామహేశ్వరరావు ప్రసిడెంట్.. తోరిక తిరుమలరావు ఆదివాసీ జీూజ సీతంపేట.. కార్యదర్శులు ఫిర్యాదు కలెక్టర్ కు అందచేశారు.

## అంగన్వాడి కార్యాలయంలో ధర్నా సేపడుతున్న అంగన్వాడి టీచర్లు



**హుకుంపేట ఫిబ్రవరి 23 మనసులు మాట..** మండలంలోని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ హుకుంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ. 26,000గా పెంచాలని, పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండల కార్యదర్శి టి. కృష్ణారావు మాట్లాడుతూ, గతంలో అంగన్వాడీ వర్కర్లు 42 రోజుల పాటు నిర్వహించిన సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ వర్కర్ల సేవలను గుర్తించి, వారికి గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు కనీస వేతనం రూ. 26,000గా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీ కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో పెండింగ్‌లో ఉండటం వల్ల సిబ్బందికి అదనపు పనిభారం పడుతోందని, చిన్నారులకు సమగ్ర సేవలు అందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. అందువల్ల మిగిలిన మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించి, జీతాల పెంపు మరియు కేంద్రాల అప్‌గ్రేడేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు జీ. కొండమ్మ, పీ. వసంత, వి. విజేత, డి. రాధ, టి. కృష్ణవేణి, కుమారి పాల్గొన్నారు. అదేవిధంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకుడు పీ. లింగమూర్తి తదితరులు హాజరయ్యారు.

## హుకుంపేట ఎంపీడీవో రమాదేవిని వెంటనే తొలగించాలి

**- ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు డిమాండ్ - మీడియాతో మాట్లాడుతున్న ఎంపీపీ వైస్ ఎంపీపీ**



**హుకుంపేట ఫిబ్రవరి 23 మనసులో మాట..** హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీడీవో పి. రమాదేవిని వెంటనే తొలగించాలని మండలంలోని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీపీ రాజబాబు, వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు, ఎంపీటీసీలు, సర్పంచులు కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పత్రిక ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్‌కు చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనలకు విరుద్ధంగా తమకు నచ్చిన వారికి బిల్లులు చేయించి, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. ఎంపీడీవో సమన్వయం లేకుండా పనిచేయడం విధులకు సక్రమంగా రాకపోవడం అభివృద్ధికి ఆటంకం కలిగించడం జరుగుతుందని వారన్నారు. అభివృద్ధి పనుల విషయంలో పారదర్శకత లేకుండా, చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

అదేవిధంగా, రంగశీల సచివాలయానికి చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయభాస్కర్‌ను ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా ఎంపీడీవో కార్యాలయానికి తీసుకువచ్చి, అన్ని అభివృద్ధి పనులపై కీలక బాధ్యతలు అప్పగించారని తెలిపారు. కాంట్రాక్టు పనులు నిర్వహించిన వారికి బిల్లులు చేయాల్సిన అధికారిక కీలు ఎంపీడీవో వద్ద ఉండాల్సి ఉండగా, అవి కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయభాస్కర్ చేతుల్లోనే ఉండడం తీవ్ర చట్టవిరుద్ధమని ఆరోపించారు.

బిల్లుల విలువ నిర్ధారణ కావాలంటే తప్పనిసరిగా విజయభాస్కర్‌ను కలవాలంటూ ఉక్కుం జారీ చేస్తున్నారని, ఇది ప్రజాప్రతినిధుల హక్కులను హరించే చర్యగా వారు పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాల వల్ల మండల పరిషత్ ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో ఎంపీడీవోతో పాటు అక్రమాలకు పాల్పడుతున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లను వెంటనే తొలగించి, శాఖాపరమైన విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు డిమాండ్ చేశారు. అభివృద్ధి నిధుల వినియోగంలో పారదర్శకత తీసుకురావాలని వారు కోరారు.

# కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కలెక్టరేట్ వద్ద కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ల నిరసన**




**అనకాపల్లి, ఫిబ్రవరి 23 (మనసు లో మాట):** కౌలు రైతులకు కార్డులు ఇచ్చి రుణాలు, అన్నదాత సుఖీభవ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులందరికీ కార్డులు ఇవ్వడంతో పాటు అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు అమలు చేస్తామని చెప్పిందని ,కానీ కూటమి వచ్చి రెండో సంవత్సరం కావస్తున్న నేటికీ ఈ హామీని అమలు చేయలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి అర్హత ఉన్న కౌలు రైతులందరినీ కూడా గుర్తించి కార్డులు ఇవ్వాలని, రుణ సౌకర్యం కల్పించాలని ఆ రకంగా కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో సైతం కౌలు రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నారని, రుణాల అందక ,పంట గిట్టుబాటు లేక కౌలు ను సైతం రాబట్టు కోలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, పంట పండించడంలో కౌలు రైతులే కీలక భూమిక వహిస్తున్నారని అటువంటి కౌలు రైతులను ఆదుకోవడం ప్రభుత్వ కర్తవ్యం గా భావించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కే రామ సదాశివరావు, నాగిరెడ్డి సత్యనారాయణ , వేగి శివ, ఆడారి రమణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు

**- పరీక్ష కేంద్రానికి పోలీసు బందు బస్తులు ఏర్పాట్లు.**
**- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు**



**హుకుంపేట ఫిబ్రవరి 23 మనసులో మాట..** మండలంలోని హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఒకేషనల్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సహా మూడు కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 312 మంది విద్యార్థులు పరీక్షకు నమోదు కాగా, జనరల్ విభాగంలో 10 మంది, ఒకేషనల్ విభాగంలో 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని కళాశాల అధికారులు తెలిపారు. తెలుగు జీఎఫ్‌సీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షల నిర్వహణకు నాలుగు పరీక్ష గదులను ఏర్పాటు చేసి, ప్రతి గదిలో సీసీ కెమెరాలు అమర్చడంతో పాటు తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన వివరించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, పరీక్ష కేంద్రంలో క్రమశిక్షణను పకడ్బందీగా అమలు చేశామని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా సెంటర్ బయట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సాగడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణకు సంబంధించిన సిబ్బంది, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల సరళిని తనిఖీలు నిర్వహించిన డి.ఎస్.పి.ఆర్ అభిషేక్



**అరకులోయ, ఫిబ్రవరి 23 (మనసులో మాట):** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండిజరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల కారణంగా అరకులోయ మండల పరిధిగల ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాలనుతనిఖీలు నిర్వహించిన డి.ఎస్.పి అభిషేక్, అరకులోయ సీఐ ఎల్ హిమగిరి మరియు అరకులోయ ఎస్సై శ్రీ జి గోపాల్ రావుఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున ప్రజలకు కొన్ని ముఖ్యసూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రజలు గుంపులుగా నిలబడరాదని పరీక్షసమయంలో లౌడ్ స్పీకర్లుడిజెలుశబ్దకాలుష్యం కలిగించే కార్యక్రమాలు వేదికకార్యక్రమాలు నిర్వహించ కూడదని పరీక్ష కేంద్రాల వద్ద వాహనాలను అనవసరంగా నిలిపివేయకండ ట్రాఫిక్ అంతర్యం కలగకుండా సహకరించలన్నారు.జెరాక్స్ ఫోటో కాఫీ దుకాణాలు పరీక్ష సమయంలో మూసి వేయాలని ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వలన్నారు.సోషల్మీడియాలో తప్పుడు వార్తలు ప్రశ్నపత్రాల లింకు రూమర్లు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండాపరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు మరియు గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. విషయాన్నిప్రజలు గమనించ వలసిందిగాడి. ఎ స్ . పి తె లి య ౦ జే శా ౦ ౦ . ఈకార్యక్రమంలోఅరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి అరకులోయ ఎస్సై



## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వాష్

ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి (మనసులోమాట ):ఫిబ్రవరి 23::స్థానిక విజయనగరం నగరపాలక సంస్థ సౌజన్యంతో, ఏపీమాస్ (ూూపీూూ) ఎన్జీవో సహకారంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఔూూ౦ (ఔఀవతీ, ూఋఅఔఀఅశీఅ, ఎమ్ఋశ్రీష్ట్ర ఋఅ౦ ౦ఎస్త్రఅవఅవ) పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ (ూణ) జి.వి. చిట్టిరాజు గారు మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో నీటి అవశ్యకత మరియు పరిసరాల పరిశుభ్రత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించడం కోసం మెప్మా సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా మెప్మాలో పనిచేస్తున్న ప్రతి సిఓ (జూ), సిఎల్ఆర్పి (జూూ) మరియు ఆర్పీ (ూ)లు ఈ శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలన్నింటినీ క్షేత్ర స్థాయిలో ప్రతిఫలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంఘాల్లోని సభ్యులు తాము నివసించే ప్రాంతాల్లో ఈ ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, తోటి వారిచేత కూడా పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అప్పుడే ప్రతి పేద కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, తద్వారా పట్టణ పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కె. సన్యాసి రావు గారితో పాటు పెద్ద సంఖ్యలో మెప్మా సిబ్బంది, సిఓలు, సిఎల్ఆర్పీలు మరియు ఆర్పీలు పాల్గొన్నారు.

## అమ్మవార్ల విగ్రహాలు కు పూజలు



**గాజువాక (మనసులోమాట )ఫిబ్రవరి 23..** నెల్లిముక్కు గ్రామ పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పెంటమాంబ అమ్మవారి ఆలయ ఆవరణలో కొలువు తీరానున్న శ్రీ మహా శక్తి శ్రీ భూలోకమ్మా శ్రీ దుర్గాలమ్మ శ్రీ కుంచుమాంబ శ్రీ శక్తి శ్రీ మరిడిమాంబ అమ్మవార్ల విగ్రహాలకు సోమవారం గణపతి ప్రార్థన తో మొదలై యాగశాలలో విగ్రహాలకు బూతబలి పుణ్యాహావచనం పంచగవ్యం ప్రోక్షణ దీక్ష దారణ అఖండ జ్యోతి ప్రజ్వలనతో మూల మంత్ర హోమాలు తో వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గోందేశీ మహేశ్వర్ రెడ్డి లక్ష్మి,యేల్లేటి శ్రీనివాస్ దుర్గదేవి, దూడ సోమనాద రెడ్డి, సింహాచలం, ఈశ్వర రావు, పరదేశీ దంపతులతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గోందేశీ అప్పలరెడ్డి, గోందేశీ సత్యారావు,మొల్లి వెంకట రమణ, గంట్యాడ పైడిరాజు,పిట్ట కుంచరావు, పాల అప్పారావు, కాకినాడ పెంట రావు, ఏంపాడవెంకట స్వామి, గోవింద రెడ్డి,అప్పలనాయుడు పాల అప్పలరెడ్డి తో రూత్వికులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ ఉపాధి హామీ పథకం



**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మనసులో మాట..** మల్లవరం పంచాయతీ లో మల్లవరం, మరియు నరేంద్రపురం గ్రామంలో వికసత భారత్, జి రామ్ జి ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరం గా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మల్లవరం సర్పంచ్ పిన్నమ్మరాజు వాసు ఉపాధి హామీ పథకాన్ని పనులు ప్రారంభం చేసారు. ఈ కార్యక్రమంలో మల్లవరం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు గొందేసి రమణ, నరేంద్రపురం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు రావి కాసు బాబు, సీనియర్ నాయకులు చందక్ శివ, చందక్ బాబ్జీ, వి ఆర్ పి బి.రాజు, మరియు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనారు.

**భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కిల్లాడ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో**

## గాడ్గే బాబా జయంతి




**నర్సీపట్నం, ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** సశీత్ గాడ్గే బాబా గారి జయంతి కార్యక్రమం బలిఘట్టం ఉత్తర వాహిని దగ్గర ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వై మాలకొండయ్య ముందుగా సశీత్ గాడ్గే బాబా భరతమాత పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. వై మాలకొండయ్య మాట్లాడుతూ సంత్ గడ్గే బాబా అణగారిన వర్గం రజక కులం నుంచి వచ్చిన మహోన్నత పురుషుడు అంతేకాకుండా ఈయనకుంట గొప్ప లక్షణం సాయపడే మరియు సేవ చేసే గుణం కలవాడని తెలియజేశారు. బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు గారు మాట్లాడుతూ భారతదేశంలో అన్ని రాజకీయపార్టీలు స్వచ్ఛంద సంస్థలు ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు విశాఖ డైరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ బిజెపి జిల్లా సెక్రెటరీ(శీఎషి) బోలెం శివ, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గాదె శ్రీనివాసరావు, నర్సీపట్నం అసెంబ్లీ సీనియర్ నాయకులు కాళ్ల సుబ్బారావు,ఓబీసీ జిల్లా ఇన్చార్జ్ కాకరాపల్లి సుబ్రహ్మణ్యం, రజక సోదరీ సోదరీమణులు మరియు నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
మంగళవారం 24 ఫిబ్రవరి 2026


# ఘటన దురదృష్టకరం... బాధాకరం

- మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియా -బాధితులకు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది
- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు -రిపోర్టు వచ్చాక కఠిన చర్యలు ఉంటాయి
- ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** చౌడేశ్వరి నగర్లో అనురియా, మూత్రపిండాలు ఫెయిల్ అవ్వడం వలన బాధితులు వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని.. అయితే అనూరియా కేసులపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. కల్తీ పాల ఘటనకు సంబంధించి 4 గురు వృద్ధులు మరణించడం దురదృష్టకరం, చాలా బాధాకరం అని ఆయన విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. బొల్లినేని, రెయిన్ బో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నవారిని రుడా ఛైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలసి ఎమ్మెల్యే వాసు పరామర్శించారు. బాధిత కుటుంబాలను, వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి నగర్లో కూటమి నాయకులతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు చెప్పారు. ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు వైద్య పరంగా అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఎంత ఖర్చు అయినా భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రెయిన్‌బో హాస్పిటల్ అత్యున్నత సాంకేతికత అందించేందుకు విజయవాడ నుండి ఎక్విప్మెంట్ తీసుకువచ్చారని ఆయన తెలిపారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను నియమించి, పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని ఆయన చెప్పారు. వరలక్ష్మి మిల్క్ డైరీ ద్వారా పాలు సరఫరా చేసినట్లు తెలుస్తోందని, ఇప్పటికే సదరు పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వివరాలు సేకరిస్తున్నారని ఆయన వివరించారు. సమస్య మొదలైన 24 గంటల్లోనే ప్రభుత్వం టీం అంతా ఫీల్డ్ లో ఉండి పర్యవేక్షణ చేస్తోందని ఎమ్మెల్యే వాసు చెప్పారు. పాలు ఎవరెవరు కొన్నారో తెల్సుకుని వారందరికీ బ్లడ్ శాంపిల్స్ తీస్తున్నారని, ఇప్పటికే 73 మందికి బ్లడ్ శాంపిల్స్ తీసుకున్నారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారని, ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో సమీక్ష చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఒక వేళ ఎవరికైనా ఇబ్బందికర పరిస్థితి ఉంటే వెంటనే సంప్రదించాలని సూచించారు. బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ కల్తీ చేసిన వారిని ఎవ్వరిని ఉపేక్షించేది లేదని, లాబ్ రిపోర్ట్ వచ్చేంత వరకు ఏమి కలిసిందో చెప్పలేమని అన్నారు. రిపోర్ట్ రెండు రోజుల్లో వస్తుందని, దాన్ని బట్టి అప్పుడు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కల్తీ చేయాలంటే భయపడే విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అందులో ఎలాంటి సందేహం అక్కర్లేదని ఆయన స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



## నరసాపురం గ్రామంలో పర్యటించిన అధికారుల బృందం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** రాజమహేంద్రవరం పరిధిలో నమోదైన ఆక్యూట్ రీనల్ ఫెయిల్యూర్ ఘటన నేపథ్యంలో కోరుకొండ మండలం నరసాపురం గ్రామాన్ని ఆరోగ్య శాఖ కమిషనర్ జీ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, డీఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, ఇతర వైద్యాధికారులు కలిసి సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమగ్రంగా ఫ్యాక్ట్ ఫైండింగ్ ప్రక్రియను మరోసారి సమీక్షించారు. తాగునీరు, పాలు, ఇతర ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షలకు పంపినట్లు అధికారులు తెలిపారు. ప్రజల్లో ఎలాంటి ఆందోళన అవసరం లేదని, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ఆరోగ్య శాఖ బృందాలు ఇంటింటా సర్వే నిర్వహిస్తూ, లక్షణాలు గమనించిన వెంటనే వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అత్యవసర సహాయం లేదా ఫిర్యాదుల కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 9494060060 ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని విజ్ఞప్తి చేశారు.

## పల్నాడులో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ కృతిక శుక్లా



**పల్నాడు, ఫిబ్రవరి 23, (మనసులో మాట):** పల్నాడు జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పర్యవేక్షించారు. పట్టణంలోని కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులకు తాగునీరు వంటి కనీస వసతుల్లో ఎటువంటి ఇబ్బంది కలగకూడదని అధికారులను ఆదేశించారు.

# ప్రజలు భయాందోళన చెందవద్దు

- పరిస్థితిని జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది
- ఫిర్యాదులకై హెల్ప్‌లైన్ నెంబర్ 9494060060 ను సంప్రదించవచ్చు - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
- ప్రజలు సంయమనం పాటించాలి: ఎస్పీ డీ నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** ఆక్యూట్ రీనాల్ ఫెయిల్యూర్ కేసులపై ప్రజలు భయాందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. వై జంక్షన్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎస్పీ డీ నరసింహ కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో కిడ్నీ సంబంధిత కేసులు నమోదైన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని తెలిపారు. జిల్లా పరిపాలన, వైద్య ఆరోగ్య, ఆహార భద్రత, పోలీసు, రెవెన్యూ, పశుసంవర్ధక శాఖలు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక ప్రతిస్పందన బృందాల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

డయాలసిస్ అవసరమైన మూత్రపిండ సమస్యలతో ఇప్పటి వరకు 12 మంది నగరంలోని వివిధ ఆస్పత్రుల్లో చేరగా, వీరందరికీ ఒకే పాల వ్యాపారి పాలు సరఫరా చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. వెంటనే అతనిని అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఆ వ్యాపారి పాలు సరఫరా చేసిన 106 ఇళ్లలోని కుటుంబాలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 73 కుటుంబాల నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. వీరందరికీ నిరంతర పర్యవేక్షణతో తగిన వైద్య సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 46 పశువులకు పరీక్షలు నిర్వహించి నమూనాలను వైజ్ఞానిక, పశుసంవర్ధక శాఖ ప్రయోగశాలలకు పంపినట్లు తెలిపారు. ఆహార భద్రత అధికారులు సేకరించిన పాలు, పెరుగు తదితర పాల ఉత్పత్తులను హైదరాబాద్, విశాఖపట్నంలోని ప్రయోగ శాలలకు పంపినట్లు వెల్లడించారు. నివేదికలు అందిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా స్పందించి, ఆక్యూట్ రీనాల్ ఫెయిల్యూర్ కేసులపై సమగ్ర నివేదికను కోరినట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు, మూల కారణాలను త్వరితగతిన గుర్తించాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ప్రజల్లో అపోహలు వ్యాపించకుండా సమగ్ర అవగాహన కల్పించాలని, అవసరమైన అన్ని వనరులు వినియోగించాలన్న దిశగా సూచనలు అందించినట్లు చెప్పారు. కాబట్టి ప్రజలు భయాందోళన చెందవద్దని, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 9494060060 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కేసులకు సంబంధించి హెల్త్ బుల్లెట్ ను అధికారికంగా విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎస్పీ డీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు నాలుగు మరణాలు సంభవించినట్లు వెల్లడించారు. మృతులు ఎన్ శేషగిరిరావు (72), రాధాకృష్ణమూర్తి (74), తాడి కృష్ణవేణి (76), తాడి రమణి (58)గా తెలిపారు. ఈ మరణాలకు సంబంధించిన మృతదేహ పరీక్షా నివేదికలు రావాల్సి ఉన్నట్లు చెప్పారు. అనధికారికంగా నిర్వహిస్తున్న డెయిరీని సీజ్ చేసి పాల వ్యాపారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. కారణాలు స్పష్టమైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటి వరకు సేకరించిన రక్త నమూనాల ఆధారంగా చిన్న పిల్లలు, వృద్ధులే ఎక్కువగా ప్రభావితమైనట్లు గుర్తించినట్లు తెలిపారు. ప్రజలు కొన్ని రోజులు బాగా మరిగించిన పాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారిలో వికారంతో కూడిన వాంతులు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలు కనిపించినట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో చేరిన వారిలో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడిన వారేనని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఆదివారం రాత్రి నుంచి రక్త నమూనాల సేకరణ కొనసాగుతోందన్నారు. సమీక్ష సమావేశంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఏమిటో.. ఈ అవివేక వాదన

- దేవుడి ఫొటో పట్టుకుంటే బూట్లు, చెప్పులు విడవాలా?!
- కూటమి వితండ వాదన
- మాజీ ఎంపీ హర్షకుమార్


**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** "వాదన చేస్తే అర్థం ఉండాలి..'కూటమి' నేతల అవివేక, వితండ వాదన వింటుంటే నవ్వొస్తోంది. దేవుడ్ని ఏదో విధంగా వాడేసుకోవాలి"..అన్నట్టుంది కూటమి నేతల తీరు అని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమం వేదికగా హర్షకుమార్ తన 'మనసులో మాట'ను వ్యక్తం చేశారు. గుడి లోనికి వెళ్ళితే చెప్పులు, బూట్లు విప్పి వెళ్ళడం అక్కడ పవిత్రత ను కాపాడటం కోసం అన్నారు. అది మంచి సాంప్రదాయమేనని..తప్పు కాదన్నారు. కానీ దేవుడు ఫోటో పట్టుకుంటే బూట్లు ,చెప్పులు విప్పలేదు అనడం అవివేకమే అన్నారు. కార్పెంటర్ ఫొటో ఫ్రేమ్ చెప్పులు వేసుకునే చేయవచ్చు..ఎందుకంటే అక్కడ మేకులు చెక్కలు గుచ్చుకోకుండా అన్నారు. స్టూడియోలో ముద్రించినప్పుడు చెప్పులు వేసుకునే దేవుడి ఫోటోలు ముద్రించవచ్చు అని, చాలా చోట్ల రోడ్డు పక్కన ఫుట్ పాత్ ల పైనే పెట్టి అమ్ముతారు. అవి కొనుక్కుని ఇంటికి తీసుకు వెళ్లేటప్పుడు కూడా చెప్పులు లేదా బూట్లు వేసుకునే తీసుకు వెళతారన్నారు. అదే ఫొటోను ఇంట్లో ఒక ప్రత్యేక ప్లేస్ లో పెట్టిన తర్వాత అక్కడ పూజ చేసినప్పుడు మాత్రమే చెప్పులు లేదా బూట్లు విప్పి పూజ చేస్తారన్నారు. మరీ కూటమి వాళ్ళు ఇంత అవివేకముగా చెప్పులు వేసుకుని దేవుడి ఫొటో పట్టుకోవడం అపచారం అంటారు. ఏమిటో దేవుడిని ఏదో విధంగా వాడేసుకోవాలి అంటూ హర్షకుమార్ తనదైన శైలిలో ఆ పోస్టులో వ్యాఖ్యానించారు. చెవిలో పువ్వులు పెట్టుకుని మరీ ఆందోళన చేయండి అంటూ కూటమి నేతలను ఉద్దేశించి మాజీ ఎంపీ హర్షకుమార్ ఎద్దేవా చేశారు.

# రైతన్న రాజు అయ్యేదెలా...

## రైతే రాజు అంటున్న ప్రభుత్వాలు

### కష్టపడి సాగు చేసి కడుపు నింపే రైతన్నకు మాత్రం తీరని కష్టాల ఊబి ....



**ఏలేశ్వరం (మనసులో మాట ) ఫిబ్రవరి 23..** కాకినాడ జిల్లాలో రైతన్నలకు ఎరువుల ధరలు భారంగా మారాయి. ఇప్పటికే అప్పులు చేసి రబీ సాగు చేపట్టిన వారికి. ఎరువుల ధరలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

అంతర్జాతీయ పరిస్థితులే కారణమంటున్న వ్యాపారులు కాకినాడ జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో సుమారు 2.27 లక్షల ఎకరాల (సుమారు 90,000 పైచిలుకు హెక్టార్లు) విస్తీర్ణంలో రైతన్నలు వరి సాగు చేస్తున్నారు. ప్రధాన పంటగా వరిని పండిస్తున్నారు, కాకినాడ జిల్లాలో రైతన్నలకు ఎరువుల ధరలు భారంగా మారాయి. ఇప్పటికే అప్పులు చేసి రబీ సాగు చేపట్టిన వారికి ఎరువుల ధరలు మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. వాస్తవంగా జిల్లాలో 70 శాతం మంది వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నారు. వివిధ పంటలు సాగు చేస్తున్నారు. కాగా రబీ సీజన్‌లో అత్యధికులు మొక్కజొన్న, నువ్వులు, చెరకు, అరటి తదితర పంటలు సాగు చేపట్టారు. సాగునీటి సరఫరా ఉన్నచోట్ల కొందరు వరి కూడా వేసుకున్నారు. అయితే వాటన్నింటికీ రసాయన ఎరువులు అవసరం. సేంద్రియ వ్యవసాయంపై మొగ్గుచూపాలని ప్రభుత్వాలు, అధికారులు అవగాహనా కల్పిస్తున్నా. జిల్లా వాతావరణ పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదు. దీంతో అన్నదాతలకు రసాయన ఎరువుల వినియోగం తప్పనిసరి అయింది. అయితే రసా యన ఎరువులు ధరలు పెరగడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. యూరియా, డీఏపీ మినహా మిశ్రమ ఎరువుల తయారీకి ముడిసరుకు అవసరం. ఆ ముడి సరుకు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు అధికంగా పెరగడంతో దేశంలోని ఎరువుల ధరలు అమాంతం పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. విక్రయాల్లో అక్రమాలు. కల్తీ ఎరువులు రైతన్నలకు నష్టం కలిగించే తీరు ఉంది. ఇప్పటికే బహిరంగ మార్కెట్‌లో రసాయన ఎరువులు ధరలు విపరీతంగా పెరగ్గా. మరోవైపు కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి నిర్దేశిత కంటే అధికంగా అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన ధరకే ఎరువులను కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇదిలా ఉండగా. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీ చేపడుతున్నా. కొంతమంది వ్యవసాయశాఖ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నాయి. రాజకీయ నాయకులు, అధికారుల సిఫారసులకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తంగా సామాన్య, చిన్న సన్నకారు రైతన్నలకు పూర్తిస్థాయిలో ఎరువులు అందని పరిస్థితి ఉంది. ఈ పంపిణీపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించాలని అన్నదాతలు కోరుతున్నారు. భారీగా పెరిగిన ధరలు రైతన్నకు గుదిబండ

అధికంగా పెరిగిన ధరలు

50 కిలోల 15.15.15 మిశ్రమ ఎరువు రబీ ప్రారంభంలో రూ.1,150 ఉండగా, ప్రస్తుతం రూ.1,650కి చేరింది. 20.20.13 కాంప్లెక్స్ ఎరువు (50 కిలోల బస్తా) రూ.1400 ఉండగా,

## ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

### - బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక క్వారీ సెంటర్ బీజేపీ కార్యాలయంలో సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు జిల్లా రజకుల కుల సంఘీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఓబీసీ మోర్చా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పాల్గొనగా పెద్ద ఎత్తున రజక సామాజిక వర్గీయులు సంఘీయులు పాల్గొన్నారు. రజక కులానికి చెందిన మహనీయుడు సంత్ గాడ్గే బాబా (దేబూజీ ఝింగ్‌రాజీ జానోర్కర్) చిత్ర పటానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రజక కుల నాయకులు, బీజేపీ జిల్లా నాయకులు పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన సంత్ గాడ్గే బాబా సేవ, శుభ్రత, సమానత్వం, పేదల పట్ల దయ ఇవే ఆయన జీవన సందేశాలుగా గ్రామ స్వచ్ఛత, సామాజిక సేవ, మానవతా విలువల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడన్నారు.

స్వచ్ఛతే దైవం, సమాజమే కుటుంబం అని నినదించిన సంత్ గాడ్గే బాబా తన జీవితాన్నే త్యాగ వస్త్రంగా మార్చుకున్నాడని, నిరంతరంగా గ్రామగ్రామాల తిరుగుతూ పరిశుభ్రత, విద్య, సామాజిక న్యాయం కోసం జీవించారని తెలిపారు. ఆయన 80 సంవత్సరాల జీవితంలో సగానికి మించి సమాజానికే అంకితం చేసిన మహానుభావుడు సంత్ గాడ్గే బాబా అని, వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగర రజక సంఘ అధ్యక్షుడు బొమ్మదేవర శ్రీనివాస్, మణి టైలర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కార్యక్రమ జోన్ ఇంచార్జి కాలెపు సత్యసాయిరామ్, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జి అయినం బాలక్రిష్ణ గౌడ్, రేలంగి శ్రీదేవి, కోడూరి లక్ష్మీనారాయణ, అడబాల రామకృష్ణ, కరగంటి సతీష్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ చింతపల్లి సతీష్, నర్సిపల్లి హారిక, ఎన్. వీబీఎన్ ఆచారి, అత్తిలి ఈశ్వర్, టెకి శంకర్, కొండపల్లి చిన్నారావు, పొలవరపు రాము, పీ మాణిక్యాలరావు, రపాక శివ, పురందర్, రేలంగి వెంకటేశ్వరరావు, నిడమోలు రాము, కిడిమి మురళీకృష్ణ, మురమల్ల వెంకట రమణ, గుత్తుల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న దర్శించిన ప్రముఖ నటుడు జోగినాయుడు

**కొత్తపేట మనసులో మాట ఫిబ్రవరి 23..** ఏడు శనివారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం సినీ ఆశ నటుడు జోగి నాయుడు దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఈ నెల 24 న పార్కింగ్, షాపులు తలనీలాలు తదితర వాటిపై బహిరంగ వేలం, ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ నెల 24న ఉదయం 10 గంటలకు బహిరంగవ్యాలను నిర్వహిస్తామని తెలిపారు.



## కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేయడం దారుణం..

### - పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆగ్రహం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** ఏఐ సదస్సు వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశం పరువు తీసేశారని పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ విమర్శించారు. చైనా కుక్క బొమ్మ ప్రదర్శించడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేసిన కాంగ్రెస్ పార్టీపై, కార్యాలయాలపై దాడులను దిగడం సరైనది కాదని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మార్టిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ గా మారారని.. వీరు ప్రధాని మోదీ మౌత్ పీసుల్లా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో చైనా కుక్క బొమ్మతో (రోబో) మోదీ దేశం పరువు తీశారని మండి పడ్డారు. "సమ్మిట్ లో శాంతియుత నిరసన తెలిపిన కాంగ్రెస్ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. బాధ్యతారాహిత్యం గురించి చంద్రబాబు, రాజకీయ ఐక్యత గురించి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన ట్టుంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా ప్రయోజనం కోసం సున్నా సుంకాలకు ఒప్పుకున్నప్పుడే దేశ ప్రతిష్ఠ దిగజారిందని అన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతు ఓర్వలేకే ఉగ్ర కోణం పేరుతో బీజేపీ కాంగ్రెస్ పార్టీపై ఎదురుదాడి చేయడం దారుణం అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ వెంటనే జరిగిన ఘటనకు క్షమాపణ చెప్పి తన తప్పును ఒప్పుకోవాలని డిమాండు చేశారు.

## త్రాగునీటి దుస్థితిపై ప్రజలు ఆందోళన

### - చర్యలకు డిమాండ్





**సామర్లకోట (మనసులో మాట) ఫిబ్రవరి 23;** సామర్లకోటలో మున్సిపల్ వాటర్ వర్క్స్ సప్లై చేస్తున్న త్రాగునీటి పరిస్థితి పట్ల ప్రజలు సర్వత్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ మంచినీటిని మీరు ఒక్కసారి తాగండి సార్! అంటూ ప్రజలు బాహటంగానే విమర్శిస్తున్నారు. సామర్లకోట పట్టణ రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్న నీళ్లు నీళ్లు ఆకుపచ్చ రంగుతో అత్యంత దురదంగా ఉన్నట్లు ప్రజలు వాపోతున్నారు. గత మూడు రోజులుగా ఈ పరిస్థితి ఏర్పడిందని మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ సోమవారం తెలిపారు. త్రాగునీటి దుస్థితిపై సోమవారం సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్, కమిషనర్ కూడా లేని పరిస్థితి ఏర్పడిందని, అందుబాటులో ఉన్న అధికారులకు త్రాగునీటి పరిస్థితిపై వినతిపత్రం అందించామని అప్పలకొండ వివరించారు. ప్రజలకు స్వచ్ఛమైన రక్షిత మంచినీటిని అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ స్వయంగా రక్షిత మంచినీటి పథకాన్ని తనిఖీ చేయాలని అప్పలకొండ కోరారు.

# పరిశుభ్రతనే ఆరాధనగా..

### - స్వచ్ఛ భారత్‌కు అసలైన స్ఫూర్తి ప్రదాత..సంత్ గాడ్గే మహరాజ్

### - ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ - సంత్ గాడ్గే అంబేడ్కర్ కు గురువు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** భారతదేశ సామాజిక చరిత్రలో పరిశుభ్రతను ఒక ఆరాధనగా మార్చిన మహోన్నత వ్యక్తి సంత్ గాడ్గే బాబా అని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ కొనియాడారు. రాజమహేంద్రవరం నగరంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంత్ గాడ్గే బాబా జయంతిని పురస్కరించుకుని 'స్వచ్ భారత్' నిర్వహిస్తున్నామన్నారు. సంత్ గాడ్గే మహరాజ్ ను గూర్చి మాట్లాడుతూ సమానత్వాన్ని మానవత్వపు మూల సూత్రంగా ప్రజల్లో నాటిన మహనీయుడు అని కొనియాడారు. సంత్ గాడ్గే మహరాజ్ అసలు పేరు దేబూజీ ఝింగ్‌రాజీ జానోర్కర్ అని తెలిపారు. ఆయన 1876 ఫిబ్రవరి 23న మహారాష్ట్రలోని అమరావతి జిల్లా షేన్గావ్‌లో జన్మించారని, ఆయన 29వ ఏటనే సమాజ సేవ కోసం కుటుంబాన్ని వదిలి సంచార భిక్షువుగా మారారని తెలిపారు.

**పరిశుభ్రత - ఒక ఉద్యమం..**

గాడ్గే బాబా ఏ గ్రామానికి వెళ్లినా ముందుగా ఒక చీపురు పట్టి వీధులను, మురికివాడలను శుభ్రం చేసేవారని, "దేవుడిని ఆలయంలో వెతకకండి.. ముందుగా మీ గ్రామాన్ని శుభ్రం చేయండి"అని ఆయన బోధించేవారని మాధవ్ వివరించారు. గ్రామాల్లో అపరిశుభ్రతను రూపుమాపేందుకు ఆయన ప్రారంభించిన 'చీపురు దండు' ఉద్యమం నేటి 'స్వచ్ఛ భారత్' మిషన్‌కు పునాది వంటిదన్నారు. ఆయన తన భిక్షాటన ద్వారా సేకరించిన ప్రతి పైసాను ప్రజా ప్రయోజనాలకే వెచ్చించి, మహారాష్ట్ర వ్యాప్తంగా సుమారు 150 పాఠశాలలు, ధర్మశాలలు, ఆస్పత్రులు మరియు గోశాలలను నిర్మించారని మాధవ్ తెలిపారు.

**సామాజిక సమానత్వం,సంస్కరణలు..**

కులం పేరు అడిగితే "నేను మానవుడిని" అని సమాధానం చెప్పి కులాల గీతలను సంత్ గాడ్గే చెరిపివేసేవారన్నారు. పండరీపురంలో దళిత భక్తుల కోసం 'చొక్కమేళా' పేరుతో తొలి ధర్మశాలను నిర్మించి సామాజిక సమానత్వాన్ని చాటారన్నారు. మద్యపానం, మూఢ నమ్మకాలు, జంతు బలులకు వ్యతిరేకంగా ఆయన అలుపెరగని పోరాటం చేశారన్నారు.

**జాతీయ నేతల ప్రశంసలు..**

గాడ్గే బాబా సేవలను చూసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వంటి నాయకులు ముగ్ధులయ్యారని మాధవ్ గుర్తు చేశారు. అంబేద్కర్ ఆయనను తన గురువుగా భావించేవారని, జ్యోతిరావు పూలే తర్వాత అత్యంత గొప్ప ప్రజా సేవకుడు అని కొనియాడిన విషయాన్ని మాధవ్ ఈ సందర్భంగా తెలిపారు. ఆయన గౌరవార్థం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. అమరావతి విశ్వ విద్యాలయానికి 'సంత్ గాడ్గే బాబా' పేరును నామకరణం చేసిందని, 1999లో భారత ప్రభుత్వం ఆయన గుర్తుగా తపాలా స్టాంపును విడుదల చేసిందని తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రతను ప్రోత్సహించడానికి 'సంత్ గాడ్గే బాబా గ్రామ స్వచ్ఛతా అభియాన్' పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. 1956 డిసెంబరు 20న ఆయన భౌతికంగా దూరమైనా, ఆయన అందించిన జ్ఞానం, ఆయన పట్టిన చీపురు నేటికీ సమాజాన్ని శుభ్రపరుస్తూనే ఉన్నాయని సంత్ గాడ్గే బాబాకు ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఘన నివాళు లర్పించారు.

# దోమాడ కేంద్రంగా అక్రమమట్టి రవాణా

### - ప్రేక్షకు పాత్రలో అధికారులు





**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 22;** పెదపూడి మండలం దోమాడ కేంద్రంగా అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కొందరు దళారులు కోట్లాది రూపాయల మట్టి రవాణా సాగిస్తున్నప్పటికీ, అధికారులు మాత్రం చర్యలు చేపట్టకుండా ప్రేక్షక పాత్ర వహించడం విశేషం. పెదపూడి మండలం నుండి జిల్లాలోని ఇటుక బట్టీలకు, రియల్ ఎస్టేట్ లకు, తోటలకు, ఇతర అవసరాలకు మట్టి రవాణా సాగుతోంది. ప్రభుత్వానికి ఒక పైసా పన్ను చెల్లించకుండానే కోట్లాది రూపాయల మట్టి రవాణా సాగిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు, గనుల శాఖ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, పోలీస్ రవాణా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం సర్వత్ర అనుమానాలకు తావిస్తోంది. బాధ్యత మాది కాదు అంటే మాది కాదు అన్నట్లుగా ఆయా శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. తాము పార్టీ కార్యకర్తలం, అధికారం ఉండగానే వ్యాపారం చేయటం మాకు అంటూ గ్రామాల నుండి పెద్ద ఎత్తున దళారులు మట్టి రవాణా సాగిస్తుండగా, అధికారులు చర్యలు చేపట్టకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. చెడు వినకు, చెడు చూడకు, చెడు మాట్లాడకు అనే మూడు కోతులు కథను తలపిస్తూ అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో పెదపూడి మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా పన్ను చెల్లించకుండా పెదపూడి మండలంలో కొందరు దళారులు సాగిస్తున్న కోట్లాది రూపాయల అక్రమ మట్టి రవాణా, అధికారుల వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 23..** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ వారం దాత గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన కొల్లిపాకుల ప్రకాష్ ఆర్థిక సహాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీను మణి బాబు హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జీను మణిబాబు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే తెలుగుదేశం పార్టీ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని వాటిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదల నోటికాడ కూడును లాగేసుకుని అన్నా క్యాంటీన్ రద్దు చేశారని అప్పటినుండి గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే నెహ్రూ, నవీన్ ఆధ్వర్యంలో ధాతల సహకారంతో నిర్వహిస్తున్నామని ఈ వారం అన్నా క్యాంటీన్ కు గోకవరం గ్రామానికి చెందిన కొల్లిపాకుల ప్రకాష్ ఆర్థిక సహాయం అందజేశారని ప్రతి వారం దాతల ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించడం జరుగుతుందని త్వందరలోనే గోకవరం రోడ్డులోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు దేవరపల్లి మూర్తి, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షుడు మండపాక అప్పన్న దొర, సీనియర్ టిడిపి నాయకుడు పీలా మహేష్, య ల్లమిల్లి టిడిపి అధ్యక్షుడు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ (య ల్లమిల్లి సీఎం) తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దాపర్తి సీతారామయ్య, ఎస్వీ ప్రసాద్, వానసెట్టి శ్రీను, వార్డు సభ్యులు కేసు బోయిన చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కౌలు రైతుల దీక్షలు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కౌలు సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్దసోమవారం దీక్ష చేసారు. దీక్ష శిబిరానికి సీనియర్ ఉద్యమ నాయకులు అయితా బత్తుల రామేశ్వరరావు అందరికీ పూలదండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. రాజశేఖర్ వల్లు రాజబాబు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు చేయాలని వాటిలో ముఖ్యం గా కౌలు రైతుల సంక్షేమం కోసం సిసిఆర్సి చట్టాన్ని రద్దుచేసి ఎల్ఈసి చట్టాన్ని తీసుకొస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024 మరియు 25 సంవత్సరాల అన్నదాత సుఖీభవ డబ్బులు వేయలేదని,తొలకరిలో పంట నష్టం నమోదైతే చేశారు కానీ,పంట నష్టం వెయ్యలేదని పెరిగిన ఎరువులు పురుగు మందులు ధరలు తగ్గించాలని, గిట్టుబాటు ధరలు కల్పించాలని, ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని వీటి కోసం అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీలు ఇచ్చినప్పటికీ పరిష్కారం కానందువలన ఈ దీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. దీక్ష కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలనుండి కేవలం 6 వేలు రూపాయలు మాత్రం రైతు ఖాతాలో వేస్తుందని పంట పెట్టుబడి ధరలు పెరగడం ఈ ప్రభుత్వానికి కనపడ్డం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహయ కార్యదర్శి సిహెచ్. రమణి, పెన్షనర్ సంఘం జిల్లా నాయకులు, యు. సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే సత్తిరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టేకుమూడు ఈశ్వరరావు మద్దతు పలికి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి చందర్ రావు కురుపూడి భూచక్రం,దడాల వెంకటేశ్వరరావు,చల్లా సంతోష్ కుమార్ పిల్లి నాని,, ఎడ్ల కృష్ణ, వళ్ళు నాగభూషణం, కాశీ విశ్వేశ్వరావు, అదృష్టదీపుడు, తదితరులు పాల్గొన్నారు



## ప్రశ్నిస్తే కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేస్తారా ?!

### - బీజేపీ తీరుపై పీసీసీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ ఆగ్రహం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** ఏఐ సమ్మిట్ సాక్షిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా రోబోను ప్రదర్శిస్తే భారత దేశం పరువు తీశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలపై బీజేపీ నాయకులు దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని పీసీసీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ ప్రశ్నించారు. స్థానిక టీ నగర్‌లో ఉన్న ఆయన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొవ్వూరి మాట్లాడుతూ ఢిల్లీలో నిర్వహించిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో చైనా కుక్కబొమ్మతో (రోబో) మోదీ దేశం పరువు తీశారని మండి పడ్డారు. "సమ్మిట్ లో శాంతియుత నిరసన తెలిపిన కాంగ్రెస్ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బాధ్యతారాహిత్యం గురించి చంద్రబాబు, రాజకీయ ఐక్యత గురించి జగన్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది" అని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు, ఈడీ, సీబీఐ కేసులకు భయపడి జగన్ బీజేపీలో అనైతిక కాపురం చేస్తూ రాజకీయాలను అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. అమెరికా ప్రయోజనం కోసం సున్నా సుంకాలకు ఒప్పుకున్నప్పుడే దేశ ప్రతిష్ఠ దిగజారిందని అన్నారు. ప్రజల నుంచి కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతు ఓర్వలేకే ఉగ్ర కోణం పేరుతో బీజేపీ కాంగ్రెస్ పార్టీపై ఎదురుదాడి చేయటం దారుణం అన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. బీజేపీ వెంటనే జరిగిన ఘటనకు క్షమాపణ చెప్పి తన తప్పును ఒప్పుకోవాలని డిమాండు చేశారు. దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టి కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతూ వారికి తొత్తుగా మారిన మోదీ, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌పై దాడులు చేయడం సరైన విధానం కాదన్నారు. మన దేశ ప్రతిభను తొక్కిపెట్టి విదేశాలను ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని, నాయకులను, కార్యకర్తలను బెదిరించాలని, భయపెట్టాలని చూస్తున్నారా అని నిలదీశారు. ఏడాదికి యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోదీ ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇటువంటి బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ బెదిరిపోదని, త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యమన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పట్నాల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు చామర్తి లీలావతి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టి నవ తారకేష్, సీనియర్ నాయకులు యిజ్జరౌతు సత్యనారాయణ, కే వరప్రసాద్, కాపు చిన వీరభద్రరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో హిందూ వ్యతిరేక కుట్రపై దర్యాప్తు జరపాలి

### - 'బీజేపీ జనతా వారధి' డిమాండు - పీజీఆర్ఎస్ లో వినతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** జగన్మోహన్ రెడ్డి పాలనలో హిందూ సమాజంపై జరిగిన దాడిపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు చేపట్టాలని బీజేపీ ఆధ్వర్యంలో.. సమస్యలపై స్పందిస్తున్న జనతా వారధి డిమాండు చేసింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, జనతా వారధి కన్వీనర్ ఎంఎస్ఆర్ కే రాజు, కో కన్వీనర్ బండి సత్యప్రసాద్, యానాపు ఏసు, స్వామి సూర్య కిరణ్, రాయుడు సత్యనారాయణ, మీనాక్షి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బొడ్డు మాధవ తదితరులు సోమవారం కలక్టరేట్ లో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ హిందూ సంస్కృతి మూలాలు ధ్వంసం చేయడమే జగన్ లక్ష్యంగా కన్పిస్తోందని విమర్శించారు. తిరుమల డిక్లరేషన్ పై సంతకం చేయకుండా దర్శనానికి వెళ్లి హిందూ విశ్వాశాలపై నమ్మకం లేదని తేల్చారని ఆయన విమర్శించారు. ఈ చర్య ద్వారా హిందూ దేవతల ఆరాధనలపై విశ్వాసం లేదని అర్థం అయ్యిందని, అధికారంలో ఉన్నపుడు కెమికల్ నెయ్యితో శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీచేసి తీవ్ర అపచారం చేయడమే కాకుండా, ఇప్పుడు అధికారం కోల్పోయాక శాసన మండలి సాక్షిగా చెప్పులు ధరించి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి చిత్ర పటంతో నినాదాలు చేసి, ఆ ఫొటోలను అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం దారుణమన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో హిందూ ఆలయాల ధ్వంసం, హిందూ దేవతామూర్తుల విగ్రహాల ధ్వంసం, ఆలయ రథాల దగ్ధం, ధ్వంసం వంటి పలు ఘటనలతో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యలు సమాజంలో భయాన్ని పెంచాయని నాగేంద్ర అన్నారు. అంతే కాకుండా ఫిర్యాదు చేసిన వారిపైనే తిరిగి కేసులు పెట్టి అమాయక హిందువులను వేధించారని ఆయన విచారం వ్యక్తం చేశారు. అందుకే ఆంధ్రప్రదేశ్ లో 2019 నుంచి 2024 మధ్య కాలంలో హిందూ సంస్కృతి మూలాలను నాశనం చేయాలనే ప్రయత్నంలో జరిగిన దాడులపై సమగ్ర విచారణ చేయాలని ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నాగేంద్ర కోరారు.

## గండ్రేడులో గాడ్గే బాబా జయంతి వేడుకలు



**పెదపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 23;** పెదపూడి మండలం గండ్రేడు గ్రామంలో సోమవారం సంత్ గాడ్కె బాబా జయంతి వేడుకలను రజక చైతన్య సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. మండల రజక చైతన్య సంఘం అధ్యక్షుడు దేవ కుక్తాపు సాంబమూర్తి అధ్యక్షతన అనపర్తి నియోజకవర్గం అధ్యక్షులు మురముల్ల వెంకటరమణ తదితర రజక సంఘం నేతలు గాడ్కె బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆధ్యాత్మిక, సామాజిక, ప్రజల సంక్షేమానికి గాడ్గే బాబా చేసిన సేవలను పెదపూడి మండలం శాఖ అధ్యక్షులు దేవగుప్తాపు సాంబమూర్తి వివరించారు. రజక చైతన్య సంఘం నేతలు స్వామి తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు

**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 23..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మాధురి రత్న ఆండాళ్ దంపతులు కలిసి సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని విఐపి బ్రేక్ దర్శనం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జగ్గంపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు కొండబాబు దంపతులకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శాసవస్త్రం కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు టిటిడి బోర్డు సభ్యుడు , పర్చే జింగ్ కమిటీ చైర్మన్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని కొండబాబు తెలియజేశారు.


## నేడు మండల స్థాయి ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశం



**కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 23..** మండలంలోని 26 గ్రామాలకు సంబంధించి 2024 25 ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ గ్రామాల్లో నిర్వహించారని ఈ తనిఖీకి సంబంధించి మండల స్థాయిలో మంగళవారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే రాంబాబు తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో ఎంపీడీవో రాంబాబు తెలుపుతూ గ్రామీణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి కార్యక్రమాల అమలు, పారదర్శకత, పనుల నాణ్యత వంటి అంశాలపై ఈ గ్రామసభలో విస్తృతంగా చర్చించనున్నట్లు ఆయన వివరించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో మండల పరిధిలోని 26 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా చెరువుల పూడికతీత, రోడ్ల మరమ్మతులు, కాల్వల శుభ్రపరిచే పనులు, చెట్లు నాటడం, వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామాల మౌలిక వసతుల అభివృద్ధికి కూడా తోడ్పడిందని అన్నారు.
గ్రామసభలో ప్రతి గ్రామానికి కేటాయించిన నిధులు, ఖర్చుల వివరాలు, పనుల పురోగతి నివేదికలు ప్రజల ముందుంచనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు. ఉపాధి పనుల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.గ్రామస్థులు గ్రామసభకు హాజరై తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని ఎంపీడీవో జే రాంబాబు కోరారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు.

## రైతు సంక్షేమానికి నిరంతరం కృషి చేయాలి

### - డిసిసిబి చైర్మన్ బాబు.



**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 24;** వ్యవసాయ రంగ అభివృద్ధి రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార పాలకవర్గాలు కృషి చేయాలని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కోరారు. పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో సోమవారం రాత్రి పీఏసీఎస్ నూతన త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకార వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సొసైటీ చైర్మన్గా సానిపిన శ్రీదేవి రామకృష్ణ, డైరెక్టర్గా నున్న సత్యనారాయణ మూర్తి, గంగుమల్ల శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను రైతులకు అందించడంలో అధికారులు పాలకవర్గాలు సమిష్టిగా పని చేయాలని డిసిబి చైర్మన్ తుమ్మల బాబు కోరారు. తెలుగుదేశం నాయకులు ఎలిశెట్టి నాని, నూనె రామారావు, నీటి సంఘం అధ్యక్షులు మాదిరి రామకృష్ణ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు అడపా శివ, రైతులు కూటమిన్ నేతలు పాల్గొన్నారు

# అర్జీదారుల సమస్యలు నూరు శాతం పూర్తి చేయాలి

### - జెసి టి నిశాంతి



**అమలాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 23:** అర్జీదారుల సమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేస్తూ నూటికి నూరుశాతం సంతృప్తికర పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి జిల్లాస్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్ట రేట్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డిఆర్వో, మాధవి, డ్వామా పథక సంచాలకులు ఎస్ మధు సూదన్, సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ డి ఎల్ డి ఓ లు రాజేశ్వరరావు వేణుగోపాల్ లు అర్జీదా రుల నుండి 200 అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్ర మం ద్వారా ప్రజల నుంచి అందుతున్న ప్రతి అర్జీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వేగంగా, సమర్థ వంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సేవలతో పాటు ఇళ్లస్థలాలు, ఇళ్ల మం జూరు, ఉపాధి, పెన్షన్ మంజూరు తదితరాలకు సంబంధించి అర్జీలను స్వీకరించారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతా యుతంగా పనిచే యాలని అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే అర్జీలను గడువు లోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరిం చాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు.ఐ.విఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు. వచ్చిన అర్జీల ను నిర్ణీత గడువు లోగా రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా అధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. అర్జీల పరిష్కార సరళి పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదని తెలిపారు. పరి ష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ వేసి తెలపాలని,తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కు తావు లేకుండా పరిష్కారం చూపాలన్నారు. అర్జీదా రునితో స్వయంగా మాట్లా డి వారి సమస్యల ను సావధానంగా విని సంతృప్తి స్థాయిలో పరిష్కారశీ చూపాలన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా రోజువారీగా అర్జీలను రి ఓపెన్ చేసి చూసు కుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేర తాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక- ఆర్థిక స్థితిగతు లు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజ నాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఏకీకృత కుటుంబ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలన్నారు ప్రతి అర్జీని లోతుగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్క రించి, తీసుకొన్న చర్యల వివరాలను అర్జీదారులకు సరైన విధంగా తెలియజేయాలని ఆదేశించారు. ముఖ్యం గా భూ సంబంధిత సమ స్యలు, తాగునీరు, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయభాస్కర్, జిల్లా ఆర్థిక గణాంక అధికారి మురళీ కృష్ణ లీడ్ బ్యాంక్ మేనేజర్, కేశవ వర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర జిల్లా పర్యాటకశాఖ అధి కారి అన్వర్ జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలకు పునాది ఇంటర్మీడియట్ పరీక్షలు

**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 23:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలకు పునాది వేస్తాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె చంద్రశేఖర్ బాబు అన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ తీరు గురించి వివరిస్తూ విద్యార్థినీ విద్యార్థులు ఇంతవరకు కష్టపడి సాధించిన జ్ఞానం, పట్టుదల, క్రమశిక్షణ మీకు విజయాన్ని అందిస్తాయని ఆ దిశగా పరీక్షలను ఎటువంటి భయాందోళ నలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు వ్రాయాలని సూచించారు.పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా, ఆత్మవి శ్వాసంతో ప్రశ్నాపత్రాలను సమాధానపరచాలని ఆయన ఆకాంక్షించారు.
నేటి నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా, విద్యార్థులకు ఇంటర్మీడియట్ అధికారి కే చంద్రశేఖర్ బాబు ఆశీస్సు లు తెలిపి పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యేందుకు పరీక్షలను సమర్థవంతంగా రాయాలన్నారు. ఈ పబ్లిక్ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థుల కష్టాలు, సిద్ధతలు ఫలిస్తాయని విశ్వసించాలన్నారు. పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలను క్షుణ్ణంగా అవగాహన చేసుకుని సమాధానాలు స్పష్టంగా రాస్తూ విజయ పదాన్ని పయనించాలన్నా రు. ప్రతి విద్యార్థి పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాలు ముందుగా చేరుకోవాలని, హాల్ టికెట్, ఐడీ కార్డ్ తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు



సీసీ కెమరాల నిఘా, నో సెల్ఫోన్ జోన్ పాటించాల న్నారు.పారదర్శకంగా, పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పబ్లిక్ పరీక్షలు ఒక ము ఖ్యమైన అంశం అన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు ఏర్పాటు చేశామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మాకు సమాచారం ఇస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని వారు కూడా సమస్యలు పరిష్కారానికి సహకరిస్తారన్నారు విద్యార్థినీ విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నానన్నారు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు -2026 థియరీ పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో ప్రారంభమైయాయన్నారు. ఈ పరీక్షలు భవిష్యత్తుకు పునాదని ఇంతవరకు కష్టపడి సాధించిన జ్ఞానం, పట్టుదల, మరియు క్రమశిక్షణ మీకు విజయాన్ని అందిస్తాయన్నారు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా, ఆత్మవిశ్వా సంతో ప్రశ్నాపత్రా లకు సమాధానాలు సమగ్రంగా వ్రాయాలన్నారు.తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసిక ధైర్యం ఇవ్వాలన్నారు పరీక్షా కేం ద్రాలలో అవసరమైన అన్ని సదుపాయాలు జిల్లా పరిపాలన తరఫున కల్పించబడ్డాయ న్నారు. ప్రశాంత వాతావరణంలో సమయపాలన పాటిస్తూ, పరీక్షా నియమాలను కచ్చితంగా అనుసరించాలన్నారు సోమవారం మొదటి సంవత్సరం తెలుగు, సం స్కృతం, హిందీ మొదలగు పరీక్షలు జిల్లాలోని 40 పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా జరిగాయన్నారు. ఏ విధమైన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. మొత్తశీ 13,592 మంది విద్యార్థినీ విద్యా ర్థులు హాజరు కావలసి ఉండగా 12,877 మంది హాజ రైనారన్నారు. 715 మంది పరీక్ష లకు గైరుహాజరు అయినారన్నారు. మొత్తం హాజరు శాతం 94.73%. నమోదయిందన్నారు ఈనెల 24వ తేదీ మంగళవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యా ర్థులకు పబ్లిక్ పరక్షలు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు.

# సచివాలయ ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం

### - ఒత్తిడి సర్వేలు పేరుతో మానసిక ఆందోళన

కాజులూరు (మనసులో మాట) ఫిబ్రవరి 23
రాష్ట్ర పరిపాలనలో గ్రామ, వార్డు స్థాయిలో ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిలా నిలిచే సచివాలయ ఉద్యోగుల పరిస్థితి ఈ మధ్య కాలంలో ఆందోళనకరంగా మారింది. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో విధుల్లోకి వచ్చిన ఈ చిరు ఉద్యోగులు, ఇప్పుడు “సర్వేలు” అనే పేరుతో పెరుగుతున్న అదనపు బాధ్యతల భారంతో మానసిక ఒత్తిడిని భరించలేక తలలు పట్టుకుంటున్నారు.
విధులు ఒక వైపు సర్వేలు మరో వైపు
సచివాలయ ఉద్యోగుల ప్రధాన కర్తవ్యం ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడం, సమస్యలను పరిష్కరించడం, రికార్డులను నిర్వహించడం. అయితే ఇటీవలి కాలంలో నిరంతర సర్వేలు, డేటా సేకరణ, యాప్లలో ఎంట్రీలు, రోజువారీ లక్ష్యాలు వంటి అదనపు పనులు వారి భుజాలపై మోపబడ్డాయి. ఒక వైపు సాధారణ కార్యాలయ పనులు, మరో వైపు గడువులతో కూడిన సర్వేలు ఈ రెండింటి మధ్య ఉద్యోగులు నలిగిపోతున్నారు.
ప్రతి సర్వేకు గడువు, ప్రతి గడువుకు ఒత్తిడి, ప్రతి ఒత్తిడికి హెచ్చరికలుడ ఈ పరిస్థితి ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తోంది. పై అధికారుల నుండి నిరంతర పర్యవేక్షణ, టార్గెట్ల ఒత్తిడి, రాత్రివేళల వరకూ పని చేయాల్సిన పరిస్థితులు వారి కుటుంబ జీవితం, వ్యక్తిగత సమయాన్ని దెబ్బతీస్తున్నాయి.
మానసిక ఆరోగ్యంపై ప్రభావం
మానసిక ఒత్తిడి శరీరంపై, మనసుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నిద్రలేమి, ఆందోళన, చిరాకు, నిరాశ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిడి ఆత్మహత్యలకు దారి తీస్తుందనే వార్తలు కలచివేస్తున్నాయి. ఉద్యోగ భద్రతపై భయం, పనిలో పొరపాట్లు జరిగితే ఎదురయ్యే చర్యల భయం ఇవన్నీ కలసి ఒక అగ్నికుండంలా మారుతున్నాయి.
ఉద్యోగం అంటే భద్రత, గౌరవం, జీవనోపాధి. కానీ అదే ఉద్యోగం భయానక ఒత్తిడిగా మారితే, అది సమాజానికి ఆలోచనీయ విషయం.
ఈ సమస్యకు తక్షణ పరిష్కారం అవసరం.
సర్వేలు, అదనపు పనుల విషయంలో సరైన ప్రణాళిక అవసరం. ఉద్యోగుల సంఖ్యకు అనుగుణంగా పనిభారం పంచాలి. మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ సదుపాయాలు కల్పించాలి.టార్గెట్ ఆధారిత ఒత్తిడికి బదులు సహకార దృక్పథాన్ని అవలంబించాలి.ప్రభుత్వ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఉద్యోగుల సంక్షేమం, మానసిక ఆరోగ్యం కాపాడడం ప్రభుత్వ బాధ్యత. సేవ చేయడానికి వచ్చిన వారు సేవలోనే సతమతమవ్వకూడదు.
సచివాలయ ఉద్యోగుల బాధలు వర్ణనాతీతం. విధులు ఒక వైపు, సర్వేలు మరో వైపు ఈ ద్వంద్వ ఒత్తిడి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తోంది. పరిపాలనా వ్యవస్థ బలపడాలంటే ముందుగా దాన్ని నడిపించే ఉద్యోగుల మనోధైర్యం బలపడాలి. వారికి తోడుగా నిలబడి, పనిభారాన్ని తగ్గించి, మానసికంగా బలపరిస్తేనే ప్రజాసేవ సార్థకం అవుతుంది.

# పిఠాపురంలో అంగన్వాడీల నిరసన ..



**పిఠాపురం, ( మనసులో మాట) ఫిబ్రవరి 23:** అంగన్వాడీల సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి. పద్మావతి, సిఐటియు మండల కన్వీనర్ కుంచే చిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీల సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు ఆ దిశగా చర్యలు లేవని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం, గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రీ-స్కూల్ విద్యార్థులకు ‘తల్లికి వందనం‘ పథకాన్ని వర్తింపజేయాలని, ఖాళీగా ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఐదేళ్ల లోపు పిల్లలందరూ అంగన్వాడీల్లోనే ఉండేలా జీవో జారీ చేయాలని, కేంద్రాలకు గ్యాస్ను ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అనంతరం దీక్షలో కూర్చున్న అంగన్వాడీలకు ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు, సిఐటియు గొల్లప్రోలు మండల కన్వీనర్ ఒరుగంటి నందీశ్వరరావు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి. తులసిదేవి, విజయశాంతి, నళిని, వెంకటలక్ష్మి, సత్యవతి మరియు మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ‘మన్ కీ బాత్‘ క్విజ్ పోటీలో

### విజేతలకు బహుమతులు అందజేసిన బీజేపీ చీఫ్ మాధవ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** రాజమహేంద్రవరం సిటీ మున్సిపల్ హై స్కూల్లో నిర్వహించిన ‘మన్ కీ బాత్ మనసులో మాట‘ క్విజ్ కార్యక్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమానికి సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగి, సరైన సమాధానాలు ఇచ్చిన విజేతలకు మాధవ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ క్విజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్పై మరింత అవగాహన పెరిగి.. దేశం, సమాజం, సమకాలీన విషయాలపై ఆసక్తి చైతన్యం అభివృద్ధి చెందుతుందని మాధవ్ అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఈ కార్యక్రమం విజయవంతం కావటం పట్ల ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఇంట జనసేన ఉండాలి; శ్రీనివాస్




**పెదపూడి ( మనసులో మాట) ఫిబ్రవరి 23;** క్షేత్రస్థాయిలో ప్రతి ఇంట జనసేన పతాకం రెపరెపలాడేలా పార్టీ విస్తరణకు కృషి చేయాలని అనపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు కోరారు. పెదపూడి మండలం సంపర గ్రామంలో జనసేన పెదపూడి మండల శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వీరాస్వామి అధ్యక్షతన పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ సభ్యత్వాల నమోదుకు నేతలు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పెదపూడి మండల శాఖ అధ్యక్షులు నాగిరెడ్డి వీరాస్వామి కోరారు. కార్యకర్తలకు, కార్యకర్తల కుటుంబాలకు సభ్యత్వం ద్వారా రక్షణ కల్పిస్తున్న ఘనత జనసేన వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ కే దక్కిందని జనసేన జోనల్ కన్వీనర్ రావాడ నాగేశ్వరరావు ( ఆర్.నాగు) అన్నారు. జనసేన సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా నాగు కోరారు. మహిళా నేత కాశిరాణి పాఠంశెట్టి, పైన సొసైటీ చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ, యూత్ నేత తిబిరిశెట్టి ఫణీంద్ర, మండలంలోని 18 గ్రామాలకు చెందిన నేతలు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## 26వ తేదీ నుంచి జనసేన సభ్యత్వ సంబరం

### మండపేటలో పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు శ్రీకారం...

### వేగుళ్ళ లీలాకృష్ణ పిలుపు...



**మండపేట( మనసులో మాట )ఫిబ్రవరి 23..** ఈ నెల 26 నుండి ప్రారంభమవుతున్న జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ పిలుపునిచ్చారు. మండపేట నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును పండుగ వాతావరణంలో ప్రారంభించేందుకు వల్లూరు లోని లీలా స్వగృహంలో సోమవారం క్రియాశీలక వాలంటీర్స్తో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి నాయకత్వ వికాసం, సేవా దృక్పథంతో కూడిన కార్యాచరణకు ఈ కార్యక్రమం వేదిక కానుందని తెలిపారు. వచ్చే రెండు వారాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమిష్టి కృషితో పని చేస్తూ, ప్రజలతో మమేకమై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి నుంచి విస్తృతంగా నమోదు చేపట్టి, ప్రతి నాయకుడు సమన్వయంతో బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశించారు. గత సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 12.6 లక్షల సభ్యత్వాలు నమోదు అయినట్లు తెలిపారు. ఈసారి రెట్టింపు లక్ష్యంతో ముందుకు సాగాలని కోరారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమగ్ర కార్యాచరణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఆదమరిస్తే అంతే...

- తృటిలో తప్పిన ప్రమాదం...
- ఐరన్ ఊచల వ్యాన్ ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు...
- పగిలిన అద్దాలు...
- ప్రయాణికులు సురక్షితం...

**మండపేట (మనసులో మాట) ఫిబ్రవరి 23..** మండపేట ఆలమూరు రోడ్డు విజ్ఞాన స్కూల్ వద్ద పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు ముందుగా వెళుతున్న ఐరన్ లోడ్ ఊచల రాడ్లు వ్యానును వెనుక నుంచి ఢీ కొట్టింది. ఆర్టీసీ బస్సు అద్దాలు పూర్తిగా పగిలిపోయాయి. తృటిలో డ్రైవర్, ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. ఇంటి నిర్మాణం కోసం ఐరన్ ఊచలు లోడుతో వెళ్తున్న వ్యాన్ ఐరన్ కి వెనుక వైపు ఎటువంటి హెచ్చరిక వస్త్రాలు కట్టలేదు. సాధారణం గా ఎర్ర జెండా ను కట్టి ఇలాంటి లోడ్ లు తీసుకొని వెళతారు. ఇక్కడ ఈ వ్యాన్ కి ఎలాంటి హెచ్చరిక జెండా లేకపోవడం తో వ్యాన్ పై ఉన్న ఐరన్ కనపడక వ్యాను బ్రేక్ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కాగా మండపేట రవాణా శాఖ అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తుంది. ఇలాంటి వాహనాలను కనీసం చెక్ చేయడం కూడా రవాణా అధికారులు వదిలేశారు. మండపేట లో
ఆటో వ్యాన్ రిక్షాల కు ఐరన్ ఊచలకు వెనకాల ఎటువంటి హెచ్చరికలు చేస్తూ ఎటువంటి జెండా లు ఏర్పాటు చేయడం లేదు. వాహనం అతి దగ్గర వచ్చేవరకు ఈ నల్లటి ఊచల కనపడవు. చాలామంది తృటిలో తప్పించుకుని వెళుతూ ఉంటారు. ప్రయాణికులు ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా సురక్షితం గా ఈ ప్రమాదం నుండి బయటపడ్డారు.

### కాకినాడ 42 వ డివిజన్ స్వామినగర్

## వంతెన రిపేరు చేయించాలి

**జాయింట్ కలెక్టర్ కు సిపిఎం వినతి**





**కాకినాడ ( మనసులో మాట )ఫిబ్రవరి 23..** కాకినాడ నగర పాలక సంస్థ 42 వ డివిజన్ స్వామి నగర్ తదితర ప్రాంత ప్రజల రాకపోకలకు నిలయంగా ఉన్న తూరల వంతెన తక్షణమే రిపేరు చేయించాలని, భవిష్యత్తులో పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ పి.జి.ఆర్.ఎస్. లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ స్వామి నగర్ గ్రామ పంచాయతీ గా ఉన్న సమయంలో రాకపోకల నిమిత్తం స్థానిక యువకులు శ్రమదానంతో తూరల వంతెన నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ చేపట్టామన్నారు. సోమవారం ప్రజల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు సమర్పించామన్నారు. ప్రస్తుతం వంతెన రైలింగ్ ఊడిపోయి ప్రమాదం గా ఉందన్నారు. తక్షణమే రిపేరు చేయించాలని కోరుతున్నామన్నారు. రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఈ విషయం లో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ ను కలిసిన వారిలో మేడిశెట్టి వెంకటరమణ కూడా ఉన్నారు.

# లలితానగర్ కాలనీ సమస్యలకు దశలవారీ పరిష్కారం

**- కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కాకినాడ నగరంలోని 50వ డివిజన్ పరిధిలో గల లలితానగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం లలితానగర్‌లోని పూలే పార్క్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్‌కు విచ్చేసిన కమిషనర్‌కు కాలనీవాసులు, వాకర్స్ స్వాగతం పలికారు. పార్కులో చిన్నారులు ఆడుకునేందుకు తగిన క్రీడా సామగ్రి లేకపోవడం, లైట్లు సరిగా పనిచేయకపోవడం వంటి సమస్యలను ఆయన దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. అలాగే పార్కులో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని కోరారు. కాలనీలోని నాలుగు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయక మురుగునీరు నిల్వవుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. మేజర్ డ్రైన్ సరిగా ఉన్నప్పటికీ అంతర్గత కాల్వలు సమస్యాత్మకంగా ఉన్నాయని తెలిపారు. వీధికుక్కల సమస్యను కూడా అధికారులు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికులు ప్రస్తావించిన అంశాలపై కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పార్కులో లైట్లు మరమ్మతు చేయించి సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకుంటామని, చెత్తను వెంటనే తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యపై సాంకేతిక పరిశీలన చేసి దశలవారీగా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. దోమల నిర్మూలనలో భాగంగా టాయిలెట్ గొట్టులకు నెట్ అమర్చాల్సిన అవసరాన్ని కమిషనర్ వివరించారు. స్వయంగా కొన్ని గొట్టులకు నెట్ కట్టి అవగాహన కల్పించారు. కాలనీవాసులకు నెట్లు పంపిణీ చేసి ప్రతి ఇంటిలో అమర్చుకోవాలని సూచించారు. అంతకుముందు కమిషనర్ కొత్తపేట మార్కెట్‌ను సందర్శించారు, అనంతరం సర్పవరం జంక్షన్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి నిర్వహణపై ఆరా తీశారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డీఈ అర్జున్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు, సచివాలయ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మార్చి 5 ఆశా వర్కర్ల చలో విజయవాడ

**జీతాలు పెంచి 7 ఏళ్ళు అవుతుందని ఆశాల ఆవేదన - కనీస వేతనం 26 వేలు చెల్లించాలని సిఐటియు డిమాండ్**



**కాకినాడ( మనసులో మాట) ఫిబ్రవరి 23..** కాకినాడ లోని సుందరయ్య భవన్ లో ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మార్చి 5 చలో విజయవాడ మహా ధర్నా జయప్రదం చేయాలని జిల్లా కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి పిలుపు మేరకు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాయుడు నాగలక్ష్మీ, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లకు ఎవరికీ వేతనాలు పెంచలేదని, ఈ ఏడేళ్లలో ధరలు అనేక రెట్లు పెరిగాయని, పని ఒత్తిడి విపరీతంగా పెరిగిందని, అధికారంలోకి రాగానే ఆశాలకు కనీస వేతనం చెల్లిస్తానన్న కూటమి ప్రభుత్వ హామీ నేటికి అమలు కాలేదని, తక్షణం ఆశ వర్కర్లకు ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గణాంకాలలో ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ, పదివేలు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి కూడా ఆశ వర్కర్లకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 10 లక్షల జీవిత బీమా ఆశాలకు అమలు చేయాలని, ప్రభుత్వ సెలవులు ఆశాలకు వర్తింపజేయాలని, 4వతరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఆర్సి ఆశాలకు అమలుచేయాలని కోరారు. మార్చి 5వ తేదీన కాకినాడ జిల్లాలోని ప్రతి ఆశా వర్కర్ విజయవాడ మహాధర్నాకు హాజరై డిమాండ్లు సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు నొక్కు లలిత, అంకాడి పద్మావతి, లంకా దుర్గాదేవి, ఎం.లక్ష్మీ, కర్రీ వేంకట లక్ష్మీ, భారతి ప్రియ, చెక్కల వేణి, మలకా నాగ లక్ష్మి, ఆనంత లక్ష్మి, సేనాపతుల సత్యవతి, వడ్డే ఆనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# జాతీయ స్థాయి వెబినార్

**- వ్యవహారిక భాష - ఆధునిక సాహిత్యం సమాజం అనే అంశాలపై ఘనంగా నిర్వహణ**



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 23..** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో తెలుగు శాఖ అధ్యాపకురాలు డా.డి. సత్యలత ఒకరోజు జాతీయస్థాయి వెబినార్ ఘనంగా నిర్వహించారు. ఈ వెబినార్ అంశం "వ్యవహారిక భాష ఆధునిక సాహిత్యం సమాజం అనే అంశాలపై నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి కళాశాల విద్యా కమిషనర్ డా. కె. నారాయణ భరత్ గుప్తా ప్రధాన పోషకులుగా, జాయింట్ డైరెక్టర్ డా. చప్పిడి కృష్ణ పోషకులుగా, రీజనల్ జాయింట్ డైరెక్టర్ డా. పి.వి. కృష్ణాజీ సహ పోషకులుగా వ్యవహరించారు. వెబినార్లో ప్రముఖ వక్తలుగా సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, మైసూరు చెందిన డా. మాధ్యూ ప్రత్తిపాటి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా. మెండా దేవానంద్ కుమార్ , శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డా. అన్నంశెట్టి ఈశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు ముఖ్య అతిథులను పరిచయం చేస్తూ ప్రారంభ ప్రసంగం చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్ డా. చప్పిడి కృష్ణ మాట్లాడుతూ, ఈ విధమైన అకాడమిక్ కార్యక్రమాలు తెలుగు భాషా సాహిత్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. వెబినార్ను సమర్థవంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావును, తెలుగు శాఖను, వెబినార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున శర్మ (రసాయన శాస్త్రం)ను మరియు కళాశాల అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్, మైసూర్కు చెందిన డా. మాధ్యూ ప్రత్తిపాటి మాట్లాడుతూ వ్యావహారిక భాష అనేది ప్రజలు దైనందిన జీవితంలో మాట్లాడే సహజ భాష; ఇది సాహిత్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేస్తుంది. ఆధునిక కాలంలో రచయితలు, కవులు తమ రచనల్లో వ్యవహారిక భాషను విస్తృతంగాఉపయోగిస్తున్నారు. సమాజంలోని మార్పులు, సమస్యలు, జీవన విధానాన్ని నిజంగా ప్రతిబింబించడంలో వ్యవహారిక భాష కీలక పాత్ర పోషిస్తుంది. వ్యవహారిక భాష ద్వారా అన్ని వర్గాల ప్రజలు సాహిత్యాన్ని సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. భాష సరళత, సహజత్వం వల్ల భావప్రకటనకు వ్యవహారిక భాష అత్యంత అనుకూలమైన మాధ్యమంగా నిలుస్తుందని తెలియజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా. మెండా దేవానంద్ కుమార్ మాట్లాడుతూ కథానిక ఆధునిక సాహిత్యంలో ప్రముఖ ప్రక్రియగా ఎదిగింది. సమాజంలోని సాధారణ మనుషుల జీవితాలు, సమస్యలు కథానికల్లో ప్రధానంగా ప్రతిబింబిస్తాయి. కథానికలో సంఘటనల కంటే పాత్రల అంతర్మనోభావాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వ్యవహారిక భాష వినియోగం వల్ల కథానికలు పాఠకులకు మరింత చేరువయ్యాయి. సామాజిక అసమానతలు, మానవ సంబంధాలు, విలువల సంక్షోభం వంటి అంశాలు కథానికల్లో స్పష్టంగా కనిపిస్తాయి అని తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మెన్) తెలుగు అధ్యాపకురాలు డా. అన్నంశెట్టి ఈశ్వరమ్మ మాట్లాడుతూ సాహిత్యం సమాజానికి ప్రతిబింబం వంటిది; సమాజంలో జరిగే సంఘటనలు, మార్పులు సాహిత్యంలో ప్రతిఫలిస్తాయి. సమాజంలోని సమస్యలు, అసమానతలు, అన్యాయాలు సాహిత్యం ద్వారా ప్రశ్నించబడతాయి. సాహిత్యం సమాజాన్ని చైతన్యవంతం చేసి మార్పుకు దారి చూపే శక్తిగా పనిచేస్తుంది. రచయితలు తమ అనుభవాలు, సమాజపు వాస్తవాలను సాహిత్య రూపంలో వ్యక్తపరుస్తారు. సామాజిక విలువలు, మానవతా దృక్పథం సాహిత్యం ద్వారా తరతరాలకు అందుతాయి అని తెలిపారు. వెబినార్లో తెలంగాణాతో పాటు ఇతర రాష్ట్రాల కళాశాలల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసంగాలను ఆసక్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ.ఏ.సి కో-ఆర్డినేటర్ డా. పి.వి.వి. సత్యా నారాయణ , గణితశాస్త్ర ఆద్యాపకురాలు సి. హెచ్. ఝాన్సీదేవి, ఫిజిక్స్ ఆద్యాపకుడు వి. గోపాలకృష్ణ ,కామర్స్ ఆద్యాపకుడు డా.జి. సురేష్ , పి.పద్మ శేఖర్ మరియు కె. వెంకట రావు , జువాలజీ ఆద్యాపకుడు పి.శ్రీనివాస రావు , బోటని ఆద్యాపకురాలు పి. నవీన , కంప్యూటర్ ఆద్యాపకురాలు వి.దేవి ప్రసన్న, ఇతర అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ 103 గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ను అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 23..** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తన ప్రమాణ స్వీకారానికి హాజరు కానందున డిస్ట్రిక్ట్ 103 గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ను స్థానిక ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి యస్ వి.యస్.అప్పల రాజును కలిసి శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వాకర్స్ హెల్త్ క్లబ్ ల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని ,అలాగే నా పిలుపుకు స్పందించి రక్తదానం చేసిన మీరందరికి ధన్యవాదాలని,ఆరోగ్యం పట్ల ప్రజలను చైతన్య పరుస్తూ మరిన్నో సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మరియు క్యాబినెట్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ ఎం. మల్లేశ్వరరావు, క్యాబినెట్ ట్రెజరర్ వెత్సా నాగ సత్య , జెడ్. సి. ముమ్మిడివరపు సూర్యనారాయణ మూర్తి అనే సురేష్ ,పి.ఆర్.ఓ.ఇల్ల బుద్ధా జి, వాకర్ హెల్త్ క్లబ్ జగ్గంపేట అధ్యక్షుడు పొట్టి వీర్రాజు అనే రాజేష్,బోర్డు డైరెక్టర్ మాతంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా బ్యాగ్ లిఫ్టింగ్ దొంగ అరెస్ట్

**- రూ 20.49 లక్షల విలువైన బంగారం స్వాధీనం**

**- ఎస్పీ రాహుల్ మీనా**

**అమలాపురం (మనసులోమాట) ఫిబ్రవరి 23:** అమలాపురం పట్టణంలో వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా బ్యాగ్ లిఫ్టింగ్ దొంగను పోలీసులు అమలాపురంలో అరెస్ట్ చేసి నిందితురాలి వద్ద నుంచి సుమారు రూ.20,49,500 విలువైన 141.350 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సమావేశం లో ఎస్పీ మాట్లాడుతూ గత నెల (జనవరి 24, 2026)న అమలాపురం హైస్కూల్ సెంటర్ నుండి గోఖలే సెంటర్ వరకు ఆటోలో ప్రయాణిస్తున్న తాటికొండ సత్యదేవి అనే మహిళ హ్యాండ్ బ్యాగ్ నుండి గుర్తు తెలియని వ్యక్తులు బంగారు నగలను దొంగిలించారు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అమలాపురం టౌన్ పోలీసులు కేసు (జటీ.చీశీ.29/2026) నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.
అరెస్టయిన ముద్దాయి తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, డ్రైవర్స్ కాలనీకి చెందిన బండి శివ పార్వతి (33) గా గుర్తించామన్నారు. ఈమె గతంలో కూడా గోపాలపురం, గోకవరం, కర్నూల్, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు.
నిందితురాలు ప్రధానంగా ఆటోలు లేదా బస్సుల్లో ప్రయాణించే వారిని లక్ష్యంగా చేసుకుంటుందన్నారు. ప్రయాణికుల వద్ద ఉన్న లగేజీ, హ్యాండ్ బ్యాగ్‌ల నుండి విలువైన వస్తువులను అత్యంత చాకచక్యంగా దొంగిలించడంలో ఈమె ఆరితేరినట్లు పోలీసులు ఎస్పీ తెలిపారు. పోలీసులకు సవాల్ గా మారిన ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన అమలాపురం డి.ఎస్.పి టి.యస్.ఆర్. కె ప్రసాద్, టౌన్ ఇన్ స్పెక్టర్ పి. వీరబాబు, క్రైమ్ సి.ఐ ఎం. గజేంద్ర కుమార్, ఎస్.ఐ పరదేశి క్రైమ్ సిబ్బందిని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్.పి రాహుల్ మీనా అభినందించారు.

## పెరుమాళ్ళ స్థంభం ప్రతిష్టాపనలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట (మనసులో మాట) ఫిబ్రవరి 23..** జగ్గంపేట మండల పరిధిలోని గుర్రంపాలెం సగర పేట రామాలయంలో ధ్వజస్తంభం(పెరుమాళ్ళ స్థంభం) ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ధ్వజస్తంభం ప్రతిష్టాపనలో తుమ్మలపల్లి రమేష్ పాల్గొని సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు

# వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి శుభాభినందనలు

**విద్యా రంగంలో 40 ఏళ్ళ సర్వీసు, వర్సిటీ డాక్యుమెంట్స్ సమర్పణ ప్రోగ్రామ్స్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విద్యారంగంలో చేరి నేటికి 40 సంవత్సరాలు కావటంతో పాటు అందులో 24 సంవత్సరాలు సుదీర్ఘంగా ఇంగ్లీషు ప్రొఫెసర్ గా సేవలందించిన సందర్భంగా విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆమెను అభినందించారు. సోమవారం యూనివర్సిటీ ఈసీ హాల్ లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో విశ్వ విద్యాలయ సిబ్బంది వీసీని అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ 40 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో తనతో పాటు ప్రయాణించిన ఆంధ్ర యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ, గిరిజనుల కోసం రూపొందిన లిపిని ఆదరించిన ప్రజలు, కుటుంబం, మీడియా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. గిరిజన మహిళనైన తనకు వీసీ గా అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీసీ గా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విద్యాలయంలో జరిగిన అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రస్తావించారు. విశ్వ విద్యాలయాన్ని విద్యాపరంగా, పరిశోధనల పరంగా, అభివృద్ధి పరంగా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలియజేశారు. నారీ ఫెస్ట్, ఫూడ్ ఫెస్ట్, యోగాంధ్ర, వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు, భాషా, శాస్త్రీయ, సాంకేతిక సదస్సులు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. విశ్వ విద్యాలయ చాళుక్య ద్వారం వద్ద విద్యార్థులచే నిర్మించిన సన్ డయిల్ విద్యార్థుల్లోని సృజనాత్మకతకు నిదర్శనం అన్నారు. సమష్టి కృషితో విశ్వ విద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు.

**నన్నయ వర్సిటీకి ఒరిజినల్ డాక్యుమెంట్స్ అందజేత**

ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అనుబంధ క్యాంపస్ లుగా ఉన్న కాకినాడ ఎం.ఎస్.ఎన్. క్యాంపస్, తాడేపల్లిగూడెం క్యాంపస్ లు 2017లో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో విలీనం అయినప్పటికీ వాటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ నన్నయ విశ్వవిద్యాలయానికి రాలేదు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ చొరవతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి తీసుకువచ్చారు. వాటిని సమర్థవంతంగా ఫైలింగ్ చేస్తూ ఈ ప్రత్యేక దినోత్సవంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి కి అందజేశారు. దీనికి సహకరించిన ఆంధ్ర విశ్వ విద్యాలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను సమర్థవంతంగా భద్రపరచడానికి సహకరించిన డాక్టర్ టీ హైమావతిని అభినందించారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఒరిజినల్ డాక్యుమెంట్స్ ను తీసుకువచ్చిన వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ ని విశ్వ విద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ప్రశంసించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## కిర్లంపూడి తాసిల్దార్గా కే సాయికిరణ్ (ఎఫ్ఎసి )

**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కిర్లంపూడి మండలం డిప్యూటీ తహసీల్దార్ గా పని చేస్తున్న కె.సాయికిరణ్ ఇన్చార్జి తహసీల్దార్(ఎఫ్ఏసీ) గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో ఆయన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

## కాకినాడ జిల్లా రిజిస్టర్ గా కె ప్రసాదరావు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కృష్ణాజిల్లా చల్లపల్లి సబ్ రిజిస్టర్ గా పనిచేస్తూ పదోన్నతపై కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన కే. ప్రసాదరావు సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## మోబిలైజేషన్ పోస్టర్ న్ని ఆవిష్కరించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల నైపుణ్యాలను మెరుగు పరిచే ఉద్దేశ్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ద్వారా నైపుణ్య శిక్షణలు అంధించి, వారు తీసుకున్న శిక్షణకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి సంబంధించిన మొబిలైజేషన్ పోస్టర్ ను కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ గారు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది.

ఇందులో భాగంగా, కలెక్టర్ సగిలి షాన్ మోహన్ మాట్లాడుతూ, కాకినాడ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కొక్క స్కిల్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం వారిచే అందించబడే ఈ ఉచిత శిక్షణను అలాగే ఈ అవకాశాన్ని, ఆసక్తి మరియు అర్హత ఉన్న ప్రతి నిరుద్యోగి ఉపయోగించుకోవాలని తెలిపారు.ఇందులో భాగంగా ఈ క్రింద ఇవ్వబడిన కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు అందరూ వినియోగించుకోవాలని కోరుచున్నము.మరిన్ని వివరాలకు పోస్టర్లో పొందుపరిచిన నంబర్లకు కాల్ చేయగలరు. ఈ కోర్సులకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. కోర్సు పూర్తి చేసుకున్న తరువాత కేంద్ర ప్రభుత్వంచే ధృవీకరించబడిన సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. రిజిస్ట్రేషన్ కొరకు ఈ క్రింది లింక్ ద్వారా గూగుల్ ఫారం ఫిల్ చేయవలెను.

## ఫిల్టర్ వాటర్ పైప్ లైన్ కి మరమ్మతులు



**ఏలేశ్వరం (మనసులో మాట) ఫిబ్రవరి 23..** గతంలో ఆర్ అండ్ బి రహదారి జె.అన్నవరం నుండి రమణయ్యపేట నిర్మాణం చేపడుతున్న సమయంలో అప్పటి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ఫిల్టర్ వాటర్ పైప్ లైను దెబ్బతింది. దీంతో పైనున్న నాలుగు గ్రామాలకు ఏలేరు ఫిల్టర్ వాటర్ సదుపాయం సరిగా లేదు. దీంతో అత్యవసరంగా ఆర్ డబ్ల్యు ఎస్ జెఈ సాయి శ్రీ లక్ష్మీ చీకటి సమయం అని చూడకుండా దగ్గర ఉండి పని పనిచేయించారు.

# పేదవాడి ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లు



**అమలాపురం(మనసులో మాట) ఫిబ్రవరి 23 :** అన్నం పరబ్రహ్మస్వరూపమని పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లనీ ఆహారం ఎంతో ముఖ్య మని పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అన్నార్తులకు ఆత్మీయత ను పంచే అన్న క్యాంటీన్ల లో నిర్వహణ పరంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్య వేక్షిస్తున్నామని జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణ పరిశీలనలో భాగంగా సోమవారం జిల్లా పౌరసరఫరాల అధికారి ముగ్గురు సభ్యుల కమిటీ ముమ్మిడివరం రామ చంద్రపురంలలో అన్నా క్యాంటీ న్ల ద్రాక్షారామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో డొక్కా సీతమ్మ మ ధ్యాహ్నబడి భోజన పథకం నిర్వహణనుపరిశీలించారు. ఈ సందర్భంగా అన్న క్యాం టీన్లో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్ రూ.5 రూపాయలు చెల్లించి క్యూ లైన్లో అల్పాహారం తీసుకు న్నారు. ఉదయం అల్పాహారం కోసం వచ్చిన వారి తో కలిసి అల్పాహారం స్వీకరిస్తూ క్యాంటీన్లో అందించే ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది? రుచి సుచిలు ఎలా ఉన్నాయని అని అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాల టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియాతో పాటు సరఫరా చేస్తున్న తాగు నీటిని పరిశీలించారు. అనంతరం అన్న క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడు తూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిన సంకల్పాన్ని దృష్టిలో పెట్టుకోవాలని క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అపరిశుభ్రత అనేది మచ్చుకైనా కనిపిం చకూడదని సిబ్బందికి స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహారపదార్థాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఆకలితో ఉన్నవాటికి పట్టెడన్నం పెట్టడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని, ఇలాంటి మంచి కార్యక్ర మంలో పనిచేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావించి నిబద్ధతతో సేవలందించాలని సూచించారు. ఎక్క డా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ ను నిర్వహించాలని డీఎస్ఓ సూచించారు. అన్న క్యాంటీన్ నిర్వహణలో ప్రజా అభిప్రాయం సేకరిం చేందుకు క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజా అభిప్రా యాలను పరిగణన లోకి తీసుకుని మరింత సమర్ధ వంతంగా అన్నాక్యాంటీన్ల ను నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్లు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అం దించేందుకు పనిచేస్తు న్నాయన్నారు. ప్రజలకు శు భ్రమైన, పోషకమైన ఆహారం అందేలా అధికా రులు సిబ్బంది కృషి చేయాలని సూచించారు ఆహార నాణ్యత, పరి శుభ్రత, మరియు సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సంబంధిత అధికారులకు తెలియజే శారు. ప్రజలు కూడా తమ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ రామయ్య మున్సిపల్ కమిషనర్లు రామచంద్రపురం రాజు ముమ్మిడివరం రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు విస్తృతమైన ఏర్పాట్లు

- మార్చి 16 నుంచి ఏప్రిల్ 01 వరకు పరీక్షలు నిర్వహణ
- ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న 24,019 మంది అభ్యర్థులు
- 11,815 మంది బాలురు, 12,204 మంది బాలికలు పరీక్షలకు సిద్ధం
- జిల్లాలో పదవతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి

**ఏలూరు, ఫిబ్రవరి 23(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం పదవతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్.ఎస్.సి. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచెయ్యాలని దిశానిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రాలు వద్ద తాగునీరు, విద్యుత్తు, శానిటేషన్, భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు రవాణా, భద్రపరిచే విధానం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వైద్యశాఖ ద్వారా అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు మార్చి2026 16-03-2026 నుండి 01-04-2026 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించ బడనున్నాయని అన్నారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని, ఈ పరీక్షలకు మొత్తం 24,019 మంది అభ్యర్థులు నమోదు కాగా, అందులో రెగ్యులర్ విభాగంలో బాలురు 11,117 మంది, బాలికలు 11,873 మంది కలిపి 22,990 మంది హాజరు కానున్నారని, ఒకసారి ఫెయిల్ అయ్యి మరల పరీక్షకు హాజరయ్యే బాలురు 698 మంది, బాలికలు 331 మంది కలిపి 1029 మంది హాజరు కానున్నారు. మొత్తం గా బాలురు 11,815 మంది, బాలికలు 12204 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు 133 కేంద్రాల్లో నిర్వహించడం జరుగు తుందన్నారు. ఇందుకు సంబంధించి 133 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 133 మంది డిపార్ట్మెంట్లు అధికారులు, 3 అదనపు డిపార్ట్మెంట్లు అధికారులు,62 మంది కస్టోడియన్స్ అధికారులు, 6 మంది ఫ్లేయింగు స్క్వాడ్లు బృందాలు, 11 మంది రూటు అధికారులు, 11 మంది సహాయ రూటు అధికారులు నియమించడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో ఏపీ ఓఎస్ఎస్ వోకేషనల్ పబ్లిక్ పరీక్షలు ఇంటర్మీడియట్ 2.3.2026 నుంచి 13.3.2026 వరకు ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 12 గంటలు వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు.4 కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు 736 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.

ఏపీ ఓఎస్ఎస్ వోకేషనల్ పబ్లిక్ పరీక్షలు ఎస్ఎస్సి పరీక్షలు 16.3.2026 నుంచి 28.3.2026 వరకు ఉదయం 9.30 గంటలు నుండి మధ్యాహ్నం 12.30 గంటలు వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. 11 కేంద్రాల్లో నిర్వహించే ఈ పరీక్షలకు 803 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. మొత్తం ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి ఒకేషనల్ కోర్సులో పరీక్షలకు 1539 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

# ఆరోగ్యకరమైన కళ్ళతోనే సంతోషకరమైన జీవితం

**- పాటంశెట్టి సూర్యచంద్ర**



**కిర్లంపూడి (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కంటి సమస్యలను అశ్రద్ధ చేయవద్దని కంటి నుండి నీరు కారుట, కళ్ళల్లో పుసుకులు కట్టుట, కళ్ళు దురద, కళ్ళలో నుండి నీరు కారుట, కళ్ళు మంటలు, కంటి చూపు మందగించుట తరచూ తలనొప్పి రావటం మొదలగు కంటి సమస్యలు ఉంటే అందుబాటులో ఉన్న కంటి వైద్యులను సంప్రదించాలని సమస్య తీవ్రమవ్వకుండానే తగిన వైద్యం చేయించుకోవడం వలన కంటి చూపు కోల్పోకుండా మెరుగైన కళ్ళతో అందరూ ఆనందంగా ఉండవచ్చని సూర్యచంద్ర ప్రజలను కోరారు. కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురం శృంగరాయునిపాలెం గ్రామాల శివాలయం ప్రాంగణంలో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యుల వైద్య బృందంచే ఈ వైద్య శిబిరంలో సుమారు 800 మందికి వైద్య పరీక్షలు చేయగా 350 మందికి కళ్ళజోళ్ళు ఉచితంగా ఇచ్చే విధంగాను, 70 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసే విధంగా ఏర్పాటు జరుగుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.పేదలకు మెరుగైన కంటి చూపు కోసం శ్రీ కిరణ్ కంటిఆసుపత్రి వ్యవస్థాపకుడు సంకురాత్రి చంద్రశేఖర్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని సూర్యచంద్ర కొనియాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీమ్ సూర్యచంద్ర యూత్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 9వ వార్షికోత్సవ వేడుకలు



**కోటనందూరు (మనసులో మాట )ఫిబ్రవరి 23..** తుని మండలం, ఎన్ సూరవరం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 9వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. ఆలయ ధర్మకర్త చింతమనీడి నాగ సోమరాజు (అబ్బాయి), శివలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో గణపతి పూజ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాభిషేకములు, హోమం లు పూర్ణాహుతి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణం, కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మరియు యనమల రాజేష్, తుని మున్సిపల్ చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, తుని, తొండంగి మండలాల నుండి తుని పట్టణము నుండి రాజకీయ ప్రముఖులు, అధికారులు, ప్రజలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతమనీడి అబ్బాయి మీడియాతో మాట్లాడుతూ 2017 వ సంవత్సరంలో ఎన్. సూరవరం గ్రామంలో దేవాలయము నిర్మాణం జరిపించి స్వామివారిని ప్రతిష్టించిన దగ్గర నుండి మా గ్రామముతో పాటు ఇరుగుపొరుగు గ్రామాల ప్రజలు ఆయుష్ ,ఆరోగ్యాలు, పాడిపంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని , ఈ ఆలయంలో వివాహాది శుభకార్యములు కూడా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ సంవత్సరం కూడా స్వామివారికి వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమాలన్నీ నా ద్వారా జరగడం నాకు పూర్వజన్మ సుకృతం అని, ఈనాటి కార్యక్రమంలో సుమారుగా 10వేల మంది భక్తులు వచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఈ కార్యక్రమానికి వచ్చిన రాజకీయ ప్రముఖులకు, అధికారులకు, ప్రజలకు, మిత్రులు శ్రేయోభిలాషులు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు మండలం నుండి గాడి రాజబాబు, పోతల సూరిబాబు, అంకంరెడ్డి రమేష్, డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, దంతులూరి చిరంజీవిరాజు, పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, వాసం నాగేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ, సామినీడి కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.



# నన్నయతో తరమండల్ టెక్నాలజీస్ ఎంవోయూ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం, తరమండల్ టెక్నాలజీస్ మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) జరిగింది. సోమవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్ ప్రసన్నశ్రీ అధ్యక్షతన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేవీ స్వామి, తరమండల్ టెక్నాలజీస్ తరఫున వ్యవస్థాపకుడు, సీఈవో ఏ వినీల్ జుడ్సన్ సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ బీ టెక్, పీజీ విద్యార్థులకు స్పేస్, డిఫెన్స్, క్వాంటం టెక్నాలజీలలో మైనర్, స్పెషలైజేషన్ కోర్సులు తీసుకురావడానికి ఎంవోయూ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పరిశ్రమ నిపుణుల ద్వారా బోధన, వర్క్షాపులు, ఇంటర్న్షిప్లు లభిస్తాయన్నారు. మూడు సంవత్సరాల కాల వ్యవధి గల ఈ ఎంవోయూ లో సంయుక్త పరిశోధన, ప్రాజెక్టుల అమలు చేస్తామని చెప్పారు. ఎంఓయూ ప్రక్రియను సహకరించిన ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ శీలం రాజ్యలక్ష్మి, ఐ,క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ వీ పెర్సిస్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ పీ విజయ నిర్మల, డాక్టర్ డీ జ్యోతిర్మయి, డాక్టర్ పీ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ కే రమణేశ్వరి, ప్రొఫెసర్ డీ కళ్యాణి, డాక్టర్ టీ హైమవతి, డాక్టర్ ఏ మట్టా రెడ్డి, వీ రాజశేఖర్, బీవీ వంశీకృష్ణపాల్గొన్నారు.

### జంగారెడ్డిగూడెంలో డ్రగ్ కంట్రోల్ అధికారుల

# మెరుపు తనిఖీలు మూతపడ్డ మెడికల్ షాపులు!




**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో డ్రగ్ కంట్రోల్ అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీలు స్థానిక మెడికల్ షాపుల యజమానుల్లో కలకలం రేపాయి. మధ్యాహ్నం నుండి అధికారులు పట్టణంలోని పలు మందుల షాపుల్లో రికార్డులను, నిల్వలను పరిశీలిస్తుండటంతో వ్యాపారుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది.

**తనిఖీల వేళ.. షాపుల మూసివేత!**

ఒకపక్క అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తుండగా, మరోపక్క విచిత్రమైన పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయానికి పట్టణంలోని సుమారు 20 మెడికల్ షాపులు ఒక్కసారిగా మూతపడ్డాయి. సాధారణంగా వ్యాపార వేళల్లో షాపులు తెరిచి ఉండాల్సి ఉండగా, పెద్ద సంఖ్యలో దుకాణాలు మూసివేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**అనుమానాల వెల్లువ:**

ఈ మూసివేత వెనుక ఉన్న అసలు కారణంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

యజమానులు తమ వ్యక్తిగత కారణాలతో షాపులు మూసివేశారా?

లేక అధికారుల తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు బయటపడతాయనే భయంతో, తనిఖీల నుండి తప్పించుకోవడానికే షాపులు మూసివేసి వెళ్ళిపోయారా?

అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారుల రాకతో ఒక్కసారిగా ఇన్ని షాపులు మూతపడటం వెనుక ఏదైనా మర్మం ఉందా అనే కోణంలో స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై డ్రగ్ కంట్రోల్ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ప్రశాంతంగా ఇంటర్ ప్రథమ థియరీ పరీక్షలు



**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కాకినాడ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్2026 థియరీ పరీక్షలు జనరల్ మరియు వృత్తి విద్య (వొకేషనల్) మొదటి సంవత్సరం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.సోమవారం నాటి పరీక్షకు మొత్తం 20,774 మంది విద్యార్థులు పరీక్షలకు కేటాయించగా, 20,104 మంది హాజరయ్యారు. 670 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల పర్యవేక్షణకు 3 ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు 3 సిట్టింగ్ స్క్వాడ్లు నియమించబడ్డాయి. రాష్ట్ర పరిశీలకులు జయలక్ష్మి 5 పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణను పరిశీలించారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. కేశవ రావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు డా. జె. రాంబాబు (డి ఈ సి 1/ హెచ్ పిసి ), వి. శ్రీనివాస్ ( డి ఈ సి2), డి.వి.కె. వర్మ ( డి ఈ సి 3) పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను సమీక్షించారు.పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.



## పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారానికి
# ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి
### -జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**పల్నాడు, ఫిబ్రవరి 23, (మనసులో మాట):** సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 151అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## హాస్పిటల్ నిర్లక్ష్యంతో
# మహిళ మృతి

- గత పది నెలలుగా న్యాయం కోసం చేసిన ప్రయత్నాలు విఫలం
- బాధిత కుటుంబం అండగా ఉంటాం
- కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్, రాష్ట్రలో నారా లోకేష్‌దృష్టికి తీసుకెళ్తా
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకుడు పులి ప్రసాద్



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23 :** హాస్పిటల్ నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిందని ఆ బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకుడు పులి ప్రసాద్ అన్నారు. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొప్పుల నూకరత్నం అనారోగ్యంగా ఉందని కుటుంబ సభ్యులు గోకవరంలోని ప్రైవేట్ హాస్పటల్ కు గత పది నెలల క్రితం తీసుకెళ్ళడంతో సరైన వైద్యం చేయక పోవడం వలనే నూకరత్నం మృతి చెందిందని ఇదే విషయాన్ని జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్లగా కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఆ కమిటీ వారు ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యానికి లొంగిపోయి తప్పుడు నివేదికలు ఇచ్చారని దీంతో హాస్పిటల్ లో చేసిన వైద్య రిపోర్టులో తేడాగా ఉందని తెలిసిన కావాలనే అధికారులు తప్పుదారి పట్టిస్తు తప్పుడు రిపోర్టు ఇవ్వడం జరిగిందని అటువంటి అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్యమానికి సిద్ధపడుతున్నట్లు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకుడు పులి ప్రసాద్ తెలిపారు. ఆమె అనారోగ్య కారణాల వల్ల కాకుండా, హాస్పిటల్ వైద్యులు, యాజమాన్య నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందిందని జిల్లా వైద్య అధికారి దృష్టికి పదేపదే తీసుకెళ్ళడంతో ఒక కమిటీ వేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ వారు ఏమీ పట్టించుకోకుండా అసలు ఎంక్వైరీ వచ్చినప్పుడు బాధితులను ఎవరిని పిలవకుండా డాక్టర్ కు అనుకూలంగా ఎంక్వయిరీ చేసి వెళ్ళిపోయరని పులి ప్రసాద్ ఆరోపించారు . ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కుదిపివేసిందన్నారు. ఈ ఘటన పై బాధిత కుటుంబ సభ్యులు సంబంధిత నాయకులను, అధికారులను ఆశ్రయించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదన్నారు. న్యాయం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని పార్టీ నాయకుడు పులి ప్రసాద్ అన్నారు. హాస్పిటల్ నిర్లక్ష్యం పై న్యాయ పోరాటం చేస్తామని, బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకునేలా కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వంలో నారా లోకేష్ దృష్టికి కూడా తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పులి ప్రసాద్ స్పష్టం చేశారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు ఆమె పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని, న్యాయం సాధించే వరకూ తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు

# మీ కోసం పిజి ఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్
### రాబిస్ వ్యాధి నివారణ అవగాహన స్టిక్కర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి




**కాకినాడ (మనసులో మాట) ఫిబ్రవరి 23..** కమిషనర్, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కలెక్టర్ వారి చాంబర్ నందు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ సాగిలి షాన్ మోహన్ వారు వైద్య ఆరోగ్య శాఖకు సంబందించి మీ కోసం పి జి ఆర్ ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 కలిగిన 2 వేల గోడపత్రికలు , 2 వేల స్టిక్కర్ లను ఆవిష్కరించారు. ఈ హెల్ప్ లైన్ ద్వారా ఆరోగ్య ప్రోత్సాహక సేవలు, ప్రాదమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ మరియు సిబ్బంది అనుచిత ప్రవర్తన పై పిర్యాదులు, జనన,మరణ నమోదు ధృవీకరణ, కుటుంబ ఆరోగ్య సర్వీసులు గర్భవతి,శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాలు, క్యాన్సర్, డయాబెటిస్, హృద్రోగాల నివారణ, మలేరియా, డెంగ్యు వంటి వెక్టార్ వ్యాదుల నియంత్రణ, క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు మరియు ప్రోత్సాహకాలు , కంటి వ్యాదుల నివారణ మరియు శస్త్ర చికిత్సలు,పెన్షన్ లు (డయాలసిస్, పెరలిసిస్ మరియు ఇతర సంబంధిత వ్యాధులు) పై విషయాల పై ప్రజలు రాష్ట్ర అధికారులకు పిర్యాదులు అందజేసే వెసులుబాటు కల్పించడం జరిగింది. ఈ అవగాహన పోస్టర్, స్టికర్ లను జిల్లాలో గల ప్రాధమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రి మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కాకినాడ వారి ప్రాంగణం లలో ప్రదర్శన చేయాలని సూచించారు. అదేవిధంగా రాబిస్ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో మరింత అవగాహన కొరకు 3 రకాల 3 వేల స్టిక్కర్ లను జిల్లాలోని ప్రాధమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రి మరియు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కాకినాడ వారి ప్రాంగణం లలో ప్రదర్శన చేసేలా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె. నరశింహా నాయక్, జిల్లా ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డా. కె.వి. సుబ్బరాజు, , డి.ఎం.ఒ ఐ/సి డా.ఐ.ప్రభాకర్, ఇన్ ఛార్జ్ డిస్ట్రిక్ట్ ఎపిడిమోలాజిస్ట్ డా. ప్రత్యూష, డిప్యూటీ డెమో కె. సూర్య చంద్ర రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ లో అందిన అర్జీలు
# పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి

- అర్జీదారులు సమస్యలు క్షుణ్ణంగా అధ్యయనం చేస్తేనే శాశ్వత పరిష్కారం అవుతాయి.
- అర్జీదారులు సంతృప్తి పొందే స్థాయిలో ఫిర్యాదులు పరిష్కారం ఉండాలి - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ఏలూరు, ఫిబ్రవరి 23(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, కెఆర్ సీసీ డిప్యూటీ కలెక్టరు యల్. దేవకిదేవి, జిల్లా సర్వే సహాయ సంచాలకులు అన్సారీ లు స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజలు నుండి స్వీకరించిన అర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగానే నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్నారు. అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే ఆయా శాఖలు అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలోకి అధికారులు వెళ్ళి లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

**ఈ రోజు అందిన అర్జీలలో కొన్ని...**
భీమడోలు మండలం భోగాపురం నివాసి రేవులగడ్డ పౌలురాజు మాకు విద్యుత్తు స్తంభాలు వేశారు కాని విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వలేదని కరెంటు లేక పిల్లలతో చాలా ఇబ్బందులు పడుచున్నామని మాకు కరెంటు వచ్చేలా చూడగలరని కోరారు, ఏలూరు మండలం సత్రంపాడు నివాసి బట్టు ప్రేమవాణి నా భర్త గృహ హింస పెట్టుచున్నారు నాకు న్యాయం చెయ్యాలని కోరారు, వేలేరుపాడు మండలం రేపాకగుమ్మ నివాసి నల్లం శ్రీనివాస్ నా ఇల్లు ముంపుకు గురైంది నష్టపరిహారం మంజూరు అయింది కాని డబ్బులు జమకాలేదని డబ్బులు ఇప్పించాలని కోరారు, పెదవేగి మండలం వీరన్నపాలెం గ్రామ నివాసి వాయిల దుర్గమ్మ మా వీధిలో అయిదు మందికి ఇండ్లు మంజూరు అయ్యాయని స్లాబులు వరకు నిర్మించుకున్నామని మిగతా డబ్బులు మంజూరు చేస్తే గృహనిర్మాణాలు పూర్తి చేసుకుంటామని కోరారు, ఏలూరు అర్బన్ చేపలతూము సెంటరు బోట్ల సూరిబాబు ఇంటి స్థలం మంజూరు చేశారు సంతోషం ఇల్లు కట్టుకోవడానికి కూడా ఋణం కూడా మంజూరు చెయ్యాలని కోరారు, రెవిన్యూ క్లినిక్ లు మండలాలు వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేసి స్వీకరించారు. వీటిలో భూసేకరణ సంబంధిత సమస్యలు, ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు, రీసర్వేలో తేడాలు, రీ సర్వే తిరిగి చెయ్యాలని, తదితర ఇతర భూసమస్యలు ఉన్నాయి.

## అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన తాగునీరు మరుగుదొడ్ల
# నిర్మాణం పనులను వేగవంతం చేయండి..
### - అధికారులను ఆదేశించిన కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట ) ఫిబ్రవరి 23..** జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి మార్చి 5 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.
జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించే నిమిత్తం చేపట్టిన నిర్మాణాల పురోగతిపై సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఐ సీ డీ ఎస్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏ పీ ఈ డబ్ల్యు ఐ డీ సీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలకు తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు, గతంలో నూతనంగా నిర్మాణం చేపట్టి, అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ కేంద్రాలు వంటి అంశాలపై ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సురక్షితమైన మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించే నిమిత్తం చేపట్టిన నిర్మాణ పనులు ప్రత్యేక దృష్టి పెట్టి, వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 125 అంగన్వాడీ కేంద్రాలకు తాగునీరు, 101 అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న ఈ పనులను రానున్న మార్చి 5 నాటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులక స్పష్టం చేశారు. అదేవిధంగా గతంలో నూతన అంగన్వాడీ భవనాల నిమిత్తం నిర్మాణ పనులు ప్రారంభించి, ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న 155 భవనాలను తిరిగి పనులు ప్రారంభించేందుకు అయ్యే వ్యయం, చేపట్టాల్సిన పనులు వివరాలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవీఎస్ శ్రీనివాసరావు, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ వెంకటపతి, ఆర్డబ్ల్యుఎస్ డీడీ శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో
# నిరుపేదలకు ఆరోగ్య భరోసా
### నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక భరోసా
### సీఎం సహాయ నిధి కీ దరఖాస్తులు - టీడీపీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 23:** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని గ్రామాలలో అనారోగ్య సమస్యలతో అప్పులు చేసి ప్రవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా కుదేలైన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా నిస్తుందని ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులు 10 కుటుంబం లకు మండల టిడిపి అధ్యక్షుడు బోల్ల పుల్లయ్య,ప్రధాన కార్యదర్శి కణితి మధు రాశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ చొరవతో రంపచోడవరం నియోజవర్గంలో 111 కుటుంబాలకు 78 లక్షల 48 వేల రూపాయలు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రతి చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లిన ప్రతి పనిని తీరుస్తూ నిరంతరం ప్రజల సమస్యలపై పరివేక్షిస్తున్నారని నియోజక వర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాల అవసరాలు తీరుస్తూ ఎంతో స్ఫూర్తిగా ఎమ్మెల్యే పనితీరు ఉన్నదని వారి సహాయ సహకారాల తోటే ఎటపాక మండలంలో ఈ మధ్యకాలంలో ఎన్నో కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందాయని గౌరవ ఎమ్మెల్యే శిరీష భాస్కర్ సహాయ సహకారాలు ఎటపాక మండలం పై ఎల్లప్పుడూ ఉండాలనిఅన్నారు.



## వీసీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవిఎన్ మాధవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం యూనివర్సిటీ సందర్శించిన ఆయన వీసీ ని మర్యాదపూర్వకంగా కలసి విశ్వ విద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ విశ్వ విద్యాలయ అభివృద్ధిని, ఏడాది కాలంలో చేపట్టిన ప్రగతి పనులను వివరించి, వర్సిటీకి అవసరమైన వనరులు, వసతులును తెలియజేశారు. యూనివర్సిటీ నుండి సైన్స్ అండ్ టెక్నాలజీ నేపథ్యంలో ప్రాజెక్ట్స్ తీసుకురావాలని, నూతన కోర్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి జిల్లాల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉన్నత విద్యకు కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, సరైన మార్గదర్శకంతో వాటి ఫలాలను అందుకోవాలని తెలియజేశారు. విశ్వ విద్యాలయ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించిన మాధవ్ ను వీసీ శాలువాతో సన్మానించి నన్నయ జ్ఞాపికను, యూనివర్సిటీ డైరీని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ నాగేంద్ర, రాష్ట్ర యువ ప్రధాన కార్యదర్శి బీ ఆదిత్య, ఆకుల శ్రీధర్, యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ డాక్టర్ టీ హైమావతి, లీగల్ ఆఫీసర్ నందేపు నాగేంద్రరావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌లో 365 ఫిర్యాదులు
### - జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23:** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి ఇతర శాఖల అధికారులతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల వారీగా పరిశీలించి, సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 365 ఫిర్యాదులు అందాయన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి ఫిర్యాదును గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పుంత దారి ఆక్రమణపై
# ముదిరిన వివాదం..

- పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద రైతులు ధర్నా..
- 'పాడా' కార్యాలయంలో కబ్జా ఆపాలంటూ వినతి పత్రం



**పిఠాపురం, (మనసులో మాట )ఫిబ్రవరి 24:** పిఠాపురం గోర్స రోడ్డులోని పుంత దారి ఆక్రమణ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. తరతరాలుగా తమ సాగు భూములకు ఆధారమైన దారిని విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం సభ్యులు కబ్జా చేస్తున్నారంటూ రైతులు ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (పి.డి) శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు.

**వందల ఏళ్ల చరిత్రను కాలరాస్తున్నారు..**
ఈ సందర్భంగా రైతులు యనమండ్ర సూర్యనారాయణ, దండ శ్రీను మాట్లాడుతూ.. గోర్స రోడ్డులోని ఈ పుంత దారి వందల ఏళ్లుగా రైతులు, రైతు కూలీల రాకపోకలకు ఏకైక మార్గమని తెలిపారు. అటువంటి దారిని శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం సభ్యులు తమ స్వార్థం కోసం ఆక్రమించుకుని, రైతులకు దారి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పీఠం సభ్యుల వైఖరి వల్ల వ్యవసాయ పనులు సాగక తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**నిలదీస్తే ఎదురు కేసులా- రైతుల ఆగ్రహం..**
ఆక్రమణల గురించి ప్రశ్నిస్తే పీఠం సభ్యులు దౌర్జన్యానికి దిగడమే కాకుండా, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమపైనే పోలీసులకు అబద్ధపు ఫిర్యాదులు చేస్తూ తప్పుడు కేసులు పెడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తిని ప్రబోధించాల్సిన పీఠం సభ్యులు, రైతుల నోరు కొట్టడం భావ్యం కాదని వారు విమర్శించారు.

**అధికారుల స్పందన..**
వినతిపత్రం స్వీకరించిన పి.డి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పుంత దారి సమస్యను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం అది పుంత దారిగా ఉంటే వెంటనే ఆక్రమణలను తొలగించి రైతులకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.
తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారుల చెర నుండి తమ దారిని విడిపించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెనుగంటి వెంకటరమణ, సూర్యకిరణ్ ఇతర బాధిత రైతులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## టీడీపీకి టిల్లపూడి రాజీనామా

### పార్టీ నాయకుల వేధింపులతో తీవ్ర మనస్తాపం

**తాళ్లరేవు (మనసులో మాట) ఫిబ్రవరి 23:** మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు సుంకరపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసారు. సోమవారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిల్లపూడి మాట్లాడుతూ తాను వైఎస్సార్సీపీ మద్దతుతో సర్పంచ్గా గెలుపొందనన్నారు. అయితే 2024 ఎన్నికల ముందు గ్రామాభివృద్దే ధ్యేయంగా స్థానిక నాయకులు, ప్రజల ఆకాంక్షల మేరకు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఐదేళ్లపాటు సర్పంచ్ గా గ్రామ పంచాయతీలో విశేష సేవలందించినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేయగలిగానని, అలాగే రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేసినట్లు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొందరు, ప్రతిపక్ష పార్టీ నాయకులతో చేతులు కలిపి తనపై లేనిపోని బురదజల్లుతూ, దాడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గత ఎన్నికలలో తనపై పోటీచేసి ఓటమి పాలైన టీడీపీ సీనియర్ నాయకుడు మోపూరి వెంకట రెడ్డినాయుడు గ్రూపు రాజకీయాలతో తనపై అనేక పిర్యాదులు చేస్తూ తనను మానసికంగా కృంగదీస్తున్నట్లు తెలిపారు. తన స్వంత స్థలంలో నిర్మాణాలు చేయకుండా అడ్డుకోవడంతోపాటు దుర్భాషలాడుతూ వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో తీవ్ర మనస్తాపం చెంది టీడీపీకి, పార్టీ సభ్యత్వనాకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తాను ఎటువంటి అవినీతికి పాల్పడలేదని నాగేశ్వరరావు స్పష్టం చేసారు. ప్రజల మద్దతుతో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తానని తెలియజేసారు. తెలుగుదేశం పార్టీలో ఇప్పటివరకు తనకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కులాన్ని కవచంగా చేసుకుని రాజకీయాలు చేయొద్దు

### ముద్రగడపై ఎంపీ సానా సతీష్ బాబు ఘాటు వ్యాఖ్యలు



**కాకినాడ( మనసులో మాట) ఫిబ్రవరి 23..** కాపు సమాజం పేరుతో రాజకీయ నాటకాలు ఆడుతున్న ముద్రగడ పద్మనాభంపై రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.కులాన్ని అడ్డం పెట్టుకుని చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిని సమర్థించడం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆయన మండిపడ్డారు. గుంటూరు లో ముద్రగడ పద్మనాభరెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ సానా సతీష్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు.ముద్రగడ తీరును తీవ్రంగా ఎండగట్టిన ఆయన మీరు పేరు మార్చుకున్న రోజే కాపుల గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోయారు.కాపుల ఆత్మగౌరవాన్ని రాజకీయ స్వార్థం కోసం ఉపయోగించుకోవడం మానుకోండి, అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని అవమానించే లా మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ కులం పేరుతో కవచం కట్టడం సిగ్గుచేటని అన్నారు.అటువంటి వ్యాఖ్యలు మీ కుటుంబ సభ్యులపై వస్తే ఎలా స్పందిస్తారు? ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి," అని ప్రశ్నించారు.అంబటి అరెస్టు పూర్తిగా చట్టపరమైన ప్రక్రియలో భాగమని,దానికి కుల రంగు పూసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం దురుద్దేశపూరిత రాజకీయమని విమర్శించారు. అంబటి రాంబాబు గతంలో కాపులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా ముద్రగడ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించిన సతీష్ బాబు,కాపు నేతలను ఓటు బ్యాంక్గా ఉపయోగించుకున్నది
వైసీపీ కాదా అని వ్యాఖ్యానించారు.

వైసీపీ హయాంలో కాపులను ఓటు బ్యాంక్గా వాడుకుని,ఇప్పుడు మళ్లీ కుల భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం రాజకీయ దివాళా చర్య అని విమర్శించారు. కుల రాజకీయాలు చేసి ప్రజలను మభ్యపెట్టే రోజులు ముగిశాయని స్పష్టం చేశారు.కాపుల అభివృద్ధి,సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు.

ప్రతి వేదికపై కాపుల పేరును ప్రస్తావిస్తూ వారినే అవమానించే విధంగా వ్యవహరిస్తున్న ముద్రగడ పద్మనాభం మరియు ఆయన పార్టీ కాపు సమాజానికి క్షమాపణ చెప్పాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు డిమాండ్ చేశారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను

# నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

### - అధికారుల ఆదేశించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట ) ఫిబ్రవరి 23..** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో నమోదైన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్.శ్రీధర్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు డీఎల్పీవో వాసుదేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 745 అర్జీలు అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఒకే అంశంపై మళ్ళీ మళ్ళీ దఖలయ్యే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నూరు శాతం సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని ఆయన ఆయన అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 44 అర్జీలు..**
రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో తిప్పే నాయక్.. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 44 అర్జీలు అందాయని డీఆర్వో వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

### - సిఐటియు మండల కార్యదర్శి పులుసు బాలకృష్ణ



**ఎటపాక( మనసులో మాట) ఫిబ్రవరి 23:** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేపడుతున్న రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు సోమవారం ఎటపాక లోని సిడిపిఓ కార్యాలయం వద్ద ప్రారంభమయ్యాయి. రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా నాయకులు ఐ వి, సిఐటియు మండల కన్వీనర్ పులుసు బాలకృష్ణ, కో కన్వీనర్ తోట శ్రీను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచడం లేదన్నారు. 2023 డిసెంబర్లో 42 రోజుల సమస్య చేపట్టినప్పుడు, ముగింపు సందర్భంగా 2024 జులై నుండి వేతనాలు పెంచుతామని ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చిందనీ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా వేతనాలు పెంచాలని అనేక దఫాలుగా ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగిందని, అయినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని అన్నారు. రాబోయే బడ్జెట్లో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కోరారు. కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని, అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రాటిటీ అమలుకు గైడ్లైన్స్ రూపొందించాలని , వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, మే నెల అంతా వేసవి సెలవులు కు జీవో ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు చేయాలనే డిమాండ్ తో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతం అవ్వాలని కోరారు. ఈ దీక్షలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు జీ సుశీల, బి సూర్యకుమారి, కోశాధికారి విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

### - హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్..
### - రైతు సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని విజ్ఞప్తి



**పిఠాపురం( మనసులో మాట) ఫిబ్రవరి 23:** పిఠాపురం వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల యూనియన్ తరపున సోమవారం పాడా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు. సహకార సంఘ బ్యాంకుల్లో ఉద్యోగస్తులుగా ఉన్న తమకు ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని ఫలాలు సక్రమంగా అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 2051 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ( ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 16 నుండి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 36 ప్రకారం హెచ్ఆర్ పాలసీని తక్షణమే అమలు చేయాలని, వేతన సవరణ రిటైర్మెంట్ వయస్సు పెంపు వంటి అంశాలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ముఖ్య డిమాండ్లు:

జీవో 36 అమలు: 01-03-2019న విడుదల చేసిన జీవో ప్రకారం రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీల ద్వారా హెచ్ఆర్ పాలసీని తక్షణమే అమలు చేయాలి.

వేతన సవరణ: 2019,2024 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న వేతన సవరణలను చేపట్టాలి.

క్రమబద్ధీకరణ: 2019 తర్వాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలి.

ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే రిటైర్మెంట్ వయస్సును62 కి పెంచాలి.

సహకార సంఘం ఉద్యోగుల సమ్మెకు పిఠాపురం సిఐటియు కరణం విశ్వనాథం, కుంచే చిన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పప్పుల వీరబాబులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం పాడా కార్యాలయం వద్ద పీడీ గారికి ఉద్యోగ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ, "గత ఐదేళ్లుగా శాంతియుతంగా విన్నవించినా ప్రభుత్వం స్పందించకపోవడంతోనే సమ్మెకు దిగాల్సి వచ్చింది. ఈ సమ్మె వల్ల రైతులకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరిస్తే విధుల్లోకి చేరుతామని" తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ. సత్యనారాయణ రెడ్డి, కూరాకుల విజయ రాఘవులు, గుండం కామేశ్వరరావు, అడపా సత్యనారాయణ, మొగలి వీరభద్రరావు, ఏ. గోవిందరాయుడు, యాతం వీరవెంకట సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గడప లోపలే కులం గడప దాటితే హిందువులం

### - ఆర్ఎస్ఎస్ సద్భావన సదస్సులో వక్తల సందేశం



**గోకవరం (మనసులో మాట), ఫిబ్రవరి 23 :** గడప లోపలే కులం గడప దాటితే హిందువులం అని ఆర్ఎస్ఎస్ సద్భావన సదస్సులో వక్తల సందేశం ఇచ్చారు. మండల కేంద్రం కోరుకొండ రెడ్డి పంతులు సత్రంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సద్భావన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా గో సేవ సహప్రముఖ్ ఓలేటి నారాయణ కుమార్, రాజమండ్రి జిల్లా ఆర్ఎస్ఎస్ సేవా ప్రముఖ్ శివ బాల విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం ఏదైనప్పటికీ హిందూ సమాజమంతా సంఘటితంగా ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వాళ్ళు హిందూ సమాజాన్ని కులం పేర మతం పేర విభజించి పాలించారన్నారు. హిందువులలో అనైక్యత కారణంగా వందల సంవత్సరాలు ఈ దేశం విదేశీయుల విధర్మీయుల పరిపాలనలో మగ్గిపోయిందని , హైందవ చైతన్యమే భారత సంక్షేమమని , భారత సంక్షేమమే విశ్వ కళ్యాణమని సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకునేదే హిందూ ధర్మం అని, సర్వేజనా సుఖినోభవంతు, లోకాన్ సమస్తా సుఖినోభవంతు అని కోరుకునేదే సనాతన ధర్మం అని, కుల వైసమ్యాలతో హిందూ సమాజం విచ్ఛిన్నం కాకూడదన్నారు. ఈ సమాజంలో అంటరాని వాళ్ళు అంటూ ఎవరూ లేరని అన్ని కులాలు అన్ని వర్గాలు సోదర భావంతో దేశ సేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, మట్టా మంగరాజు, రిమ్మలపూడి సుబ్బరాజు, ఇనకోటి బాపన్న దొర, ఉంగరాల ఆది విష్ణు, అడపా దొరబాబు, ఏగి సాంబశివ, కొత్తపల్లి సత్యనారాయణ, పంతం సత్తిబాబు, సూరపురెడ్డి రమణ, ముక్క శ్రీను, ముప్పిడి నాగేశ్వరరావు, కటకం బూరయ్య, కామిశెట్టి నాగేశ్వరరావు, మిరియాల వెంకన్న దొర, దాడిశెట్టి శ్రీను, మారిసీడి రంగబాబు, తగరంపూడి గణపతి, పచారి నరసింహమూర్తి, రాపేటి సూర్యచంద్రం, సత్తిరాజు సుబ్రహ్మణ్యం, కాశీభట్ల నరసింహమూర్తి, సుంకర త్రిమూర్తులు, కరి బండి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

### హామీలు అమలు చేయాలని డిమాండ్

**తణుకు మనసులో మాట ఫిబ్రవరి 23.** కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ హెచ్చరించారు. సోమవారం స్థానిక కోర్టు సెంటర్లో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమాన్ని కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. రాజారామ్మోహన్రాయ్ ఎర్ర రిబ్బన్లు ధరింపజేసి ప్రారంభించారు.
కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఉపాధి విరమణ భృతి అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలని, వేతనంతో కూడిన వైద్య సెలవులు కల్పించాలని, సహాయకులకు పదోన్నతుల మార్గదర్శకాలు అమలు చేయాలని, మే నెల మొత్తాన్ని సెలవుగా ప్రకటించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా నాయకులు ఏ. అజయకుమారి, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు బి. వసంతకుమారి, కార్యదర్శి యం. మధుశీల, జిల్లా నాయకుడు కామన మునిస్వామి మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అంగన్వాడీలు అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో 42 రోజుల పాటు ఆందోళన చేపట్టామని గుర్తుచేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు నాయకులు, అంగన్వాడీలు పాల్గొన్నారు. తణుకు, ఇరగవరం, అత్తిలి ప్రాంతాల అంగన్వాడీలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## పిఠాపురంలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

### - తొలిరోజు 53 మంది విద్యార్థులు గైహాజరు



**పిఠాపురం,(మనసులో మాట) ఫిబ్రవరి 23,:** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పిఠాపురం పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో (ఆర్ఆర్బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాల, అంజనా జూనియర్ కళాశాల, హనుమంతరాయ జూనియర్ కళాశాల) మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.
తొలిరోజు జరిగిన మొదటి సంవత్సరం తెలుగు/సంస్కృతం పరీక్షకు మొత్తం 1040 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 987 మంది హాజరయ్యారు. 53 మంది విద్యార్థులు పరీక్షకు గైహాజరైనట్లు అధికారులు వెల్లడించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తూ భారీ బందోబస్తు నిర్వహించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వందల కోట్లు అక్కర్లేదు 30 కోట్లు చాలు...

- పట్టాలిచ్చి ఏడేళ్లు గడుస్తున్నాయి..
- సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో నివాసం వలన ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామంటూ మహిళలు ఆందోళన..
- లేఔట్లు గా మార్చి గృహ రుణాలు మంజూరు చేయకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరిక.



**పిఠాపురం, (మనసులో మాట) ఫిబ్రవరి 23:** పిఠాపురం పట్టణంలోని పాడా కార్యాలయం వద్ద సోమవారం ఇళ్ల స్థలాల లబ్ధిదారులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తమకు పట్టాలు ఇచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికీ స్థలాలు చూపించకుండా కాలయాపన చేస్తోందని లబ్ధిదారులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సీపీఐ పిఠాపురం కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. పిఠాపురంలో ఇళ్ల స్థలాల కోసం వందల ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించినా, దానిని అభివృద్ధి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కేవలం 30 కోట్ల రూపాయల నిధులతో ఈ భూమిని అభివృద్ధి చేసి పేదలకు అప్పగించడంలో ప్రభుత్వం వెనకాడటం సరికాదన్నారు. అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాడా పీడీ శ్రీనివాసరావుకు లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించి త్వరగా స్థలాలు కేటాయించకపోతే, రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలనే స్వాధీనం చేసుకుని అందులోనే పేదల నివాసాలు ఏర్పాటు చేస్తామని సీపీఐ నేత రామకృష్ణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, బాధితులు పాల్గొన్నారు.

## ఇంటింటా జనసేన సభ్యత్వం



**పిఠాపురం, (మనసులో మాట )ఫిబ్రవరి 23:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి శ్రీ సూరిశెట్టి జయకృష్ణ నేతృత్వంలో ఈ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, గ్రామంలోని యువతను, పెద్దలను జనసేన కుటుంబంలో భాగస్వాములను చేస్తున్నట్లు పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప
మంగళవారం 24 ఫిబ్రవరి 2026


ఘనంగా జరిగిన సంతు గాడ్గే బాబా

# 150వ జయంతి వేడుకలు

## - జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గొట్లూరు అనిల్




**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ పిలుపు మేరకు సంత్ గాడ్గే బాబా 150 వ జయంతిని ఘనంగా బిజెపి నాయకులు జరుపుకున్నారు. 22వ వార్డులో సంత్ గాడ్గే బాబా జయంతిని జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు గొట్లూరు అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్, మాజీ కదిరి శాసన సభ్యులు మీట్టా పార్ధసారథి పాల్గొన్నారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ యొక్క ఓబీసీ విభాగం, ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న.రజక జాతి ముద్దుబిడ్డ స్వచ్ భారత్ సృష్టి కర్త సంత్ గాడ్గే బాబా జయంతిని ఇంత గొప్పగా జరుపుతున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ,గౌతమ బుద్ధుది బాటలోనే సంత్ గాడ్గే బాబా కూడా భార్య పిల్లలని వదిలి సమాజ సేవకై ఇల్లువదిలి వచ్చేసాడన్నారు, ఒక రజక కుటుంబంలో పుట్టిన సాధారణ వ్యక్తి. చేతిలో చీపురు, తలపై ఒక మట్టి చిప్ప ధరించి,ఊరు ఊరు తిరుగుతూ పాటలు పడుతూ అందరికీ హిత బోధ చేసేవాడు అని తెలిపారు చెత్త తొలగించడం అంతఃశుద్ధి : మద్యపానం మానిపించటం ,మూఢనమ్మకాలు తొలగించడం , జంతు బలులు ఆపించటం , అంటరానితనం అరికట్టడం. బాబా ఆస్థి కేవలం చేతిలో చీపురు, నెత్తిమీద మట్టి చిప్ప ఇవే ఆయన ఆస్థి అయినప్పటికీ ఆయన 31 పాఠశాలలు, 15 వసతి గృహాలు, బాలికల పాఠశాలలు,కళాశాల, విశ్వావిద్యాలయం,వృద్ధాశ్రమాలు ,ధర్మశాలలు ఇలా ఒక 150 కి పైగా సంస్థలు నెలకొలిపారు అనితెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు హోసనాపురం చంటి, ఎంపీపీ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ యాదవ్, నేషనల్ కౌన్సిల్ మెంబెర్ అంబటి సతీష్,జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఓంప్రకాష్ గౌడ్, మధుబాబు, రజక జిల్లా అధ్యక్షులు టి సత్యమయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రాజు, ఓబీసీ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ ప్రజాపతి , మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు, వివిధ మోర్చాలా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులకు జరిమానా

### - ఎస్సై లోకేష్ రెడ్డి

పలమనేరు ఫిబ్రవరి 23( మనసులో మాట) : పట్టణ సమీపంలోని ద్విచక్ర వాహన లను పలమనేరు అర్బన్ ఎస్ఐ లోకేష్ రెడ్డి తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాల ను తనిఖీ చేసి రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా లైసెన్సు, ఇన్సూరెన్స్ దానికి సంబంధించిన రికార్డులు సక్రంగా ఉండాలన్నారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా తనకి నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణనంది అవార్డు అందుకున్న డాక్టర్ మురుగన్

**పలమనేరు ఫిబ్రవరి 23( మనసులో మాట):** ఆదివారం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ ఆడిటోరియంలో ఆదర్శ కళా నిలయం చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో సినిమా మరియు టీవీ నటులు రాజేంద్ర, నగేష్ ప్రీతీ, కీర్తి, శృతి చౌదరి, నిర్మాతలు నిరంజన్, రాందాస్ నాయుడు డైరెక్టర్ విశ్వం గారితో పాటు పలమనేరు పట్టణం ఘంటా ఊరుకు చెందిన తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, డాక్టర్ ఆర్. మురుగన్ ను కూడా ముఖ్య అతిథిగా ఆహ్వానించి,ఇంకా ఎంతో మందికాళాకారుల ముఖ్య అతిధులుగా ఆహ్వానించి నిర్వహించిన సమావేశంలో నాకు స్వర్ణ నంది అవార్డు ప్రధానం చేయడం జరిగిందన్నారు. ఇంతమంది అతిరద మహా రదుల తో పాటునాకుస్వర్ణ నంది అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. 2014 నుంచి సినిమా నటులకు కూడా నంది అవార్డు ఇవ్వడం ప్రభుత్వం నిలిపి వేసిందని ఇలాంటి తరుణంలో సినిమా నటులతో పాటు సామాజిక సేవలశీదిస్తున్న మా లాంటి వారిని కూడా గుర్తించ్చి ఈ అవార్డు ఇవ్వడం మాకు పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు పట్టణంలోని ప్రజలు స్నేహితులు అభిమానులు వర్షం వ్యక్తం చేశారు.

## రిలే నిరాహార దీక్షలు చేపట్టిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు,మినీ వర్కర్లు



**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం). రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 23, 24, తేదీలలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలను
స్థానిక సి డి పి ఓ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, సిఐటియు నాయకులు జె.వి. రమణ, ఆదినారాయణ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2026 -27 కి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంగన్వాడీలో. అన్యాయం జరిగింది జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2026-27 కి ఆర్భాటంగా 3.32 కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు అని,ఈ బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రంలో ఉన్న 1.04. లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు ,హెల్పర్లు ,మినీ వర్కర్లను,
32 లక్షల మంది గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు అవసరాలకు సరిపోను బడ్జెట్ కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారని మండిపడ్డారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కు 4581 కోట్లు కేటాయించిన ప్రస్తుత అవసరాలకు సరిపోను బడ్జెట్ కేటాయింపులు లేవు అని, అంగన్వాడి సర్వీసులకి గతంలో 835 కోట్లు కేటాయించిన సవరించిన అంచనా ప్రకారం 462 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు అని తెలిపారు.
ప్రస్తుతం 941 కోట్లు కేటాయించినట్లు చూపించిన బాల సంజీవి, పోషణ ప్లస్,సాక్ష్యం అంగన్వాడి కేటాయింపులు నామ మాత్రంగానే ఉన్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు అని, ఈ కాలంలో నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి అని, మరి అట్లాంటప్పుడు అంగన్వాడీ లకు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు పాటు చారిత్రాత్మకమైన సమ్మె నిర్వహించడం జరిగిందన్నారు. ఆ సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచు తామని రాతపూర్వకమైన మినిట్స్ ఇచ్చిన ఈ బడ్జెట్ దాని గురించి పట్టించుకోలేదు అని మండిపడ్డారు. ఈ కాలంలో మినీ వర్కర్లకి మెయిన్ వర్కర్లుగా మార్చారు గ్రాట్యూటీ అమలు చేస్తామని జీవో ఇచ్చారు కానీ, దానికి సరిపోను బడ్జెట్ కేటాయింపులు లేవు తెలిపారు. మొత్తంగా అంగన్వాడి మహిళలకు ఈబడ్జెట్ నిర్లక్ష్యం చేసింది. ఐసిడిఎస్ కి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని, సూపర్వైజర్ పోస్టుల భర్తీ చేయాలని, సిఐటియు డిమాండ్ చేస్తుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో ధర్మవరం ప్రాజెక్ట్ అంగన్వాడి యూనియన్ నాయకులు, సెక్టార్ లీడర్లు,మెయిన్ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై అపారమైన కట్టుబాటు రోగి ప్రాణాలను కాపాడిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే తన నిబద్ధతను మరోసారి నిరూపించారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. కదిరి పట్టణానికి చెందిన ఎం. చరణ్ కుమార్ (వయస్సు 34), తీవ్ర గుండె సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయనకు అత్యవసరంగా హార్ట్ ట్రాన్స్ప్లాంటేషన్ అవసరమని సూచించడంతో కుటుంబ సభ్యులు ధర్మవరం మంత్రి కార్యాలయాన్ని సంప్రదించారు. విషయం మంత్రి దృష్టికి చేరగానే ఆయన తక్షణమే స్పందించి, రోగిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరు లోని ప్రముఖ వైద్య సంస్థ వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ కు రిఫర్ చేయాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అంతేకాక, అక్కడి వైద్యులతో స్వయంగా మాట్లాడి రోగికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు తక్షణమే అందించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. వైదేహి ఆసుపత్రి వైద్య బృందం సమగ్ర పరీక్షలు నిర్వహించగా, బ్రెయిన్‌డెడ్‌గా ఉన్న 27 సంవత్సరాల యువకుడి కుటుంబం అవయవ దానం చేయడానికి ముందుకు రావడంతో హార్ట్ ట్రాన్స్ప్లాంటేషన్‌కు అవకాశం ఏర్పడింది. అనంతరం ప్రముఖ హృదయ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ దుర్గా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హార్ట్ ట్రాన్స్ప్లాంటేషన్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సతో రోగి ప్రాణాపాయం నుంచి బయటపడగా, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోగి తల్లిదండ్రులు మంత్రి కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమరు చూపిన మానవతా దృక్పథం వల్ల మా కుమారుడు మళ్లీ జీవితం పొందాడు అని తెలిపారు. ఈ ఉపకారానికి జీవితాంతం రుణపడి ఉంటాము సంతోషాన్ని వ్యక్తం చేశారు. పూర్తిగా కోలుకున్న తర్వాత స్వయంగా వచ్చి మంత్రి నీ కలుసుకుంటాము అని ఆనందంగా తెలిపారు.



## వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి ఒలింపియాడ్ పరీక్షకు రిషి విద్యాలయ విద్యార్థుల అర్హత




**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** రిషి విద్యాలయాకి చెందిన విద్యార్థులు వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి ఒలింపియాడ్ పరీక్షకు అర్హత సాధించి పాఠశాలకు గర్వకారణమని డి భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పరీక్షలునిర్వహించిన మూడు రౌండ్లను విజయవంతంగా పూర్తి చేసి తమ ప్రతిభ, కృషి, పట్టుదలను చాటుకున్నారు అని తెలిపారు. 6వ తరగతి నుండి జతిన్ కుమార్, కె. గగన్ గీత్, నిఖిల్ సాయి , 7వ తరగతి నుండి ఆదిత్య సాయి, హర్షవర్ధన్ నాయక్, మధు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు అని తెలిపారు.
మా విద్యార్థులు ప్రతీ పోటీలో ముందుండాలని, వేదిక్ మ్యాథ్స్ ద్వారా గణితంలో మెరుగైన నైపుణ్యాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు. సీఈఓ రవీంద్ర విద్యార్థులను అభినందిస్తూ, "ఇది కేవలం ఆరంభం మాత్రమే అని,. రాష్ట్ర స్థాయిలో కూడా రిషి విద్యాలయ విద్యార్థులు ప్రతిభ చాటాలని ఆశిస్తున్నాము అన్నారు.
ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం తల్లిదండ్రుల సహకారం వల్ల ఈ విజయం సాధ్యమైందిఅని తెలిపారు. అనంతరంఏ.ఓ. రంగా రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ల మీద దాడులకు ప్రతిదాడులు ఉంటాయి జాగ్రత్త..

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్



ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట) కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల మీద దాడులకు ప్రతి దాడులు ఉంటాయి జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ ను తాకట్టు పెట్టిన నరేంద్ర మోడీనే మొట్టమొదటి దేశద్రోహి అని, ఎందుకంటే దేశ సంపదను కోళ్లగొట్ట అంబానీ ,ఆదానిలకు కట్టబెట్టి రాజ్యాంగన్ని వ్యవస్థ లని నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ పార్లమెంట్ సాక్షి గా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని, అందుకు ప్రజలమద్దతు వస్తుండం చూసే కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ల మీద దాడికి పాల్పడుతున్నారని వారు తెలిపారు. మీ ఆటలు సాగనీయమని,చర్యకు ప్రతిచర్య ఉంటుందని హెచ్చరించారు.

సచివాలయ ఉద్యోగుల ద్వారా

## పెన్షన్ పంపిణీ

### మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య

**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)** ఫిబ్రవరి 28వ తేదీనే పెన్షనర్లకు సచివాలయ ఉద్యోగుల ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని 40 వార్డులలో 17,852 మంది పెన్షన్ దారులకు 7 కోట్ల 82 లక్షల 13వేల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున పెన్షన్ దారులు తమ ఇంటి వద్దకే సచివాలయ ఉద్యోగులు పెన్షన్ పంపిణీ చేస్తారని తెలిపారు. ఎవరికి కూడా ఎటువంటి లంచము ఇవ్వరాదని, అలా ఎవరైనా సచివాలయ ఉద్యోగులు అడిగితే మాకు వెంటనే సమాచారాన్ని అందించాలని తెలిపారు. కావున ఫిబ్రవరి 28వ తేదీన పెన్షనర్లు మా సచివాలయ ఉద్యోగుల ఉద్యోగస్తులకు సహకరించాలని తెలిపారు.



ఫిబ్రవరి 28వ తేదీనే

## పెన్షన్ పంపిణీ

### - ఎంపీడీవో సాయి మనోహర్

**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** ఫిబ్రవరి 28వ తేదీనే పెన్షనర్లకు పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని 6,722 మంది పెన్షన్ దారులకు 2 కోట్ల 96 లక్షల 79 వేల 500 రూపాయలను 14 సచివాలయాలలోని ఉద్యోగుల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున పెన్షన్ దారులు తమ ఇంటి వద్దకే సచివాలయ ఉద్యోగులు పెన్షన్ పంపిణీ చేస్తారని తెలిపారు. ఎవరికి కూడా ఎటువంటి లంచము ఇవ్వరాదని, అలా ఎవరైనా సచివాలయ ఉద్యోగులు అడిగితే మాకు వెంటనే సమాచారాన్ని అందించాలని తెలిపారు. కావున ఫిబ్రవరి 28వ తేదీన పెన్షనర్లు మా సచివాలయ ఉద్యోగుల ఉద్యోగస్తులకు సహకరించాలని తెలిపారు.



ప్రతి సమస్య పరిష్కారానికి గ్రీవెన్స్ డే ద్వారా

## న్యాయం జరుగుతుంది

### - ఆర్డీవో మహేష్



**ధర్మవరం ఫిబ్రవరి 23 (మనసులో మాట)..** ప్రతి సమస్య పరిష్కారానికి గ్రీవెన్స్ డే ద్వారా తప్పక న్యాయం జరుగుతుందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రజలు పాల్గొని రెవెన్యూ, భూవివాదాలు , సంక్షేమ పథకాలు, ప్రాథమిక సౌకర్యాలు ,ఇతర పరిపాలనా సమస్యలకు సంబంధించిన 11 వినతి పత్రాలను స్వీకరించడం జరిగింది అన్నారు. ప్రతి వినతిని ప్రాధాన్యతగా తీసుకుని సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కరించబడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పౌర సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. స్వీకరించిన అన్ని వినతులు ఆన్‌లైన్ పిజిఆర్ఎస్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించబడతాయని, ప్రజలు ప్రత్యక్ష కార్యక్రమాలతో పాటు ఆన్‌లైన్ వ్యవస్థను కూడా వినియోగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

**23 నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులకు అవకాశం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టీజీ ఎడ్‌సెట్-2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల పక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును అధికారులు కల్పించారు. రూ. 250 ఫైన్‌తో ఏప్రిల్ 23 వరకు, రూ. 500 ఫైన్‌తో ఏప్రిల్ 27 వరకు, రూ. 1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను అనుమతించనున్నారు. ఇక పరీక్షా నిర్వహణ విషయానికి వస్తే, మే 12వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి ఉదయం , సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష పూర్తయిన మూడు రోజుల్లోనే అంటే మే 15న అధికారులు ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించిన అనంతరం, మే 30వ తేదీన తుది ఫలితాలను వెల్లడించనున్నారు. బీఈడీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

# రాహుల్ ప్రధాని అయితేనే దేశంలోని సమస్యలకు పరిష్కారం

**రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు దక్కేలా కృషి**
**స్థానాల గెలుపే లక్ష్యంగా డీసీసీ అధ్యక్షులు పనిచేయాలి**
**కుల గణనతో సామాజిక న్యాయం..**
**కాంగ్రెస్ ముక్త భారత్ కుట్రలను తిప్పికొడదాం**
**డీసీసీల శిక్షణా శిబిరంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





**వికారాబాద్, ఫిబ్రవరి 23:** రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధానమంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒకవైపు, సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకువెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంటరానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని ÷ఐ మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో దేశంలో అంటరాని తనం నిర్మూలనకు 1049లో ఆర్టికల్ 17 ద్వారా అవకాశం కల్పించారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను పూర్తిగా అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమైంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయ కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్షను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరించారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు: కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 :** తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పనిచేయాలనుకుంటే కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.





# సర్కారీ మెట్రో!

## ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా స్వాధీనం.. విస్తరణకు తొలగనున్న అడ్డంకులు

**స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం**
**మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం**
**డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్**
**ఖమ్మం జిల్లాలో టీటీడీ నిర్మాణాలకు 20 ఎకరాలు**
**గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు**
**మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు**
**తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** హైదరాబాద్ మెట్రో రైలును ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూతప్రా యంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన పక్రి య మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైద రాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణ యం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయిం చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించా రు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం, రాష్ట్ర సర్వతోముఖా భివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన పక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జన గణన పక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆమోదం తెలిపింది. ఈ భారీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన తొలి విడత ఇండ్ల గణన అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. చీఫ్ సెక్రెటరీ ఈ పక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కేబినెట్‌కు వివరిస్తూ, మే 11వ తేదీన ఈ గణనను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ హౌజ్ లిస్టింగ్ పక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశిరచిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని ప్రభుత్వం వినియోగించనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేందుకు సుమారు 84 వేల మంది ఎన్యుమరేటర్లను, వారికి దిశానిర్దేశర చేసేందుకు నోడల్ ఆఫీసర్లను కలిపి మొత్తం 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఈ విధుల్లో భాగస్వాములను చేయనున్నారు. తొలి దశ విజయవంతంగా ముగిసిన తర్వాత, రెండో దశ జనగణన వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని నిర్ణయించింది. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల అంచనాకు ఈ గణన ఎంతో కీలకం కానున్న నేపథ్యంలో, లోపాలు లేకుండా ఈ పక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# పలు జిల్లాల్లో వడగళ్ల వాన

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం అకస్మాత్తుగా వడగళ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వాతావరణం ఒక్కసారిగా మారిపోయి.. వడగళ్లు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సిద్దిపేట జిల్లా, నిర్మల్ జిల్లాల్లో వడగళ్ల వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లగా, విద్యుత్ సరఫరాకి కూడా అంతరాయం కలిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాంతంలో వడగళ్ల వాన తీవ్రంగా కురిసింది. భారీ గాలులు, వడగళ్ల కారణంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, ఇతర వాణిజ్య పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులు ఒక్కసారిగా నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గాలుల తీవ్రతకు చెట్లు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. అలాగే సిద్దిపేట, దుబ్బాక పట్టణాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షపు నీటితో పలు రహదారులు జలమయ మయ్యాయి. రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కూడా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షంతో కొన్ని ప్రాంతాల్లో చెట్లు విరిగిపడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ వర్షాలతో తెలంగాణలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడిప్పుడే ఎండ తీవ్రత పెరుగుతండగా.. ఒక్కసారిగా వడగళ్ల వాన, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది. అయితే రైతులకు మాత్రం తీవ్ర నష్టం కలిగింది. వడగళ్ల వాన కారణంగా ముఖ్యంగా మిర్చి, పత్తి, కూరగాయల పంటలు, ఇతర వాణిజ్య పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# జిల్లా జైలులో బాల్క సుమన్‌కు పరామర్శ

**మాజీమంత్రి కొప్పుల, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ భేటీ**

**బెయిల్ పిటిషన్‌పై వాదనలు నేటికి వాయిదా**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 23:** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని, జైలులో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జైలు బయట వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 14 మంది గెలిచినా మంత్రి వివేక్ అధికార దౌర్జన్యంతో ఎన్నికలను నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేసి బీఆర్ఎస్ నాయకులపైనే కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. సుమన్ పై ఉన్న పాత కేసులు తోడి బెయిల్ రాకుండా ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలను అడ్డుకుంటామని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఏనాడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. జైలులో అధికారులు సుమన్‌ను మానసిక శోభకు గురి చేస్తున్నారని, దోమలు బాగా ఉన్న పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి తెలిపారు. కొంత అనారోగ్యానికి గురైన వైద్యం అందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఇదిలావుంటే రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బెయిల్ పిటిషన్ పై వాదనలను కోర్టు నేటికి వాయిదా వేసింది. జిల్లా జైలులో ఉన్న బాల్కసుమన్‌కు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణకు రాగా కోర్టు పరిశీలించింది. కౌంటర్ పిటిషన్ పై గడువు కావాలని పోలీసులు కోరగా బెయిలు పిటిషన్ పై వాదనలను రేపటికి వాయిదా వేసింది. జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో విజయం సాధించగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అడ్డంకులు సృష్టించింది. పోలీసులను, ప్రభుత్వాన్ని నిలదీసిన బాల్కసుమన్‌పై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది . గత వారం రోజులకు పైగా సుమన్ మంచిర్యాల జిల్లా జైలులో ఉన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు బంద్ నిర్వహించాయి .



# కేజీబీవీ బెడ్స్ టెండర్లలో 100 కోట్ల కుంభకోణం

**లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్‌వీ నేత గెల్లు శ్రీనివాస్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభకోణం విషయంలో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం లో చలనం లేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి అడ్డుకట్టలేకుండా కొనసాగుతోందని విమర్శించారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ విద్యార్థులు చదువుకునే కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల పేరుతో ఈ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు .నాసిరకం బంకర్ బెడ్స్ సరఫరా చేసి టెండర్లలో నియమ నిబంధనలను ఉల్లంఘించి ట్రూఫా , ముఫత్లాన్ కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 12 వేల ఒక బెడ్డును లోకల్ ఎంఎస్ఎంఈలకు లకు లబ్ది చేకూర్చాలనే ఉద్దేశంతో టెండర్‌లో భాగస్వామ్యం చేసారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అదే బెడ్డును రూ. 35 వేలకు మధ్యప్రదేశ్ నుంచి కొనుగోలు చేస్తూ ఒక్కో బొడ్డుపై 22 వేల రూపాయలను ఎస్టిమేషన్ కాస్ట్ పెంచి కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూర్చారని ఆరోపించారు. మొత్తం 45,360 బెడ్‌లకు గాను ఒక్కో బెడ్డుకు రూ. 33,446 అందజేస్తున్నాని, దాదాపుగా రూ. 164 కోట్ల రూపాయలను ఢిల్లీలో రాహుల్ గాంధీకి చేరవేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కుంభకోణంపై వెంటనే సీబీఐతో న్యాయ విచారణ జరపాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

## హౌజింగ్ బోర్డు భూములకు రెక్కలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న హౌసింగ్ బోర్డు భూములు అధిక ధరలు పలికాయి. గచ్చిబౌలి, భౌరంపేట్, బాలాజీ నగర్, చింతల్ తదితర ప్రాంతాల్లోని మొత్తం 14 స్థలాలను బహిరంగ వేలం వేశారు. వీటిలో గచ్చిబౌలిలోని భూమి చదరపు గజం రూ.1.76 లక్షలు, కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో చదరపు గజం రూ.1.64 లక్షలు పలికింది. బహిరంగ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.34.27 కోట్ల ఆదాయం సమకూరింది. కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ వేలంలో 50 మంది బిడ్డర్లు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో తగ్గని ఉద్రిక్తత

- ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి అస్వస్థత
- పరీక్షించిన వైద్యులు.. రెస్ట్ తీసుకోవాలని సూచన



**కామారెడ్డి, ఫిబ్రవరి 23:** ఓవైపు కామారెడ్డిలో ఉద్రిక్తత కొనసాగుతున్న వేళ, కామారెడ్డి ఎమ్మెల్యే కె.వెంకట రమణారెడ్డి సోమవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రెండు మూడు రోజులుగా కామారెడ్డి లో కొనసాగుతున్న రాజకీయ పరిణామాల ఒత్తిడి నేపథ్యంలో ఆయన జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన పోలీసుల బందోబస్తు నడుమ గృహ నిర్బంధంలో ఉండగా.. డాక్టర్లు ఆయన ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో భూ వివాదానికి సంబంధించి జరుగుతున్న గొడవ.. సవాళ్లు, ప్రతి సవాళ్లకు దారితీసింది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే ఆరోగ్యంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. అయితే మరికొన్ని రోజుల పాటు ఆయనకు విశ్రాంతి అవసరమని సూచించారు. ఇదిలావుంటే కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నేతల మధ్య సవాళ్ల నేపథ్యంలో స్థానికంగా హైటెన్షన్ వాతావారణం నెలకొంది. సోమవారం జిల్లా కలెక్టర్‌తో బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి భేటీ కావాలనున్నారు. తనపై చేసిన ఆరోపణల నేపథ్యంలో అందుకు సంబంధించిన సాక్ష్యాలు తీసుకురావాలంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను కాంగ్రెస్ నేతలు స్వీకరించారు. అందుకు సంబంధించిన సాక్ష్యాలను కలెక్టర్ వద్దకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. మరోవైపు డిగ్రీ కాలేజీ భూముల విషయంలో తాను అవినీతి చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని వెంకట రమణారెడ్డి ప్రకటించిన విషయం విదితమే. రాజీనామాకు సిద్ధం కావాలంటూ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములపై స్పష్టత ఇవ్వాలంటూ అధికారులను బీజేపీ డిమాండ్ చేసింది. ఇలా ఇరు పార్టీనేతల విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడంతో కామారెడ్డిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నేపథ్యంలో పోలీసులు వెంటనే అలర్ట్ అయ్యారు. ఇరు పార్టీల నేతలను కలెక్టర్ కార్యాలయానికి పోలీసులు వెళ్లనిస్తారా? లేదా? అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. బీజేపీ ఎమ్మెల్యేకు మద్దతుగా కామారెడ్డి వెళ్లేందుకు యత్నించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును పోలీసులు ఆదివారం హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకుని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కామారెడ్డి వెళ్తుండగా.. ఆయన్నూ పెద్దశంకర్‌పేట వద్ద అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం విదితమే.

# గౌరవెల్లి ప్రాజెక్టు అడ్డంకులు తొలగిస్తాం

- లీగల్ చిక్కుల వల్లే జాప్యం.. బుధవారం సుప్రీంకోర్టులో కీలక విచారణ
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. నిధుల విడుదలకు హామీ..
- మూడు జిల్లాల కలెక్టర్లతో సచివాలయంలో సమీక్ష



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 :** తెలంగాణలోని కీలకమైన గౌరవెల్లి ప్రాజెక్టును అన్ని విధాలా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన ఈ ప్రాజెక్టుపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆలస్యానికి గల కారణాలు, ముఖ్యంగా న్యాయపరమైన ఇబ్బందులపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులు వేగవంతం కావాలంటే భూసేకరణ ప్రక్రియ పూర్తి కావాలని, దానికి అడ్డుగా ఉన్న లీగల్ సమస్యలను క్లియర్ చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. "ఈ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం సుప్రీంకోర్టులో ఎన్విరాన్‌మెంట్ కేసు విచారణ ఉంది. సర్వోన్నత న్యాయస్థానంలో మాకు అనుకూలంగా తీర్పు వస్తుందనే పూర్తి విశ్వాసం ఉంది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రాజెక్టు కోసం నిరంతరం ఒత్తిడి తెస్తున్నారని, రైతుల ప్రయోజనాల దృష్ట్యా భూసేకరణకు అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (ఏజీ), ఇరిగేషన్ అధికారులతో జరిగిన ఈ సమావేశంలో కాలువల భూసేకరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి చేరేలా పెండింగ్‌లో ఉన్న పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో పాటు సంబంధిత ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అనాథ యువతకు ఉద్యోగాల కల్పన

- విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ
- జిఎంఆర్,ఫిక్కీ సంస్థలతో ఒప్పందం
- ఉపాధి బాధ్యత కూడా ప్రభుత్వానిదే అన్న సీతక్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ్తో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాండ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించ నున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్ష్యంగా శిక్షణ ఇవ్వనున్నారు. పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండ్రస్టీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లీష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రెమ్జి యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదని, భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వం-పరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

**కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ తీవ్ర విమర్శలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 23:** సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తీవ్రంగా విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల మొత్తం ప్రక్రియను ఒక రాజకీయ డ్రామాగా మలిచారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీల అభివృద్ధిపై సీఎం ఒక్క రోజైనా స్పష్టమైన ప్రకటన చేయలేదని సంజయ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న ప్రజాప్రతినిధిగా, రాజ్యాంగ పరిరక్షణ తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావుకు సిట్ నోటీసులు ఇవ్వడం ద్వారా మొదటి రాజకీయ నాటకానికి తెరలేపారని వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పష్టత లేకపోయినా, తెలంగాణ జాతిపితగా పేర్కొన్న కే. చంద్రశేఖర్ రావుకు నోటీసులు జారీ చేయడం రెండో డ్రామా అని సంజయ్ ఆరోపించారు. ప్రజల దృష్టి మళ్లించడంలో సీఎం తనకే సాటి అని విమర్శించారు. దావోస్ పర్యటనపై స్పందిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి 12 రోజుల పాటు దావోస్లో గడిపి, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై స్పష్టత ఇవ్వలేదని అన్నారు. పెట్టుబడుల అంశంపై మంత్రి శ్రీధర్ బాబు కూడా మాట్లాడలేదని విమర్శించారు. అందువల్ల ఆ పర్యటనను విహార యాత్రగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు, మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామాల్లో సభలు నిర్వహిస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇతర పార్టీలతో సంబంధాలు ఉన్నది కాంగ్రెస్‌నే కానీ, బీఆర్ఎస్‌పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలకు తగిన నిధులు కేటాయించకపోతే ప్రజలు కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. జలవనరుల అంశంపై చర్చకు సిద్ధమని, ముఖ్యంగా దేవాదుల ప్రాజెక్టు మరియు కాళేశ్వరం ప్రాజెక్టులపై సమగ్ర చర్చ జరగాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు 'శ్రీరామ రక్ష' వంటిదని పేర్కొన్న సంజయ్, దాని మరమ్మతులు తప్పనిసరిగా చేపట్టాలని అన్నారు. అసెంబ్లీని గౌరవించి ప్రతిపక్షానికి మైక్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మారిన ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేయగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేసిన పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కూడా ఎలాంటి చర్యలు లేవని ఆరోపించారు. మొత్తంగా, మున్సిపల్ ఎన్నికల ముగింపు వరకు అభివృద్ధి అంశాలను పక్కన పెట్టి వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

# కాంగ్రెస్ గూండాగిరికి గుణపాఠం తప్పదు

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్
- కామారెడ్డి శాసనసభ్యులపై దాడికి నిరసనగా జూలపల్లిలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా



**జూలపల్లి, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతిలో గూండాగిరి పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. కామారెడ్డి శాసనసభ్యులపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం జూలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట భారతీయ జనతా పార్టీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విపక్షాలపై అరాచకాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. దాడులతో గూండాగిరి చేస్తే ప్రజలు సహించబోరని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం కోల్పోయినందునే కాంగ్రెస్ పార్టీ రౌడీయిజాన్ని నమ్ముకుంటోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో దాడులకు, గూండాగిరికి చోటు లేదని, వీటిని నమ్ముకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి చుక్కలు చూపించడం ఖాయమని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి, వాటిని నెరవేర్చే దిశగా పాలన కొనసాగించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం తప్పదని, రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, నగునూరి సురేష్, నిట్టు అంజయ్యతో పాటు పార్టీ నాయకులు మల్లెత్తుల అంజి యాదవ్, కొమ్మ ఐలయ్య, దాడి రవీందర్, దేవసాని శ్రీనివాస్, గడ్డం తిరుపతి రెడ్డి, గుంటి అశోక్, నాగుల శ్రీనివాస్, ముత్యాల వేణు, మోహన్ రెడ్డి, నందం, మెరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.





# మున్సిపల్ చైర్ పర్సన్ గా సీమా షెట్కార్ బాధ్యతల స్వీకారం

- బిచ్కుందను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామన్న చైర్ పర్సన్
- అవినీతి రహిత పాలనే తన ధ్యేయమన్న సీమా షెట్కార్
- ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి సరికొత్త ప్రణాళికలు

**బిచ్కుంద, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా సీమా షెట్కార్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లతో కలిసి ఆమె నూతన మున్సిపాలిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సహకారంతో బిచ్కుందను జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన నమూనా పట్టణంగా తీర్చిదిద్దుతామని సీమా షెట్కార్ తెలిపారు. ప్రజా ప్రయోజనమునకు పెద్దపీట వేస్తూ, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని, అదే బాటలో అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకమునకు తగినట్లుగా, దానిని వమ్ము చేయకుండా అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తామని చెప్పారు. "బిచ్కుంద నా సొంత గడ్డ.. ఇక్కడి ప్రతి గల్లీలో ఉన్న సమస్యలపై నాకు పూర్తి అవగాహన ఉంది" అని చైర్ పర్సన్ పేర్కొన్నారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలో పట్టణాన్ని అగ్రగామిగా నిలబెడతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హాయ్యుమ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యంగా 'అరైవ్ అలైవ్'

**రెండో విడత అవగాహన కార్యక్రమం విజయవంతం**

**భారీ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై దిశానిర్దేశం**

**బసంతనగర్ టోల్ గేట్ వద్ద కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ సీఐ అనిల్**




**పెద్దపల్లి, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' రహదారి భద్రతా కార్యక్రమం రెండో విడతను సోమవారం విజయవంతంగా నిర్వహించారు. బసంతనగర్ టోల్ గేట్ వద్ద భారీ వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, లేన్ క్రమశిక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు.

### ఎడమ వైపే ప్రయాణించాలి..

భారీ వాహనాల కారణంగా సంభవించే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లలో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని సీఐ అనిల్ తెలిపారు. లేన్ క్రమశిక్షణలో భాగంగా భారీ, నెమ్మదిగా నడిచే వాహనాలు ఎల్లప్పుడూ రహదారికి ఎడమ వైపు లేన్ లోనే ప్రయాణించాలని సూచించారు. లేన్ లను క్రమబద్ధంగా పాటించడం ద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగడంతో పాటు ప్రమాదాలను కూడా నివారించవచ్చన్నారు.

### కుడి వైపు నుంచే ఓవర్ టేకింగ్..

వాహనాలను ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు కేవలం కుడి వైపు నుంచి మాత్రమే వెళ్లాలని, ఎడమ వైపు నుంచి అధిగమించడం నిబంధనలకు విరుద్ధమే కాకుండా అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ముందున్న వాహనాన్ని దాటే ముందు తగినంత దూరం పాటిస్తూ భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను, ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని డ్రైవర్లకు వివరించారు. ప్రయాణికుల భద్రత పెంపునకు ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తారని సీఐ అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజవర్ధన్, ట్రాఫిక్ సిబ్బంది, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం

**వాలీబాల్ సామాగ్రి పంపిణీ**

**జెర్సీలు, ఫ్లడ్ లైట్లు అందజేసిన సర్పంచ్ భవాని-అరవింద్ గౌడ్**

**వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని పిలుపు**

**గ్రామ కీర్తిని చాటాలని యువతకు దిశానిర్దేశం**

**గొల్లపల్లి, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. గ్రామ సర్పంచ్ కాసారపు భవాని-అరవింద్ గౌడ్ తన సొంత ఖర్చుతో క్రీడాకారులకు అవసరమైన జెర్సీలు, వాలీబాల్ బంతులు, నెట్ తో పాటు రాత్రి వేళల్లో ఆడుకోవడానికి వీలుగా ఫ్లడ్ లైట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల ద్వారా శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో మండల, జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటి రాఘవపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడాకారుల నైపుణ్యమునకు పదును పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వాలీబాల్ అసోసియేషన్ (విబిఏ) అధ్యక్షులు జగన్, చందోలి విబిఏ అధ్యక్షులు తాజోద్దీన్ హాజరయ్యారు. అలాగే గంగాదేవిపల్లి సర్పంచ్ కోలకాని జలంధర్, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు తిరుపతి గౌడ్, గంగాధర్, మధు, శ్రీకాంత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. క్రీడాకారుల ఉత్సాహమునకు సర్పంచ్ చేసిన ఈ సాయం ఎంతో తోడ్పడుతుందని వారు అభినందించారు.



# గ్రోస్ సంస్థ సేవలు అభినందనీయం

**మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతిరాజ్**

**37 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ**



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

మెదక్ పట్టణంలో గ్రోస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిరుపేదలకు అండగా నిలుస్తూ తన ఉదారతను చాటుకుంది. సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని 37 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి జాయ్ ముర్రే మాట్లాడుతూ.. సమాజంలో ఇబ్బందులు పడుతున్న వారికి సాయం చేయడమే తమ సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు సాయం పొందుతున్న 37 కుటుంబాలకు తోడుగా, ఈ నెల నుంచి అదనంగా మరో ఐదు కుటుంబాలను లబ్ధిదారులుగా చేర్చినట్లు వెల్లడించారు. దీనివల్ల మొత్తం 42 కుటుంబాలకు ప్రతి నెలా సాయం అందుతుందని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతిరాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వంతో పాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పేదలకు సాయం చేయడం అభినందనీయమని కొనియాడారు. నిరుపేదల ఆకలి తీర్చడంలో గ్రోస్ సంస్థ చేస్తున్న కృషి ఎంతో గొప్పదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్, భూపతిరాజ్ తో పాటు సంస్థ ప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మిత్రుడి గెలుపు కోసం మొక్కు

**ఏడుపాయల మాతకు తలనీలాలు**

**స్నేహానికి నిలువుటద్దంగా నిలిచిన గంగ ప్రసాద్, విజయ్**

**బీజేపీ అభ్యర్థి అఖిల భారత్ విజయం కోసం పాదయాత్ర**

**అమ్మవారి సన్నిధిలో ముడుపు చెల్లించిన స్నేహితులు**



**మెదక్ టౌన్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**



స్నేహానికి మించిన బంధం లేదని, మిత్రుడి విజయం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని మెదక్ పట్టణానికి చెందిన యువకులు నిరూపించారు. మున్సిపల్ ఎన్నికల్లో మెదక్ పట్టణంలోని 28వ వార్డు అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేసిన అఖిల భారత్ విజయం సాధించాలని కోరుతూ ఆయన మిత్రులు గంగ ప్రసాద్, విజయ్ వినూత్నంగా మొక్కుకున్నారు. అఖిల భారత్ గెలిస్తే మెదక్ నుంచి వనదుర్గ మాత ఏడుపాయల అమ్మవారి సన్నిధికి పాదయాత్రగా వస్తామని, అలాగే తలనీలాలు సమర్పించుకుంటామని వారు గతంలో ముడుపు కట్టారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో అభ్యర్థి ఘన విజయం సాధించడంతో.. సోమవారం ఉదయం వారు తమ మొక్కును చెల్లించుకున్నారు. మెదక్ పట్టణం నుండి ఏడుపాయల వరకు కాలి నడకన వెళ్ళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మొక్కు ప్రకారం తలనీలాలు సమర్పించి ముడుపు చెల్లించారు. మిత్రుడి గెలుపుపై ఉన్న నమ్మకం, అమ్మవారిపై ఉన్న భక్తితో చేపట్టిన ఈ పాదయాత్రలో పలువురు స్నేహితులు కూడా భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, ప్రభు చారి, రాకేష్, శ్రీకాంత్ యాదవ్, నిమ్మల రాకేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు. తన విజయం కోసం ఇంతటి సాహసం చేసిన మిత్రులను అఖిల భారత్ అభినందించారు. స్నేహితులు చూపిన ఈ చొరవ పట్టణంలో ఆసక్తికరంగా మారింది.

# పదవీ విరమణ పొందిన సైనికుడికి ఘన సన్మానం

**జుక్కల్, ఫిబ్రవరి 23 (మనసులో మాట)**



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని హంగర్గా గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ జవాన్ సతేల్వార్ సాయిలు ఇండియాన్ ఆర్మీలో దిగ్విజయంగా 22 సంవత్సరాలు దేశరక్షణ, సేవలు మరియు తన ఉద్యోగ పదవిబాధ్యతలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మొదటిసారిగా తన సొంత గ్రామం హంగర్గ వచ్చిన సందర్భంగా, గ్రామస్తులు అంత కలిసి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రిటైడ్ హవలధర్ మేజర్ ఎస్ ఆర్మీ ఎస్ ' ఎన్ సివో కాంబ్లే అర్జున్ శాలువ సన్మానం చేసి స్వాగతం పలికారు. వారి వెంట జుక్కల్ మండల బిఆర్ఎస్ యువ నాయకులు భాను గౌడ్,మోగులజి,బబ్లూ,కిషన్, పరుశురాం, రామేశ్వర్, హంగర్గ గ్రామ పెద్దలు,యువకులు,మహిళా సోదరణీ మణులు తదితరులు పాల్గొన్నారు.




### తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు..

# హైకోర్టు తీర్పుపై హర్షం

**హైకోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతించిన ఉద్యమకారుల ఫోరం**

**ఎల్బీనగర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు**

**తీర్పు అమలునకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్లు మంజూరు చేయాలని గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఘనంగా స్వాగతించింది. దశాబ్ద కాలంగా ఉద్యమకారులు ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన ఈ తీర్పు చారిత్రాత్మకమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం ఎల్బీనగర్ చౌరస్తాలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కోర్టులో ఉద్యమకారుల తరఫున గట్టిగా వాదించి విజయం సాధించిన న్యాయవాదులకు ఫోరం నాయకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఎంతోమంది ఉద్యమకారులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ తీర్పు వారి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వము వెంటనే ఈ తీర్పును అమలు చేసి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. ఉద్యమకారుల త్యాగములకు లభించిన గుర్తింపుగా దీనిని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంత యాదిరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఆడాల యాదయ్య, ఈదుల పరశురాం, ఘోర శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మారోజు రామాచారి, దేవరకొండ నరేష్ చారి, ఉపేందర్ యాదవ్, బింగు శ్రీనివాస్, బర్రె రాజ్ కుమార్, మామిడి కిషోర్ తదితరులు హాజరై నివాళులు అర్పించారు.

# హయత్ నగర్ అభివృద్ధికి ఎంపీ ఈటలకు వినతి

**కాలనీల సమస్యలపై ఈటల రాజేందర్ ను కలిసిన నవజీవన్ రెడ్డి**

**వసతుల పెంపునకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం వినతిపత్రం అందజేత**

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కాలనీవాసులు కలిశారు. హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ నివాసానికి చేరుకుని వినతిపత్రం అందజేశారు.

**అభివృద్ధి పనుల పెంపునకు విన్నపం**

ఈ సందర్భంగా కాలనీల్లో ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి సంబంధించిన అంశాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని నవజీవన్ రెడ్డి కోరారు. మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.



# కంపెనీ అవుట్ లెట్ల ఏర్పాటు వద్దు

- ఎమ్మెల్యేను కలిసిన చికెన్ సెంటర్ అసోసియేషన్
- చికెన్ షాపుల మధ్య 350 మీటర్ల దూరం ఉండాలి
- యూనియన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- వ్యాపారుల డిమాండ్లకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర చికెన్ సెంటర్ అసోసియేషన్ ఎల్బీనగర్ జోన్ యూనియన్ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని పౌల్ట్రీ కంపెనీలు తమ అసోసియేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా ఒక చికెన్ షాపునకు మరో షాపునకు మధ్య కనీసం 350 మీటర్ల దూరం ఉండాలని డిమాండ్ చేశారు.

**నిబంధనల అమలు కచ్చితంగా ఉండాలి**

కంపెనీలు తమ సొంత అవుట్ లెట్లను ఏర్పాటు చేయకూడదని, ఇది చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా షాపులు పెట్టాలనుకునే వారు ఆ ఏరియా యూనియన్ ని సంప్రదించి నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. కంపెనీలు కచ్చితంగా సరైన రేటు మార్జిన్ ఇవ్వాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే కంపెనీలపై అసోసియేషన్ తరపున చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారుల ప్రయోజనాలు కాపాడుటకు అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ చికెన్ వ్యాపారుల న్యాయమైన డిమాండ్లకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ రావు, యూనియన్ అధ్యక్షుడు నెల్లుట్ల శేఖర్, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, కార్యదర్శులు రాఘవేందర్, ఖాజావలి, నాగరాజు, నితిన్ రెడ్డి పాల్గొన్నారు.



# జాబ్ మేళాలో 52 మందికి ఉద్యోగాలు

- ప్రిన్సిపాల్ సురేష్ బాబు
- హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా విజయవంతం
- 302 మంది అభ్యర్థుల భాగస్వామ్యం.. 100 మందికి పైగా ఎంపిక
- అక్కడికక్కడే నియామక పత్రాలు అందుకున్న 52 మంది విద్యార్థులు




**ఎల్బీనగర్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుండి విశేష స్పందన లభించింది. కళాశాల ఇంగ్లిష్ విభాగం, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్తంగా లక్ష్ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ.. ఉద్యోగాల కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ మేళాలో మొత్తం 302 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 100 మందికి పైగా అభ్యర్థులు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారని వివరించారు. అర్హత సాధించిన వారిలో 52 మంది విద్యార్థులు తక్షణమే నియామక పత్రాలను అందుకున్నట్లు వెల్లడించారు.

విద్యార్థులు, స్థానిక యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో రామోజీ ఫిల్మ్ సిటీ, కామెట్ స్టాఫింగ్, జస్ట్ డయల్, నవతా, ముత్తూట్ ఫినాన్స్, హెచ్ ఆర్ స్క్వేర్, హెచ్‌ఆర్ కో వంటి ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొన్నాయి. యువత తమ లక్ష్యాలను చేరుకోవడానికి పని సంస్కృతి పెంపునకు ప్రాధాన్యత ఇవ్వాలని సురేష్ బాబు నొక్కిచెప్పారు. డీఈఈటీ జిల్లా అధికారి రవీందర్ మాట్లాడుతూ.. ప్రైవేట్ రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందుకోవడానికి నైపుణ్యాలను సుసంపన్నం చేసుకోవాలని సూచించారు. లక్ష్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకుని వృత్తిపరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, వి. ఇందిర, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మపురి పాల్గొన్నారు. అలాగే ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డాక్టర్ ఎ. దుర్గప్రసాద్, కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. మక్లా, రవికుమార్, డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ కృష్ణ మోహన్ తో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తు మెరుగునకు తీసుకుంటున్న ఈ చర్యలు ప్రశంసనీయమని అతిథులు కొనియాడారు.

# మొయినాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**హెల్మెట్, సీట్ బెల్టు ధరించడం వాహనదారుల బాధ్యత**

**రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్‌పై ఇన్స్పెక్టర్ హెచ్చరిక**

**నిబంధనలు పాటించి సురక్షితంగా ఇళ్లకు చేరాలని సూచన**

**చేవెళ్ల, ఫిబ్రవరి 23:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల కేంద్రంలో చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులు ప్రాణ రక్షణ కోసం హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని ఇన్స్పెక్టర్ సూచించారు. వాహనదారుల భద్రత పెంపునకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. రాంగ్ రూట్ ప్రయాణం, సిగ్నల్ జంపింగ్, వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం వంటివి అత్యంత ప్రమాదకరమని వాహనదారులను హెచ్చరించారు. నిబంధనల అమలు తీరునకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వాహనాలు నడపాలని కోరారు. చట్టాల పట్ల అవగాహన కల్పనకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




# అక్షర సేద్యం.. ఉత్తరాంధ్ర జల వేదం

జలసిరుల గానం 'నల్లనయ్య' పాట!




**పాటంటే అక్షర విన్యాసం కాదు.. అది ఒక మేల్కొలుపు. పాటంటే కేవలం కాగితం మీద ఒలికించిన సిరా చుక్కలు కావు. అవి గుండె లోతుల్లోంచి ఉద్భవించే లయలు. కవిత్వానికి ఉండాల్సిన ప్రధాన లక్షణం 'ఎకానమీ ఆఫ్ వర్డ్స్' (శబ్ద పొదుపు), 'డెప్త్ ఆఫ్ థాట్' (భావ గాంభీర్యం). పల్లి నల్లనయ్య ఈ రెండింటినీ రంగరించి, పదాల లాలిత్యాన్ని కోల్పోకుండానే, ఉత్తరాంధ్ర ప్రజల గొంతుకగా ఈ పాటను తీర్చిదిద్దారు. భౌతికమైన ఈ దేహం ప్రకృతితో మమేకం కావాలని ప్రబోధించే ఒక తాత్వికత ఈ పాటలో నిబిడీకృతమై ఉంది.**



**విజయనగరం (మనసులో మాట):**

ఉత్తరాంధ్ర అంటే కేవలం వెనుకబడిన ప్రాంతం కాదు, అది వీరత్వానికి చిరునామా, కళలకు పురిటిగడ్డ. ఆ నేల మీద పారే నదులు కేవలం జలప్రవాహాలు కావు, అవి ఆ ప్రాంతపు జీవనాడులు. ఆ నాడుల స్పందనను అక్షరబద్ధం చేస్తూ, ఉత్తరాంధ్ర నదుల వైభవాన్ని, రైతాంగపు ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రముఖ గేయ రచయిత, గిడుగు రామ్మూర్తి పంతులు పురస్కార గ్రహీత, జి.వి.ఎం.సి అడిషనల్ కమిషనర్ పల్లి నల్లనయ్య కలం నుండి జాలువారిన "ఉత్తరాంధ్ర నదులు - మన జలసిరులు" గీతం ఇప్పుడు ఆ ప్రాంతమంతటా మారుమోగుతోంది. ఆ అక్షరాల వెనుక ఉన్న ఆర్తిని, ఆ పాట సృష్టించిన ప్రకంపనలను విశ్లేషించే ప్రత్యేక కథనం ఇది. పాట అంటే కేవలం శబ్దాల కలయిక కాదు.. అది గుండె లయల మేల్కొలుపు. అక్షరానికి ఆవేశాన్ని జోడించి, మట్టి వాసనను అద్ది, ఉత్తరాంధ్ర నదుల పారవశ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు.

### నదుల పుట్టుక.. అక్షరాల నడక

ఉత్తరాంధ్ర ప్రాశస్త్యంపై ఎందరో కవులు రాసినా, ఈ ప్రాంత సాగునీటి వనరులు, ప్రాజెక్టులు, రైతాంగ స్థితిగతులపై ఇంతటి లోతైన విశ్లేషణతో కూడిన పాట రావడం అరుదు. శ్రీకాకుళం జిల్లా రామదాసుపేటకు చెందిన నల్లనయ్య కి ఈ నేల మీద ఉన్న మమకారం ప్రతి అక్షరంలోనూ కనిపిస్తుంది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల గుండా ప్రవహించే నదుల పుట్టుపూర్వోత్తరాలను ఈ పాటలో విపులంగా చర్చించారు.

కేవలం నదుల పేర్లు మాత్రమే కాకుండా, వాటి వల్ల పొందుతున్న జలసిరులను కళ్లకు కట్టినట్లు వివరించారు.

***పులకించిన నాగావళి.. పరవశించిన పుడమి తల్లి***

నల్లనయ్య పాట వింటే నాగావళి నది శిరసెత్తి సందడి చేస్తుందన్న వర్ణన అతిశయోక్తి కాదు. వాగులు, వంకలు, గెడ్డలు ఉరుకులు పరుగులతో సుడులు తిరుగుతూ జనజీవనానికి ప్రాణవాయువునిచ్చే తీరును ఆయన అద్భుతంగా ఆవిష్కరించారు. పదాల లాలిత్యాన్ని కోల్పోకుండానే అవసరమైన చోట అక్షర బలాన్ని ప్రదర్శించారు. అందుకేనేమో ఆ గానం

*గ్రామీణ రైతాంగాన్ని ఉత్తేజపరుస్తున్నాయి.*
*ప్రకృతితో మమేకం కావాలని ప్రబోధిస్తున్నాయి.*
*చీకటి సమాజంపై ప్లాటినం కాంతిలా మెరుస్తున్నాయి.*

గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాల పురాణాలపై ఇప్పటికే ఎన్నో పాటలు రాసిన నల్లనయ్య, ఈ 'జలసిరుల' పాటతో ఉత్తరాంధ్ర సాహితీ వనంలో మరో మైలురాయిని అధిగమించారు. ఈ అక్షర సేద్యం నిరంతరం కొనసాగాలని, ఉత్తరాంధ్ర నదీ జలాల ప్రాముఖ్యత భావి తరాలకు అందాలని సాహితీవేత్తలు ఆకాంక్షిస్తున్నారు.

# బిచ్కుంద మున్సిపాలిటీ తాత్కాలిక కార్యాలయం ప్రారంభం

- వార్డుల అభివృద్ధికి ఎమ్మెల్యే చొరవతో ప్రత్యేక నిధులు
- నీటి ఎద్దడి నివారణకు రూ. 20 లక్షలు మంజూరు: కమిషనర్ హాయ్యుం
- పాలకవర్గం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి: చైర్మన్ సీమ శెట్కర్



**జుక్కల్, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో కొలువుదీరిన నూతన పాలకవర్గం తమ కార్యకలాపాలను వేగవంతం చేసింది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ మున్సిపల్ భవనంలో చైర్మన్, కౌన్సిలర్ల సమావేశాలకు సరిపడా వసతులు లేకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ భవనం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాల గదుల్లో తాత్కాలిక సమావేశ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా, సోమవారం మున్సిపల్ చైర్మన్ సీమ శెట్కర్ దీనిని ప్రారంభించారు.

### ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

ఈ సందర్భంగా చైర్మన్ సీమ శెట్కర్ మాట్లాడుతూ.. చిన్న పెద్ద అనే తేడాలు లేకుండా కౌన్సిలర్లు అందరూ కలిసికట్టుగా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చొరవతో మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు మంజూరవుతున్నాయని, ప్రతి వార్డును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ హాయ్యుం మాట్లాడుతూ.. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి వార్డులో నీటి ఎద్దడిని తీర్చడానికి రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. ఈ నిధులతో అవసరమైన చోట్ల మరమ్మతులు, ఇతర ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, 10 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల పోరు

- రూ. 4,000 పింఛన్ కోసం సిద్దిపేటలో గర్జన
- 1,500 మందితో కలెక్టరేట్ ముట్టడి
- పెళ్లికాని మహిళలకు పింఛన్ హామీపై నిలదీత
- సర్కారును చుట్టేస్తామంటూ కార్మిక నేతల హెచ్చరిక



**మనసులో మాట - సిద్దిపేట**

తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన జరిగింది. తమకు నెలకు రూ. 4,000 పింఛన్ అందించాలనే ప్రధాన డిమాండ్‌తో సుమారు 1,500 మంది కార్మికులు, టేకేదారులు ఏకమై ధర్నా నిర్వహించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంచే నర్సింలు నాయకత్వంలో జరిగిన ఈ నిరసనతో కలెక్టరేట్ పరిసరాలు హోరెత్తాయి.

### అమలుకాని ఎన్నికల హామీలు

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీడీ కార్మికుల జీవనోపాధి ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి కార్మికుడికి వెంటనే రూ. 4,000 పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెళ్లికాని మహిళలకు రూ. 2,500 పింఛన్ ఇస్తామని చెప్పి రెండేళ్లు గడిచినా.. ప్రభుత్వం ఇప్పటివరకు ఆ దిశగా అడుగులు వేయలేదని విమర్శించారు. బీడీ కార్మికుల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు.. ఇప్పుడు వారి సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. "బీడీలు చుట్టే కార్మికులను మోసం చేస్తే.. మేం కూడా ఈ ప్రభుత్వాన్ని చుట్టేస్తాం" అంటూ నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల ప్రాంతాల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద కొంతసేపు ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ.. పోలీసులు బందోబస్తు నిర్వహించి పరిస్థితిని అదుపు చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు అరవిందు, శోభన్, కడవెరుగు రాజనర్సు తో పాటు ఇతర నాయకులు అధికారులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా శ్రావణ్ ఎన్నిక.. ఘనంగా సన్మానం

### తోటపల్లి గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక

### కుల సంఘం బలోపేతానికి కృషి చేయాలి: నరసింగారావు

**బెజ్జంకి, ఫిబ్రవరి 23 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఎన్నికలు సోమవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో పోలవేణి శ్రావణ్ ను గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తోటపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నరసింగారావు పాల్గొని, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్ కు అభినందనలు తెలిపిన అనంతరం నరసింగారావు ప్రసంగించారు. కుల సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని, సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రామంలోని ముదిరాజ్ సోదరుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కొత్త పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిలవేణి శంకర్, బిలవేణి శ్రీను, పోలవేణి తిరుపతి, రాములు, పోషమల్లు, నల్లగొండ నరసయ్య, నాంపల్లి రాములు, ఏంబరి సతీష్, ఉల్లి నరేష్, ఏనుగుల అశోక్, సుధాగోని శ్రీకాంత్, మడ్డి సందీప్, అమ్మిగల విజయ్, సురేష్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్దిపేటలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

### శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా



**మనసులో మాట - సిద్దిపేట**

సిద్దిపేట పట్టణంలో ప్రజలకు భరోసా కల్పిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ళ ఆధ్వర్యంలో 'రాపిడ్ ఆక్షన్ ఫోర్స్' (రఫ్) బలగాలతో 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఈ ర్యాలీ చేపట్టింది. ఈ కవాతు పాత బస్టాండ్ నుంచి ప్రారంభమై సాజిద్‌పుర, నర్సాపూర్ చౌరస్తా, నెహ్రూ పార్క్, లాల్ ఖమన్, బారైమం, గద్దబొమ్మ, ముస్తాబాద్ చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి, విక్టరీ చౌరస్తా మీదుగా తిరిగి పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని, శాంతిని కాపాడాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపిడ్ ఆక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ కే. సరస్వతి, ఇన్స్పెక్టర్ ఠాకూర్, ఏసీపీ రవీందర్ రెడ్డి, సీఐలు వాసుదేవరావు, ఉపేందర్ తో పాటు 52 మంది ప్రత్యేక బలగాల సిబ్బంది పాల్గొన్నారు.







# కల్తీ పాలు కలకలం

## రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యల కల్లోలం


## నాలుగుకు చేరిన మృతులు

రాజమహేంద్రవరంలో కల్తీ పాల కారణంగా కిడ్నీ సమస్యలతో మృతిచెందిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరి నగర్‌కు చెందిన ఎన్ శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) సోమవారం ఉదయం మృతిచెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరటంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలా చెరువు సమీపంలోని చౌడేశ్వరి నగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి కృష్ణవేణి (75) ఇప్పటికే మృతిచెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి (15వ తేదీ) రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను టాక్సికాలజీ పరీక్షకు పంపించారు. ఆ నమూనాల నివేదికలు రావాల్సి ఉంది. మరోవైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. మొత్తం 106 ఇళ్లకు పాలు సరఫరా అయినట్లు గుర్తించి, అందరి ఆరోగ్య పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

రాజమహేంద్రవరం (మనసులో మాట)
(ఉమ్మడి గోదావరి జిల్లాల చీఫ్ బ్యూరో,
పొక్కులూరి రామమూర్తి)

### ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష.. రూ.10 లక్షల పరిహారం ప్రకటన

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్ ప్రాంతాల్లో కల్తీ పాలు తాగి పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఘటనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీలో ప్రస్తావిస్తూ కీలక ప్రకటనలు చేశారు. ఈ విషాద ఘటనలో నలుగురు మృతి చెందగా, మరో 8 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. 'వరలక్ష్మి మిల్క్ డెయిరీ' పాలు తాగడం వల్లే ఈ అస్వస్థత సంభవించిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. కల్తీకి కారణమైన వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశిస్తూ, క్షేత్రస్థాయిలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



### ఆ మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం



రెండు రోజుల వ్యవధిలో నలుగురు అర్ధాంతరంగా తనువు చాలించారంటే..దానికి కారణం కూటమి ప్రభుత్వమే కారణం. అనురియా కారణంగా కిడ్నీలు పాడై డయాలసిస్ అవసరమైనా ఎందుకు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ యంత్రాల కొరత, నిపుణులైన వైద్యుల కొరత, అవసరమైన మందులు, పరీక్షలు లేకపోవటం వల్లే. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోంది. రాజమండ్రిలో కల్తీ పాలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసి కిడ్నీ వ్యాధులకు కారణమవుతున్నాయి. కల్తీ పాలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలి. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు పరిహారం అందివ్వాలి. రాజమండ్రిలో ప్రత్యేక కిడ్నీ సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి.

-కాంగ్రెస్ సీనియర్ నేత జేటీ రామారావు

### అత్యంత బాధాకరం



అనురియా కేసులపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. రాజమహేంద్రవరం నగరంలో అనురియా, మూత్రపిండాల ఫెయిల్ అవ్వడం వలన బాధితులు నగరంలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కల్తీ పాల కారణంగా నలుగురు వృద్ధులు మృతిచెందటం అత్యంత బాధాకరం. నగరంలో బొల్లినేని, రెయిన్‌బో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులను స్వయంగా వెళ్ళి పరామర్శించాను. ఆసుపత్రుల వద్ద తీవ్ర ఆందోళనతో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను చూస్తే నా హృదయ ద్రవించింది. ఏమని ఓదార్చాలో కూడా తెలియలేదు. బాధితులు త్వరగా కోలుకునేలా చేయమని భగవంతుడిని ప్రార్థించటం తప్ప. బాధితులకు మెరుగైన వైద్యం అందించమని వైద్యులకు సూచించాను. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు వైద్యపరంగా అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది. ఎంత ఖర్చయినా భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

-ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

### మృతులకు రూ.50 లక్షలు పరిహారం ఇవ్వాలి



రాజమండ్రిలో 'అనూరియా' కారణమైన వరుస మరణాలు అత్యంత బాధాకరమైనవని, కల్తీ పాలు తాగి 4గురు మృతి చెందారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అసెంబ్లీలో చంద్రబాబు ప్రభుత్వం ఈ మరణాలకు 10 లక్షల రూపాయలు చొప్పున నష్టపరిహారం ప్రకటించారని, అలా కాకుండా రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని మధు డిమాండు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలిసిస్ యంత్రాల కొరత తీవ్రంగా ఉందని, నిపుణత గల వైద్యుల లేమి కారణంగా ప్రైవేటు ఆసుపత్రులకు రోగులు వెళ్లారని తెలిపారు. అవసరమైన మందులు, పరీక్షలు లేకపోవడం వంటి కారణాలతో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు డిమాండు

### ఆసుపత్రుల్లో చేరిన వారిలో వృద్ధులే ఎక్కువ



ఆసుపత్రుల్లో చేరిన వారిలో ఎక్కువ మంది 60 ఏళ్ళు పైబడిన వారే. అనారోగ్యానికి గురైన వారిలో వికారంతో కూడిన వాంతులు, మూత్ర విసర్జన తగ్గడం వంటి లక్షణాలు కనిపించాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నాం.

-డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వరరావు

## అనూరియా కేసులపై ఆందోళన వద్దు

### -కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రోగులకు భరోసా ఇచ్చిన కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం నగరంలో నమోదైన అనూరియా కేసుల నేపథ్యంలో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏడుగురు రోగుల ఆరోగ్య పరిస్థితిని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల వివరాలను వైద్యులతో సమీక్షించి, ప్రతి రోగికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. చికిత్స పొందుతున్న ఏడుగురిలో ఐదుగురి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉందని, ఇద్దరికి వెంటిలేటర్‌పై ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు కలెక్టర్‌కు వివరించారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని వైద్య చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్ష నిర్వహించండం జరుగుతోందని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రోగుల బంధువులతో మాట్లాడిన కలెక్టర్ కీర్తి చేకూరి వారికి ధైర్యం, భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవా సమన్వయ కర్త పీ ప్రియాంక, ఇతర వైద్య అధికారులు తదితరులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

## నలుగురు మృతిచెందారు

### తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్

రాజమండ్రిలో కలకలం సృష్టిస్తున్న కిడ్నీ సంబంధిత కేసులలో ఇప్పటి వరకూ నలుగురు మృతిచెందారు. ఎన్ శేషగిరిరావు (72), రాధాకృష్ణమూర్తి (74), తాడి కృష్ణవేణి (76), తాడి రమణి (58) మృతి చెందారు. ఈ మరణాలకు సంబంధించి మృతదేహ పరీక్ష నివేదికలు రావాలి. అనధికారంగా నిర్వహిస్తున్న డెయిరీని సీజ్ చేసి పాల వ్యాపారిని అదుపులోకి తీసుకున్నాం. ఇప్పటి వరకూ సేకరించిన రక్త నమూనాల ఆధారంగా చిన్నపిల్లలు, వృద్ధులే ఎక్కువగా ప్రభావితమైనట్టు గుర్తించాం. కారణాలు స్పష్టమైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.



## 'కల్తీ' ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

రాజమహేంద్రవరంలో కల్తీ పాల మరణాలపై మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆహార భద్రతపై ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకే ముప్పు తెచ్చిందని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించి, వారి ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జగన్ సూచించారు.

### అనూరియా కేసులపై మంత్రి కందుల దుర్గేష్ ఆరా

రాజమహేంద్రవరంలో ప్రజలను కలవరపెడుతున్న అనూరియా (మూత్ర విసర్జన నిలిచిపోవడం) కేసుల పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా స్పందించారు. ఈ పరిస్థితిపై ఆయన సోమవారం తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఫోన్లో సమీక్ష నిర్వహించారు. బాధితులందరికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. ప్రభుత్వం ఇప్పటికే క్షేత్ర స్థాయిలో అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని, ప్రజలు ఎవరూ భయాందోళనలకు గురికావద్దని సూచించారు. ఇప్పటికే ప్రత్యేక వైద్య బృందాల ద్వారా ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ ద్వారా ఈ సమస్యకు గల మూల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే కలెక్టర్, ఎస్పీ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించి, పరిస్థితిని సమీక్షించారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఘటనపై విచారణ ముమ్మరంగా సాగుతోందని, ఇప్పటికే నమూనాలు సేకరించి ల్యాబ్‌లకు పంపించామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.



## సీఎం ఆదేశాలతో జిల్లాకు వచ్చిన ఆరోగ్య కమిషనర్ వీర పాండ్యన్

బాధితులకు పూర్తి వైద్య ఖర్చులు భారం ప్రభుత్వం భరిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో పర్యటన చేసి, ధైర్యం కల్పించడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్య శాఖ కమిషనర్ జీ వీర పాండ్యన్ తెలిపారు. సోమవారం స్థానిక కిమ్స్, రెయిన్‌బో ఆసుపత్రులను ఆరోగ్య శాఖ కమిషనర్ వీర పాండ్యన్, ఎస్పీ డీ నరసింహ కిషోర్ తదితరులతో కలసి కలెక్టర్ పర్యటించారు. రాజమహేంద్రవరంలో ఆక్యూట్ రీనల్ ఫెయిల్యూర్ కారణంగా మృతిచెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రే షియా ప్రకటించిందని ఆయన తెలిపారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను నియమించి, పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందన్నారు. ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కారణాలపై సాంకేతిక నిపుణుల కమిటీ పరిశీలన కొనసాగుతోందన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో భద్రత కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారన్నారు. ప్రజలు ఎటువంటి ఆందోళనా చెందవద్దని, ప్రభుత్వం పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఏదైనా సహాయం కావాలన్న, ఫిర్యాదుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 9494060060 ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

## కఠిన చర్యలు తీసుకోవాలి

### అస్వస్థతకు గురైన బాధితులను పరామర్శించిన ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్

రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన బాధితులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన మాధవ్, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, ఆహార భద్రత విభాగం తక్షణమే అప్రమత్తమై సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు. పాల నాణ్యతపై కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధక చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ పాలు తయారీ, సరఫరాలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎలాంటి అలక్ష్యం సహించబోదని మాధవ్ స్పష్టం చేశారు.






## మేము వచ్చింది కేవలం ఆడటానికి కాదు..

# గెలవడానికి!

### టీమిండియాకు సికందర్ రజా మాస్ వార్నింగ్..

**ఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. సూపర్-8 దశలో దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడిపోయిన టీమిండియా ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిలో ఉంది. భారత్ సెమీఫైనల్‌కు వెళ్లాలంటే తదుపరి మ్యాచులు కచ్చితంగా గెలవాల్సిందే. ఈ తరుణంలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

#### భారత్‌కు రజా ఇచ్చిన మెసేజ్ ఏంటి..

చాలా ఏళ్లుగా జింబాబ్వే భారత్‌లో టీ20 మ్యాచ్‌లు ఆడలేదు. అయితే, దీన్ని ఒక సాకుగా తాము చూపించబోమని సికందర్ రజా స్పష్టం చేశారు. "పరిస్థితులు ఎలా ఉన్నా, పిచ్ చిన్నదైనా పెద్దదైనా.. రెండు జట్లకు ఒకేలా ఉంటుంది. భారత్ విసిరే సవాలును స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం" అని ఆయన గంభీరంగా ప్రకటించారు. ఒకప్పుడు బలహీనమైన జట్టుగా భావించిన జింబాబ్వే, ఈ ప్రపంచకప్‌లో అద్భుతాలు చేస్తోంది. గ్రూప్ దశలో శ్రీలంక, ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్లను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పుడు సూపర్-8లో భారత్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ వంటి బలమైన జట్లతో తలపడాల్సి ఉన్నా.. ఆ జట్టు ఆత్మవిశ్వాసం ఏమాత్రం తగ్గలేదు.

#### సెమీఫైనల్ రేసుపై రజా ఏమన్నారంటే..

జింబాబ్వే సెమీఫైనల్‌కు చేరుకుంటుందని ఎవరూ ఊహించలేదని రజా నవ్వుతూ అన్నారు. "మమ్మల్ని ఎవరూ టాప్-4లో ఉంటారని అనుకోలేదు. కానీ ఆ సవాలే మాలో కసిని పెంచుతోంది. మేము కేవలం టోర్నీలో పాల్గొనడానికి రాలేదు, పూర్తి శక్తితో పోటీ పడి గెలవడానికి వచ్చాం" అని టీమ్ ఇండియాకు పరోక్షంగా హెచ్చరిక జారీ చేశారు. ఒకవేళ భారత్ గనుక జింబాబ్వేను తక్కువ అంచనా వేస్తే.. సెమీఫైనల్ ఆశలు గల్లంతయ్యే ప్రమాదం ఉందని క్రీడావిశ్లేషకులు చెబుతున్నారు.

# వైభవ్ సూర్యవంశీకి టాటా మోటర్స్ స్పెషల్ గిఫ్ట్..

### టాటా కర్వ్ ఎస్‌యూవీ కారు బహుకరణ

బీహార్‌కు చెందిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ అద్భుత ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందాడు. ముఖ్యంగా ఐపీఎల్2025 సీజన్ లో అత్యధిక స్ట్రైక్‌రేట్ నమోదు చేసి "కర్వ్ సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్" అవార్డును గెలుచుకున్నాడు. దీనితో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటార్స్ అతనికి ప్రత్యేక బహుమతిగా కొత్త టాటా కర్వ్ ఎస్‌యూవీ కారును అందించింది. వైభవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాట్నాలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యాడు. అక్కడ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవం అనంతరం టాటా కర్వ్ కారును అధికారికంగా స్వీకరించాడు. ఈ సందర్భంగా వైభవ్ ఆనందం వ్యక్తం చేశాడు. టాటా కర్వ్ ఎస్‌యూవీ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ. 9.66 లక్షల నుంచి ప్రారంభమై రూ. 18.85 లక్షల వరకు ఉంటుంది. ఇది పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ వేరియంట్లలో అందుబాటులో ఉంది. టాటా కర్వ్ ఈవీ ధరలు రూ. 17.49 లక్షల నుంచి రూ. 22.24 లక్షల వరకు ఉంటాయి. ఈ ఎస్‌యూవీ స్మార్ట్, ప్యూర్+, క్రియేటివ్, అకంప్లిషెడ్ వంటి పలు వేరియంట్లలో లభిస్తుంది. టాటా కర్వ్‌లో 1.2 లీటర్ రేవోట్రాన్ పెట్రోల్, 1.2 లీటర్ హైపీరియన్ GDI టర్బో పెట్రోల్, 1.5 లీటర్ క్రయోజెట్ డీజిల్ ఇంజిన్ ఆప్షన్లు ఉన్నాయి. ఎలక్ట్రిక్ మోడల్‌లో 45 kWh, 55 kWh బ్యాటరీ ప్యాక్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 12.3 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, పానోరమిక్ సన్‌రూఫ్, వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్, 360-డిగ్రీ కెమెరా మరియు లెవల్-2 ADAS వంటి ఫీచర్లు ఉన్నాయి. భద్రత పరంగా కూడా 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ సాధించింది.



# టీమిండియాలో ప్రక్షాళన

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో టీమిండియా కేవలం 111 పరుగులకే కుప్పకూలడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ముఖ్యంగా ఈ మ్యాచ్‌లో టీమిండియా ఎడమచేతి వాటం బ్యాటర్లు ప్రత్యర్థి ఆఫ్-స్పిన్నర్లను ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఈ దెబ్బతో ఫిబ్రవరి 26న జింబాబ్వేతో జరగబోయే కీలక మ్యాచ్ కోసం టీమ్ మేనేజ్‌మెంట్ జట్టులో రెండు పెద్ద మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

### నెక్స్ట్ మ్యాచ్‌లో ఆ స్టార్ ప్లేయర్‌కు ఉద్వాసన!



#### ఎవరిపై వేటు పడే అవకాశం ఉందంటే..

వరుసగా నాలుగు మ్యాచుల్లో విఫలమైన యువ ఓపెనర్ అభిషేక్ శర్మను తదుపరి మ్యాచ్‌లో పక్కన పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. కేవలం లెఫ్ట్-హ్యాండ్ బ్యాటర్లే ఎక్కువగా ఉండటం టీమిండియాకు మైనస్‌గా మారింది. అందుకే వారి స్థానంలో రైట్-హ్యాండ్ బ్యాటర్లను తీసుకురావాలని మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ వంటి వారు సూచిస్తున్నారు. చెన్నై వేదికగా జరిగే జింబాబ్వే మ్యాచ్‌లో అభిషేక్ శర్మ స్థానంలో సంజూ శాంసన్‌ను ఆడించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కోగల సంజూ రాకతో జట్టు బ్యాటింగ్ బలోపేతం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. గత రెండు మ్యాచులకు దూరంగా ఉన్న ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌ను తిరిగి తుది జట్టులోకి తీసుకోవడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఒత్తిడిలో బ్యాటింగ్‌తో పాటు, పొదుపుగా బౌలింగ్ చేయగల అక్షర్ జట్టుకు చాలా అవసరమని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

#### ఇషాన్ కిషన్ పరిస్థితి ఏంటి..

ఈ టోర్నీలో ఇప్పటి వరకు 177 పరుగులతో భారత్ తరఫున టాప్ స్కోరర్‌గా ఉన్న ఇషాన్ కిషన్, దక్షిణాఫ్రికాపై మాత్రం డకౌట్ అయ్యాడు. అయినప్పటికీ, అతని గత రికార్డు దృష్ట్యా అతనికి మరో అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జింబాబ్వేతో జరగబోయే మ్యాచ్ భారత్‌కు 'డూ ఆర్ డై' లాంటిది. ఎందుకంటే భారత్ ఈ మెగా టోర్నీలో సెమీఫైనల్ రేసులో నిలవాలంటే ఈ మ్యాచ్‌లో గెలవడంతో పాటు భారీ రన్ రేట్ సాధించడం కూడా ముఖ్యం. మరి సూర్యకుమార్ యాదవ్ ఎలాంటి మార్పులతో బరిలోకి దిగుతారో వేచి చూడాలి.




# జింబాబ్వే బౌలర్లకు 'రక్తకన్నీరు'

### సిక్సర్లతో విరుచపడ్డ విండిస్ బ్యాటర్లు!

- టీ20 వరల్డ్ కప్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు.
- సూపర్ 8 మ్యాచ్‌లో వెస్టిండీస్ 254/6 భారీ స్కోరు నమోదు..

**ముంబై:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా ముంబైలోని వాంఖేడే స్టేడియంలో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగులు చేసి.. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరును నమోదు చేశారు. వెస్టిండీస్ బ్యాటింగ్‌లో హెట్మేయర్ కేవలం 34 బంతుల్లోనే 7 ఫోర్లు, 7 సిక్సర్లు కొట్టి 250 స్ట్రైక్‌రేట్‌తో 85 పరుగులు చేసి జింబాబ్వే బౌలర్లను ఓ ఆట ఆడుకున్నాడు. అతనికి తోడుగా రోవ్మాన్ పావెల్ కూడా 35 బంతుల్లో 59 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. చివర్లో రూథర్ఫోర్డ్ (31*), రోమారియో షెఫర్డ్ (21), జాసన్ హోల్డర్ (13) వేగంగా పరుగులు చేసి స్కోరును 250 దాటించారు. వెస్టిండీస్ చివరి 5 ఓవర్లలోనే 75 పరుగులు సాధించడంతో భారీ స్కోర్ ను అందుకుంది. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ నగరవా, బ్లెస్సింగ్ ముజారాబని చెరో రెండు వికెట్లు తీసినా, విండీస్ బ్యాటర్ల దూకుడును అడ్డుకోలేకపోయారు. చూడాలిమరి విండిస్ బౌలర్లను జింబాబ్వే బ్యాటర్లు ఎంతవరకు ఎదురుకోగలరో.

# టీమిండియాకు 2012 ప్రపంచ కప్ గండం

**ఢిల్లీ:** టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఘోర పరాజయం మూటగట్టుకున్న భారత్, ప్రస్తుతం ఈ మెగా టోర్నీలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ ఓటమితో భారత్‌కు సెమీఫైనల్ చేరడం ఒక పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం టీమిండియా నెట్ రన్ రేట్ -3.800 గా ఉంది. ఇది అభిమానులను తీవ్రంగా ఆందోళన కలిగిస్తుంది.

### అప్పట్లాగే నెట్ రన్ రేట్ దెబ్బకొడుతుందా?




#### భారత్ ముందున్న మ్యాచులు ఇవే..

సెమీస్ చేరాలంటే టీమిండియా తన నెక్స్ట్ రెండు మ్యాచ్‌ల్లో కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితిలో ఉంది. భారత్ ఫిబ్రవరి 26న జింబాబ్వేతో, మార్చి 1న వెస్టిండీస్‌తో తలపడబోతుంది. టీమిండియా సెమీస్ చేరాలంటే ఉన్న ఛాన్స్‌లు ఏమిటంటే.. దక్షిణాఫ్రికా తన మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ (జింబాబ్వే, విండీస్) గెలవాలి. అప్పుడు భారత్ తన రెండు మ్యాచ్‌లు గెలిస్తే, రన్ రేట్ తో సంబంధం లేకుండా నేరుగా సెమీస్ కి వెళ్తుంది. ఒకవేళ వెస్టిండీస్ జట్టు.. జింబాబ్వే, దక్షిణాఫ్రికాపై గెలిస్తే.. అప్పుడు భారత్, విండీస్, సౌతాఫ్రికా మూడూ తలో రెండు విజయాలతో సమానంగా ఉంటాయి. అప్పుడు ఎవరి రన్ రేట్ బాగుంటే వారే సెమీస్ కి వెళ్తారు. ప్రస్తుతం భారత్ రన్ రేట్ మైనస్‌లో ఉండటం పెద్ద సమస్యగా మారింది.

#### 2012 నాటి సీన్ రిపీట్ అవుతుందా..

సరిగ్గా 14 ఏళ్ల క్రితం (2012లో) టీమిండియాకు ఇలాగే జరిగింది. అప్పుడు సూపర్-8లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ భారీ తేడాతో ఓడిపోయింది. ఆ తర్వాత పాకిస్థాన్, దక్షిణాఫ్రికాపై గెలిచినప్పటికీ.. ఆస్ట్రేలియా కంటే తక్కువ రన్ రేట్ ఉండటంతో భారత్ సెమీస్ చేరకుండానే ఇంటికి వచ్చేసింది. ఆ టోర్నీలో భారత్ 3 మ్యాచ్‌ల్లో 2 గెలిచినా రన్ రేట్ వల్ల సెమీస్‌కు చేరకుండా తిరిగి రావాల్సి వచ్చింది. పాకిస్థాన్, ఆస్ట్రేలియా మెరుగైన రన్ రేట్‌తో సెమీస్‌కి వెళ్లాయి. ఆ మెగా టోర్నీలో చివరికి వెస్టిండీస్ కప్పు కొట్టింది. సొంత గడ్డపై జరుగుతున్న ఈ టోర్నీలో భారత్ ఒక్క మ్యాచ్ గెలిస్తే సరిపోదు, రన్ రేట్‌ను కూడా భారీగా మెరుగుపరుచుకోవాలి. ముఖ్యంగా వెస్టిండీస్, జింబాబ్వేపై భారీ తేడాతో గెలిస్తేనే సెమీస్ ఆశలు సజీవంగా ఉంటాయని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. లేదంటే 2012 నాటి కథే మళ్లీ పునరావృతం అవుతుందని అంటున్నారు.



# పెళ్లికోసం ఉదయ్‌పూర్‌కు..

టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ– రష్మిక మందన్నా పేర్లు గత కొద్ది రోజులుగా నెట్టింట హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. వీరిద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు వధూవరులుగా పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ప్రేమ, పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పెళ్లి వేడుకల సందడి మొదలైంది. ఈ నెల 26న వివాహం జరగనుండగా, వేడుక కోసం ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌కు బయల్దేరింది. ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీరి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ వెంట ఆయన సోదరుడు ఆనంద్ దేవరకొండ ఉన్నారు. ఇప్పటికే ఉదయపూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా వీరి ప్రేమ, పెళ్లిపై వార్తలు జోరందుకున్నాయి. సోషల్ మీడియాలో ఒకే పోస్ట్‌తో పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అభిమానులు ప్రేమగా పిలిచే 'విరోష్' పేరునే తమ వివాహానికి శీర్షికగా పెట్టామని పేర్కొన్నారు. మీరు ప్రేమగా పెట్టిన పేరు 'విరోష్'. మీ అందరి ఆశీర్వాదాలతో జంటగా మీ ముందుకు వస్తున్నాం. 'ది వెడ్డింగ్ ఆఫ్ విరోష్'' అంటూ ఎమోషనల్‌గా రాసుకొచ్చారు. ఉదయపూర్‌లో పెళ్లి అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని ఓ లగ్జరీ హోటల్‌లో వేడుకకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టాలీవుడ్ టాప్ సెలబ్రిటీలు, పలువురు రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారని సమాచారం. లఅభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ కలల కపుల్ పెళ్లి వేడుక సోషల్ మీడియాలో మరింత సందడి చేయనుంది.

# అల్లువారింట పెళ్లి సందడి

## పవన్, నాగబాబు దంపతులకు ఆహ్వానం







అల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్–నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ –నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం. ఇక ఇటీవలే దుబాయ్‌లో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు. అక్కడి నుంచి వచ్చాక ఫిబ్రవరి 20న అల్లు అర్జున్ హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులకు, టాలీవుడ్ నటీనటులకు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో రామ్ చరణ్ దంపతులతో పాటు శ్రీలీల, మృణాల్, ఫరియా అబ్దుల్లా మరికొందరు సందడి చేశారు.





# ది ప్యారడైజ్ నుంచి ప్రోమో సాంగ్ విడుదల

నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుక్‌ను పూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక్ వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

# ఆరా ఆఫ్ ఉస్తాద్ రెండో పాట విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి దర్శకుడు హరీష్ శంకర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం మార్చి 26న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుపుకుంటుంది. ఇందులో భాగంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.పవన్ కళ్యాణ్ రెండు దశాబ్దాలుగా మెడపై చెయ్యి వేసుకునే మేనరిజాన్ని గుర్తు చేస్తూ, దానికి మాటల రూపం ఇవ్వాలనే ఆలోచనతోనే 'నేను మెడ ముట్టుకుంటే తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ వచ్చిందన్నారు. ఈ హుక్ లైన్ చెప్పగానే డీఎస్పీ ఉత్సాహంగా స్పందించారని తెలిపారు. మాస్ హుక్ లైన్‌లో కూడా ఫిలాసఫీ చెప్పొచ్చని దేవిశ్రీ ప్రసాద్ తనకు కాంప్లిమెంట్ ఇచ్చారని చెప్పారు. ఈ పాటను రచయిత చంద్రబోస్ కేవలం రెండు రోజుల్లో ఎనిమిది గంటల్లో రాశారని వెల్లడించారు. ఇది కేవలం అభిమానంతో రాసిన పాట కాదు. పవన్ కళ్యాణ్ లైఫ్ స్టైల్, ఆయన జర్నీపై అవగాహనతో వచ్చిన పాట. ఆయన వ్యక్తిత్వం, కష్టపడే స్వభావం ఈ పాటలో ప్రతి లైన్‌లో కనిపిస్తుంది. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయనకు విజయాలు రాత్రికి రాత్రే రాలేదు. ఆ ప్రయాణం మొత్తం ఈ పాటలో వినిపిస్తుంది' అని హరీష్ శంకర్ అన్నారు. అభిమానులు పవన్ కళ్యాణ్‌కు పాలాభిషేకం చేస్తారని, కానీ దేవిశ్రీ ప్రసాద్ ఈ పాటతో పాటాభిషేకం చేశారని, చంద్రబోస్ తన సిరాతో సిరాభిషేకం చేశారని ఆయన పేర్కొన్నారు. అయితే పవన్ కళ్యాణ్ డబ్బుకి ఏమాత్రం లొంగని వ్యక్తి అని హరీష్ శంకర్ స్పష్టం చేశారు. 'గబ్బర్ సింగ్' తర్వాత అనేక మంది నిర్మాతలు, కార్పొరేట్ సంస్థలు సినిమాలు, యాడ్స్ కోసం సంప్రదించారని తెలిపారు. 2012లోనే పాన్ ఇండియా అనే పదం లేకపోయినా, ఒక యాడ్ కోసం షారుఖ్ ఖాన్ తీసుకునేంత రెమ్యూనరేషన్‌ను పవన్ కళ్యాణ్‌కు ఆఫర్ చేశారని చెప్పారు. అయితే ఆరోగ్యానికి హానికరమైన లేదా చిన్నపిల్లలకు మంచిది కాని ఉత్పత్తులకు ప్రచారం చేయడం ఇష్టం లేక ఆయన కొన్ని కోట్ల రూపాయల యాడ్స్‌ను తిరస్కరించారని వెల్లడించారు. ఇక సినిమాలో సాంగ్స్, డాన్స్, డైలాగ్స్, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, డ్రెస్సింగ్ స్టైల్, హెయిర్ స్టైల్ అన్నీ ఉంటాయి. 2 గంటల 35 నిమిషాల సినిమాలో దాదాపు 2 గంటలు పవన్ కళ్యాణ్‌ను తృప్తిగా చూస్తారు' అని హరీష్ శంకర్ నమ్మకం వ్యక్తం చేశారు.




CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861